ఐటీ హబ్‌గా విశాఖ
నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం
#ChooseSpeedChooseAP
రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

ఐటీ హబ్‌గా విశాఖ
నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం
#ChooseSpeedChooseAP
రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

12-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 311 పేజీలు: 16 వెల: 6.50


# ఐటీ హబ్‌గా విశాఖ

## నేటి నుండే కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం




#ChooseSpeedChooseAP

ఈ సంస్థల ద్వారా
రూ.3,740.31 కోట్ల పెట్టుబడులు
41,967 ఉద్యోగాలు

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**
గౌ॥ ఐటీ, ఎలక్ట్రానిక్స్ & విద్యాశాఖల మంత్రి
**శ్రీ నారా లోకేష్ గార్లచే**

విశాఖలో నేడు కాగ్నిజెంట్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
మరియు 9 ఐటీ, ఐటీ ఆధారిత సర్వీస్ సంస్థల
నూతన కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

తేదీ : డిసెంబర్ 12, 2025 సమయం : ఉదయం 9:00 గంటలకు
స్థలం : ఐటీ జోన్, మధురవాడ

cognizant SATTVA motherson FLUENTGRID
ACN Nonrel Tech Tammina imaginnovate QUARKS



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

12-12pg2exHMNWJQET.qxd:12-12pg2exHMNWJQET.qxd 1/1/02 7:10 AM Page 1





గురువారం అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పూల విక్రమ్ చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి దుర్గేష్

# అధికార భాషా సంఘం అధ్యక్షునిగా పూల విక్రమ్ బాధ్యతల స్వీకరణ

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలలా తెలుగు భాష ఔన్నత్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని తెలియజేసేలా అధికార భాషా సంఘం సారధిగా, వారధిగా పనిచేస్తుందని మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన చైర్మన్ పి. త్రివిక్రమరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్‌గా నియమితులైన పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) గురువారం స్థానిక పున్నమిఘాట్‌లోని హరిత బెర్మ్ పార్క్ సమావేశ మందిరంలో పదవీ బాధ్యతల స్వీకరోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిధిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ పి. త్రివిక్రమరావు మాట్లాడుతూ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విచ్చేసినటువంటి పెద్దలు, మిత్రులు, ఆత్మీయులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్ గా తనను నియమించడం మర్చిపోలేనన్నారు. అదేవిధంగా నా నియామకానికి తోడ్పడిన వారిలో మంత్రి నారా లోకేష్, కూటమి నాయకులు ఉన్నారన్నారు. తెలుగు భాషా సంఘానికి చైర్మన్ గా రావడం అనేటువంటిది కత్తిమీద సాము లాంటిదని, ఎందుకంటే ఇతర భాషల ప్రభావం తెలుగుపై ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు భాషని కాపాడుకుంటూ, తెలుగు భాషను సంరక్షి ంచడంతోపాటు ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు భాష ఉపయోగాన్ని పెంచడంవంటి కార్యక్రమాలపై అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళ్లతానన్నారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు భాషాభివృద్ధికి రెండు ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. మొదటిది ప్రముఖ తెలుగు పండితుడు, ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించి తెలుగు భాషకు ప్రత్యేకమైన స్థానం తీసుకువచ్చిన మండలి వెంకట కృష్ణారావు పేరుతో అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయడం అనేది తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.

# ఎపి అనూహ్య అభివృద్ధి

>> తికతల బలోపేతానికి సహకరించాలని గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపీయూ తయారీలో అగ్రగామి సంస్థ ఎన్‌విడియాను మంత్రి లోకేష్ కోరారు. ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఎంటర్‌ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్‌పురితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సేవల్లో ఎఐ వినియోగానికి శిక్షణ, ఎఐ పాఠ్యాంశాల రూపకల్పనలో సూచనలు అందించండి. విద్యార్థులు, పరిశోధకులకు క్వాంటమ్ సిమ్యులేటర్లు అందించేందుకు ఎపిలోని విశ్వవిద్యాలయాలు లేదా పరిశోధన సంస్థలతో పైలట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయండి. డిజిటల్ ట్విన్, ఎఐ ఆధారిత పరిశ్రమల ఆప్టిమైజేషన్ కోసం ఎన్‌విడియా ఓమ్నివర్స్, ఐజాక్ సిమ్ వినియోగించేలా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించండి. భారత్‌లో డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం ఎన్‌విడియా కేటాయించిన 850 మిలియన్ డాలర్లను ఏపీలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, మెంటారింగ్ కోసం కేటాయించండ్డి అని ఆయన ప్రతిపాదించారు. వాటిపై సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజ్ మిర్‌పురి తెలిపారు. అమరావతి లేదా విశాఖలో పరిశోధన, అభివృద్ధి లేదా ఇంజినీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని జూమ్ సంస్థ ప్రతినిధులను లోకేశ్ కోరారు. విశాఖలో ఎఐ డేటా సెంటర్ ప్రాజెక్టు పనులు ప్రారంభించడంపై వారితో చర్చించారు.

# ట్రంప్ ఫోన్ కాల్

>> భారత్‌ను తనవైపు తిప్పుకోవాలనిచూసారు. అలాగే ఆపరేషన్ సింధూర్‌నిలిపివేతలో తనదే కీలక పాత్ర అని చెప్పుకున్న ట్రంప్ వాదనను భారత్ ఖండించడం వంటి క్రమంలో గురువారం ఇరువురు అగ్రరాజ్య అధినేతలు సుదీర్ఘ చర్చలుజరిపారు. విభిన్న రంగాల్లోపరస్పర సహకారంపై ఇద్దరినేతలమద్య చర్చలు జరిగాయి. వాణిజ్యం, సంక్లిష్ట టెక్నాలజీలు, ఇంధనం, రక్షణరంగం, భద్రతా రంగాలపరంగా ఇరువురిమద్య చర్చలుజరిగాయనితెలుస్తోంది. ద్వైపాక్షిక సహకారం మరింత పటిష్టం చేసుకునేదిశగా ఇరువురిమద్య చర్చలుజరిగాయి ద్వైపాక్షిక వాణిజ్యం పెంపొందించుకునేదిశగా తమ మద్య చర్చలుజరిగినట్లు ఇరువురు నేతలు ప్రకటించడం మరికొంత ఆసక్తిని పెంచింది. రెండుదేశాలకు మేలుచేసే విధంగా కార్యాచరణ అమలుకు అధినేతలు అంగీకారానికి వచ్చారని అంచనా. భారత్ అమెరికా కంపాక్ట్ ఒప్పందాన్ని 21వ శతాబ్దం మొత్తం అమలుచేసేవిధంగా ఇరువురునేతలు చర్చించినట్లు సమాచారం. కంపాక్ట్ అంటే కేటలైజింగ్ ఆపర్చునిటీస్ ఫర్ మిలిటరీ పార్టనర్‌షిప్ యాక్సిలరేటెడ్ కామర్స్ టెక్నాలజీ పరంగా ఇరుదేశాలు ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఫోన్‌కాల్ తర్వాత ప్రధానిమోడీ సోషల్‌మీడియా పోస్టులో అధ్యక్షుడు ట్రంప్‌తో అర్థవంతమైన చర్చలుజరిగాయని ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించామని, ప్రాంతీయ అంతర్జాతీయ పరిణామాలపైనా సుదీర్ఘ చర్చలుజరిపినట్లు తెలిపారు. అమెరికా భారత్ రెండుదేశాలు కూడా ప్రపంచ శాంతి, సుస్థిరత, సామరస్యంకోసం పనిచేయాలనినిర్ణయించినట్లు మోడీ తన పోస్టులో వివరించారు. అమెరికాతోభారత్ సంబంధాలు ఇటీవలికాలంలో భారీగా బెడిసికొట్టిన సంగతి తెలిసిందే. జులై నుంచి 25శాతం సుంకాలు అమలుచేసిన ట్రంప్ మరో 25శాతం రష్యాచమురుకొన్నందుకు గాను విధించడంపై భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఓపక్క రష్యా చమురు, గ్యాస్‌లను యూరోపియన్ యూనియన్ భారీగా కొనుగోలుచేస్తుండగా భారత్‌పైనే ఏకపక్షంగా సుంకాలు వేస్తోందని ఆరోపించింది. ఈ ధోరణులు కొనసాగుతుండగానే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ భారత్‌లో 26 గంటలపాటు పర్యటించడం అమెరికాకు అస్సలు మింగుడుపడలదు. దీనితో వెంటనే నష్టనివారణ చర్యలకు ఉపక్రమించి వాణిజ్య చర్చలను వేగవంతంచేసింది. అమెరికా వాణిజ్యప్రతినిధి బృందం ఢిల్లీలోనే మకాంవేసి చర్చలు పురోగతిని తమ దేశాధ్యక్షుడికి వివరిస్తూ వస్తోంది. అదేవిధంగా పుతిన్ భారత్‌పర్యటనలో మోడీ పుతిన్‌లు ఒకే కారులో పర్యటించిన చిత్రాలు కూడా అమెరికాలో వైరల్ అయ్యాయి. డెమొక్రాటిక్ ప్రతినిధి ఒకరు పిఎంమోడీ పుతిన్ ఒకే కారులోప్రయాణించడం వంటివిషేర్‌చేసి ట్రంప్ విదేశాంగ విధానం విఫలం అయిందని విమర్శలు కూడా చేసారు. మనిషిపై ద్వేషం పెట్టుకుని ముక్కుకోసుకున్నట్లుగా ట్రంప్ వైఖరి ఉందని కూడా ఆ సెనేటర్ ఆరోపించారు. రెండుదేశాలమధ్య వ్యూహాత్మకభాగస్వామ్యం, పరస్పరబంధం తీవ్రస్థాయిలో దెబ్బతీసే విధంగా చర్యలున్నాయని సిడ్నీ కమ్లాగేర్ డోవ్ వెల్లడించారు. ఇదిలా ఉంటే భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్‌మాట్లాడుతూ అమెరికాతో వాణిజ్యచర్చల్లో పురోగతి కనిపిస్తోందని, వాణిజ్యడీల్ సత్వరమే ముగుస్తుందని చెప్పుకొచ్చారేకానీ గడువు నిర్దిష్టమైన తేదీలు చెప్పలేకపోయారు.

# సిఎం-6, డిసిఎం-11, లోకేష్-9

>> స్థానంలో ఉన్నారు.ఆయన 2,001 ఫైళ్లు పరిష్కరించారు. 67 పార్కింగ్‌లో ఉంచారు. తన లాగిన్‌కొచ్చిన ఫైళ్లను చూసేందుకు ఆయన సగటున 4 రోజుల 9.43 గంటల సమయం తీసుకుంటున్నారు. అయితే, ఈఆఫీసు ఫైళ్లను చూడడంలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర వెనుక బడ్డారు. ఫైలు చూసేందుకు రాంప్రసాద్‌రెడ్డి సగటున 15 రోజుల 19.53 గంటలు తీసుకుంటున్నారు. కొల్లు రవీంద్ర 15 రోజుల 5:23 గంటలు తీసుకుంటున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్‌కు 11 రోజులు పడుతోంది. ఈయన చివరి నుంచి మూడోస్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాల్లో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షి ంచాలని ఇంచార్జి మంత్రులను సిఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సిఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్ధిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్ధిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సిఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లునిర్మిస్తారా? లేదా? అనేది తెలుసుకోవాల న్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్ధిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఇకపై కేబినెట్ బేటీ మంత్రులు ఎవరైనా ముందే రావాలని.. ఆలస్యం రావద్దని స్పష్టం చేసారు. బుధవారం జరిగిన శాఖాధిపతుల సమావేశానికి తాను 10 నిమిషాలు ఆలస్యంగా వచ్చానని.. దీని కారణంగా అక్కడ ఉన్న అందరికీ క్షమాపణ చెప్పానని వెల్లడించారు. తన తప్పును సరిదిద్దుకున్న నట్లు వివరించారు.



గురువారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శిస్తున్న సోషల్ వెల్ఫేర్ ఇంచార్జ్ డిడి శ్రీనివాసరావు, ఆర్ఐఒ వెంకటరమణ నాయక్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్

# హాస్టల్ విద్యార్థినులు ఆత్మహత్యా యత్నం

>> యించుకొని గురువారం ఉదయం హాస్టల్ నుండి కళాశాలకు వెళ్లారు. అక్కడ ఆ నలుగురు విద్యార్థినీలు సూపర్ వాస్మెల్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. వెంటనే సిబ్బంది గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం లేదని వైద్యులు తెలిపారు.

**ఘటనపై విచారణకు ఆదేశం :**

నలుగురు విద్యార్థులు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనపై సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. వెంటనే ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని, అలాగే దీనిపైన సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయాలని సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి డిడి శ్రీనివాసరావును ఆదేశించారు. వెంటనే డిడి సోషల్ వెల్ఫేర్ మెడికల్ ఆఫీసర్‌తో కలిసి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినీలను పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి బాగా ఉందని, ఎలాంటి ప్రాణ నష్టం లేదని వైద్యులు చెప్పినట్లు డిడి డైరెక్టర్, జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులను ఉంచనున్నట్లు తెలిసింది. ఇన్‌చార్జ్ డిడితో పాటు ఆర్ఐఒ వెంకటరమణ నాయక్, అనంతపురం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాము నాయక్ కూడా విద్యార్థినులను పరామర్శించారు. వార్డెన్ వసంత కూడా ఉదయం నుండి ఆసుపత్రిలోనే ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**ఘటనపై సమగ్ర విచారణ చేస్తాం : సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డిడి శ్రీనివాసరావు**

వార్డెన్ తిడుతున్నారని మనస్థాపం చెంది నలుగురు ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇందులో ఎవరికి ప్రాణహాని లేదు. అందరూ క్షేమంగా ఉన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయాలని సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# పిన్నెల్లి సోదరులు లొంగుబాటు

>> పరిశీలిస్తే.. ఈ యేడాది మే 24న వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన అన్నదమ్ములు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. తెలంగాణలోని బంధువుల ఇంట్లో వేడుకకు వెళ్లి వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న బైక్‌ను కారుతో డీకొట్టి వీరిని బండరాళ్లతో కొట్టి హత్య చేసిన సంఘటన అప్పట్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. కాగా జంట హత్యల కేసులో మొత్తం 9 మందిని నిందితులుగా చేర్చారు. వారిలో ఎ6గా మాజీ ఎమ్మెల్యే పిఆర్కే, ఎ7గా వెంకటరామిరెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో పోలీసులు నమోదు చేశారు. అనంతరం తమకు బెయిల్ మంజూరు చేయాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టులో పిన్నెల్లి సోదరులకు చుక్కెదురవ్వటంతో వీరు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కొద్దిరోజుల పాటు వీరికి సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే కేసు విచారణలో భాగంగా ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు విన్పించారు. నిందితులు కేసు విచారణకు సహకరించటం లేదని, సాక్షులను బెదిరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయటంతోపాటు వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. కాగా రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి తరపు న్యాయవాది కోరగా, ఈ క్రమంలో పిన్నెల్లి సోదరులు లొంగిపోయేందుకు రెండు వారాల పాటు సుప్రీం కోర్టు గడువు ఇచ్చింది. సుప్రీం ఆదేశాల మేరకు కోర్టులో లొంగిపోయేందుకు నిర్ణయించిన పిన్నెల్లి సోదరులు గురువారం మాచర్ల జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టులో లొంగిపోయారు.

# 'పిన్నెల్లి' సోదరులకు 14 రోజుల రిమాండ్

**మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో నిందితులైన మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. వీరికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. నిందితులు పిన్నెల్లి సోదరులకు మాచర్ల అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ 14 రోజులు రిమాండ్ విధించారు. పోలీసు బందోబస్తు మధ్య పిన్నెల్లి సోదరులను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. గుండ్లపాడు టిడిపి నేతల జంటహత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. టిడిపి నాయకులు జె.కోటేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు హత్యకేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్నారు.

# రవికుమార్ ఆస్తులపై మళ్లీ సిఐడి, ఎసిబి ఆరా

>> లోక్‌అదాలత్ ద్వారా కేసు రాజీచేసుకోవడం పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తుకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఆ రెండు శాఖల అధికారులు ముందుకు కదలనున్నారు. ఇప్పటికే పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలోని అధికారులు పూర్తినివేదికలను హైకోర్టుకు సమర్పించారు. 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి మీడియాకు వెల్లడించడం విశేషం. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది హైకోర్టు అనుమానాలు. రాజీ వెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్దిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ధర్మాసనం కూఫీ లాగనుంది. నిందితుడుకి సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది.

# నిందితునికి 20 యేళ్లు జైలు

>> స్కూలుకు వెళుతున్న సమయంలో కిడ్నాప్ చేసి దగ్గరలో ఉన్న కొబ్బరి తోటలోకి ఎత్తుకుపోయి అత్యాచారం చేసాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుపై పూసపాటిరేగ పోలీసు స్టేషనులో 5-7-2023న పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసారన్నారు. అనంతరం, అప్పటి విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు కేసు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. నిందితుడు మైనపు హరీష్ (19 సం.లు)పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 3,500/లు జరిమాన విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ.5లక్షలు మంజూరు చేస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసులు తరుపున పోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.ఖజానారావు వాదనలు వినిపించారన్నారు.

# నేడు విశాఖకు సిఎం చంద్రబాబు

>> నంగా ప్రారంభించనున్నారు. మరోవైపు ఇదే సమయంలో మంత్రి లోకేష్ ఐటీ హిల్స్ లో మరో 8 సంస్థలకు కేటాయించిన స్థలాల్లో ఒకేసారి నూతన కార్యాలయాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ప్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు విశాఖలో కార్యకలాపాలు త్వరలో ప్రారంభించనున్నాయి. కాగ్నిజెంట్ సహా ఈ సంస్థలు రూ.3,740 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి. 41,700 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్షి ంచనున్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకూ 9 జిల్లాల సమగ్ర అభివృద్ధి రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. 9 జిల్లాల అధికారులు, మంత్రులు ప్రజాప్రతినిధులు, నిపుణులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

# కడప మేయర్‌గా పి. సురేష్ ఎన్నిక

>> ధన్యవాదాలుతెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో 39 మంది వైఎస్సార్సీ కార్పొరేటర్‌లు పాల్గొన్నారు. మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబును మేయర్ పదవిని తొలగించింది కూటమి ప్రభుత్వం. కాగా కడప నగర మేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైఎస్సార్సీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరేటర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు.

# అమరావతికి అంతర్జాతీయ స్థాయి

>> పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56 వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుంది. ఈ 3 రోడ్ విస్తరణ ఎల్1 బిడ్‌కు ఏడీసీఎల్‌కు అధికారం ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. గిరిజన సంక్షేమ శాఖలో 417 భాషా పండితుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతిపై మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 227 తెలుగు పండిట్స్, 91 హిందీ పండిట్స్, పీఈటీస్‌గా 99 మంది మొత్తం 417 మంది గిరిజన శాఖలో స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు లభించాయి. ఈ మేర కీలక నిర్ణయం తీసుకున్నందుకు సిఎం చంద్రబాబుకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రూ.169 కోట్లతో లోక్ భవన్ (గవర్నర్‌బంగ్లా) నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు సిఎం ఆమోదం తెలియజేశారు. జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటుకు రూ.163 కోట్లతో పరిపాలనా అనుమతులకు ఆమోదం తెలిపారు. 2024-25 వార్షిక నివేదికలు ఇచ్చేందుకు ఆమోదించారు. నాబార్డు నుంచి అమరావతి నిర్మాణానికి రూ.7,380.70 కోట్లు రుణం తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు నిర్ణయించారు.

**రూ.20,444 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. 26 సంస్థల ఏర్పాటుకు సంబంధించి రూ.20,444కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా 56,000 పైచిలుకు ఉద్యోగాలు కల్పించబడనున్నాయి. అలాగే, పలు సంస్థలకు భూమి కేటాయింపులకు అనుమతి ఇచ్చారు. సిఆర్‌డిఎ తీసుకున్న నిర్ణయాలకు కూడా మంత్రివర్గం అంగీకారం తెలిపింది. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని చెబుతున్నారు.

గిరిజన సంక్షేమ శాఖలో 417 మంది భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం గిరిజన విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని అధికారులు తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా మీద సమావేశంలో విస్తృత చర్చ జరిగి ఆమోదం తెలిపారు. ఈ బిల్ జైళ్ల సంస్కరణలు, కొత్త సౌకర్యాలు, ఖైదీల పునరావృత్తికి దృష్టి సారిస్తుంది. సమావేశంలో రాష్ట్ర క్రీడా ప్రతిభలకు ప్రోత్సాహం అందించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత మహిళా క్రికెట్ ప్లేయర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు మరియు విశాఖపట్నంలో 500 చదరపు గజాల భూమి కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

ఆమె రాష్ట్రానికి పేరు తెచ్చినందుకు ఈ బహుమతి అందజేయాలని సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రతిపాదించారు. రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగానికి సిఎం ఆదేశించారు. 22ఎ, మ్యుటేషన్, రీ సర్వే సమస్య లన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ క్లౌడ్ లో సేవ్ చేయాలని సీఎం ఆదేశించారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని అన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్ల ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 యేళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

# దేశ సమైక్యత

>> సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ అనంతపురం ప్రాంతంతో తన అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. నీలం రాజశేఖర్ రెడ్డి జాతీయ కార్యదర్శిగా ఉన్న సమయంలో పార్టీ సిద్ధాంతకర్తగా తాను ఎన్నోసార్లు అనంతపురం సందర్శించానని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అనేకమంది కమ్యూనిస్టు నాయకులు ప్రజాసంక్షేమం కోసం తమ వ్యక్తిగత జీవితాలను, ఆస్తులను అర్పించారని ఆయన స్మరించారు. దేశ చరిత్రలోనే అతి చిన్న పార్లమెంట్‌గా ప్రస్తుతం నడుస్తున్న సభ ఉన్నప్పటికీ, పాలకులు వందేమాతరం వంటి విషయాలపై చర్చలు ముందుకు తెస్తున్నారని వ్యాఖ్యానించారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925లోనే ఆవిర్భవించిందని గుర్తుచేసిన రాజా, స్వాతంత్రోద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ ఇచ్చిన సర్వమత సౌహార్దం, సమానత్వం సందేశాలను కమ్యూనిస్టులే ఆచరణలో పాటిస్తున్నారని రాజా పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్వేచ్ఛ, సమానత్వం విలువలను పీఠికలో పొందుపరచినా, మతవాదులతో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు ఆంధ్ర ప్రజలు వ్యతిరేకంగా నిలబడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. భారత కమ్యూనిస్టుల చరిత్ర త్యాగధనమయినదని, ఇటువంటి చరిత్ర కల కమ్యూనిస్టులు మతాధారిత ప్రభుత్వాల ఎదుట తప్పకుండా పోరాటం కొనసాగిస్తారని రాజా ప్రకటించారు. స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు సలిపిన ఎర్రజెండా పేదవాడికి భూమి దక్కేవరకు ఉద్యమాన్ని కొనసాగించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్బంధాలకు ఎదురొడ్డి భూస్వాముల చెరలో ఉన్న వేల ఎకరాల భూమిని పేదలకు పంచి దున్నేవాడికి భూమి నినాదాన్ని బలంగా తీసుకెళ్లారని చెప్పారు. నరేంద్ర మోడీ , చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఆస్తులను ఆదాని అంబానీలకు దారాదత్తం చేయడానికి పూనుకున్నారన్నారు. విద్య , వైద్యం , ప్రాజెక్టులు సైతం కార్పొరేట్ శక్తులకు అమ్ముకోవడానికి ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. దేశం ప్రమాదంలో పడుతుందని, హిందూ , ముస్లిం, క్రైస్తవులకు తగాదాలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్న భారతీయ జనతా పార్టీకి అధికారంలో కొనసాగే హక్కు లేదన్నారు.

**మూడో ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నం చేద్దాం :**

జి.ఈశ్వర య్యరాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాజకీయ వేదిక ఏర్పాటుకు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపిస్తుందని రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య వెల్లడించారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ ముగ్గురూ ముగ్గురేనని రాష్ట్ర ప్రజల బాగోగులు వారికి పట్టవని భారతీయ జనతా పార్టీతో ఒప్పందాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు కుట్ర చేశారని దీన్ని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సిపిఐ ముందుండి నడిపిస్తుందని ఇందుకోసం బడుగు బలహీన వర్గాలు, వామపక్ష భావజాలంతో కలిగిన పార్టీలన్నీ ఏకం కావాలని ఈశ్వరయ్య పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం ఆతిరథ మహారథులు ఉదయించి సూర్య కాంతి వెలుగును భారతదేశమంతా వ్యాపింప జేశారని, మహానుభావుల ఉద్యమాల బాటలో మనం పయనించాల్సిన అవసరమాసన్న మైందన్నారు.

## వారం - వర్జ్యం

12-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
అష్టమి మ.3.01
ఉత్తరఫల్గుణి తె.5.50, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.3.06-4.51
దు.ఉ.8.41-9.26,
2) మ.12.24-1.09
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** రావలసిన మొత్తాలు, క్లయిములు చెల్లించ వలసిన పద్దులు పరిష్కార మవుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** మీ కృషి ఫలిస్తుంది. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం:** పిల్లల విద్యా, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. విందు వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. శుభవార్తలు వింటారు.

**సింహం:** ఒక వ్యవహారంలో మర్మంగా వ్యవహరిస్తారు. ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి.

**కన్య :** సంతానం విషయంలో కొంత మానసిన ఆందోళనకు గురవుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల:** మీ కుటుంబ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునే వారిని ఆదిలోనే తృంచివేయండి.

**వృశ్చికం:** తామరాకు మీద నీటి బిందువులా ఉండటం వలన లాభపడతారు. వస్తు లాభం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. సోదరుల కలయిక.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం:** విదేశీ వస్తువుల ఆకర్షణ నుండి బయట పడుటకు జాగ్రత్తను వహించండి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మీనం :** వినోదమును సౌకర్యమును కలిగించే వస్తువులకు, పూజలకు దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

12-12Pg3exHMNWJQET.qxd OK:12-12Pg3exHMNWJQET.qxd 1/1/02 7:08 AM Page 1


సాహితి
గత వారం రోజులుగా బెస్ట్ సెల్లర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital



కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మీ మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

12-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 311 పేజీలు: 16 వెల: 6.50


# అమరావతికి అంతర్జాతీయ స్థాయి

**సీడ్‌యాక్సెస్ రహదారి అనుసంధాన పనులకు రూ. 532 కోట్లు**

**పాలేరు నదిపై చెక్ డ్యాముల నిర్వహణకు అనుమతులు**

**భాషా పండితులకు పదోన్నతి**

**క్రికెట్ ప్లేయర్ శ్రీచరణికి రూ. 2.5 కోట్లు, ఇంటి స్థలం**

**సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం**



గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం దృశ్యం

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా నిలవాలనుకునే శక్తులు పూర్తి స్థాయిలో పతనంకావడం ఖాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు ఆమోద యోగ్యమయ్యే దిశలోనే ఉంటుందన్నారు. అమరావతి అంతర్జాతీయస్థాయి రాజధాని రూపొందుతుందన్నారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అజెండా అంశాలు ఎక్కువగా ఉన్నందున ఉదయం కొంచెం ముందుగానే సమావేశం ప్రారంభమయ్యింది.

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు 9,500 కోట్ల రూపాయలతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, 2 గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి అంగీకారం లభించింది. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధించే ఇంటర్‌చేంజ్, వంతెనలు, అండర్ పాస్‌ల పనులకు రూ.532 కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు క్యాబినేట్ ఆమోదముద్ర వేసింది. ఎల్1 బిడ్ ఆమోదానికి సీఆర్‌డీఏ కమిషన్‌కు ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

రాజధాని అమరావతి అభివృద్ధికి మంత్రివర్గం భారీ మద్దతు తెలిపింది. లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి పరిపాలనాత్మక అనుమతులు మంజూరు చేశారు. అలాగే, క్యాపిటల్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీకు రూ.7,258 కోట్లరుణం తీసుకునేందుకు అనుమతి ఇచ్చారు. సీడ్ యాక్సిస్ రోడ్‌ను ఎన్‌హెచ్16కు అనుసంధానించే రోడ్ కనెక్టివిటీ పనులకు రూ. 532 కోట్ల బడ్జెట్‌తో టెండర్లు పిలవడానికి కూడా ఆమోదం తెలిపారు.

కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై క్యాబినేట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న >>2



# ప్రధాని మోడీకి ట్రంప్ ఫోన్ కాల్

**ద్వైపాక్షిక వాణిజ్యంపై చర్చించినట్లు సమాచారం**

**పుతిన్ భారత్ పర్యటన తర్వాత ట్రంప్ మాట్లాడడంలో ఆంతర్యం!**

**సుంకాల విషయం కూడా ప్రస్తావన!**

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** అమెరికాకు భారత్ దిగుమతులపై 50శాతం సుంకాలు, మరోపక్క రెండుదేశాలమధ్య జరుగుతున్న ట్రేడ్‌డీల్ ఖరారులో సందిగ్ధతల నడుమ గురువారం ప్రధానిమోడీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఫోన్‌కాల్‌భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇటీవలికాలంలో సుంకాలు విధించిన క్రమంలో రెండుదేశాలమధ్య సంబంధాలు చెడిన సంగతి తెలిసిందే. రష్యా ముడిచమురు కొనుగోలుపై భారత్‌కు అదనంగా 25శాతం సుంకాలు విధించి ట్రంప్ >>2

## కడప మేయర్‌గా పి. సురేష్ ఎన్నిక



**కడప కార్పొరేషన్, డిసెంబరు11 ప్రభాత వార్త:** కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక గురువారం జరిగింది. ఈ ఎన్ని కల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నికయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైఎస్సార్సీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. ఈ ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. అనంతరం సురేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛాంబర్‌లో విలేకరులతో పాకా సురేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వైఎస్సార్సీ కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలిపారు. కడప ఎంపి అవినాష్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్ర నాథ్‌రెడ్డి, మాజీమంత్రి అంజాద్ భాష >>2

## రవికుమార్ ఆస్తులపై మళ్లీ సిఐడి, ఎసిబి ఆరా

**నేడో, రేపో రంగంలోకి అధికారులు**

**తిరుమల, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో అమెరికన్ డాలర్లు చోరీచేసిన కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులను గుర్తించి తదుపరి ఐటి,ఇడిలకు సమాచారం అందించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించడంతో మరోసారి సిఐడి, ఎసిబి అధికారులు రంగంలోకి దిగనున్నారు. రవికుమార్‌కు, అతని కుటుంబసభ్యులకు సంబంధించి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటిల్లో ఎన్ని విక్రయించారు, ఎవరికి విక్రయించారనే వివరాలతో కూడిన డాక్యుమెంట్లను సిఐడి రాబట్టనుంది. ఇప్పటికే కొంతవరకు ఆస్తుల వివరాలపై కూపీ లాగిన సిఐడి, ఎసిబి అధికారులు ఇప్పుడు మళ్లీ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయనున్నారు. పరకామణి చోరీకేసులో పోలీసులు కేసు నమోదు చేయడం, తదుపరి విచారణ చేసినా చట్ట పరంగా చర్యలు తీసుకోలేదని, >>2

## పోక్సో కేసు: నిందితునికి 20 యేళ్లు జైలు

**రూ. 3,500 జరిమానా**

**విజయనగరం, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పోక్సో కేసులో నిందితుడు మైనపు హరీష (19)కు 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ విజయనగరం పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి తీర్పునిచ్చారు. అలాగే నిందితుడికి రూ.3,500 జరిమానాకూడా విధించారు. బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షలు మంజూరు చేస్తూ ఈ మేరకు గురువారం తీరు వెల్లడించారని విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే.. పూసపాటిరేగ మండలం పెదపతివాడ గ్రామంకు చెందిన మైనపు హరీష్ (19 సం.లు) తేదీ 04-07-2023నఅదే గ్రామానికి చెందిన ఒక మైనరు బాలిక (8) ను >>2

# అన్ని రంగాల్లో ఎపి అనూహ్య అభివృద్ధి

**● అమెరికాలో ఐదోరోజున పలు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ భేటీ ● కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్టీ హైదర్, ఫెయిర్‌ఫాక్స్ సిఇఒ వాత్సాతో చర్చలు**

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో అత్యంత ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుని ఎపి అన్నిరంగాలో అనుహ్య అభివృద్దిని సాధిస్తుందని ఎపి ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టంచేసారు. ఎపికి భారీ పెట్టుబడులను సాధించే క్రమంలో కెనడా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్డి హైదర్, విక్టర్ థామస్తోతో ఎపి మంత్రి భేటీ అయ్యారు. పెట్టుబడులకు ఎపికి అనుకూలమని ఆయన గోల్డీహైదర్‌తో వివరించారు. ఫెయిర్ ఫాక్స్ సిఇఒ వాత్సా తో ఆయన భేటీ అయ్యారు, పనామా సిటీ తరహా రిసార్ట్స్ ఎపిలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉత్పత్తుల అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఇంటెల్‌ను మంత్రి లోకేష్ కోరారు. అమెరికాలో అయిదవ రోజు నారా లోకేష్ పర్యటన జరుగుతుంది. ఈ క్రమంలో ఆయన ఎందరో పారిశ్రామిక దిగ్గజ కంపెనీ ప్రతినిధులతో సమావేశం అవుతున్నారు. ఇప్పటికే గూగుల్ సంస్థతో ఆయన సంప్రదింపులు ఫలవంతంగా జరిగాయి. ఇంటెల్ అమరావతి ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను శ్రీసిటీ ట్రిపుల్‌ఐటీ, ఐఐటీ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించారు. ఆ సంస్థ ఐటీ విభాగం సిఇఒ శేష కృష్ణపురతో సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు.

ఇంటెల్ ఆధారిత హెచ్‌పీసీ క్లస్టర్లు ఏర్పాటు చేసి విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, ప్రభుత్వం చేపట్టే ఆరోగ్య, వ్యవసాయ, వాతావరణ నమూనా పరిశోధనలకు సహకరించాలి అన్నారు. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబులిటి సెంటర్ లేదా డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిశీలించాలని అడోబ్ సంస్థను మంత్రి లోకేశ్ కోరారు. ఆ సంస్థ సిఇఒ శంతను నారాయణ్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అమెరికా టెక్ సంస్థలు ఇంటెల్, ఏఎండీ, అప్లైడ్ మెటీరియల్స్ వంటి సంస్థలను అనుసంధానించి ఫ్యాబ్‌లెస్ డిజైన్, పరిశోధన, తయారీ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనల పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని నారాయణ్ పేర్కొన్నారు. ఎపిలో ఏఐ నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్‌మాన్యుఫ్యాక్చరింగ్, భవిష్యత్ సాంకే >>2



గురువారం కెనడా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రెసిడెంట్ గోల్టీ హైదర్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం



## మాచర్ల కోర్టులో పిన్నెల్లి సోదరులు లొంగుబాటు

**గుంటూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు అన్న దమ్ములిద్దరూ కోర్టుకువచ్చారు.

వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో ఎ6 పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎ7 పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి నింది తులుగా ఉన్న విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి రెండువారాల్లో లొంగిపోవాలంటూ వీరిద్దరికీ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందికూడా. అయితే గురువారంతో సుప్రీం కోర్టు గడువు ముగియనుండటంతో ఉదయం మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో పిన్నెల్లి సోదరులు లొంగిపోయారు. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు >>2

## నలుగురు హాస్టల్ విద్యార్థినులు ఆత్మహత్యా యత్నం

**వార్డెన్ తిడుతున్నారని ఆరోపణ**

**ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు**

**ఘటనపై విచారణకు ఆదేశం**

**అనంతపురం న్యూటౌన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** వార్డెన్ తిడుతున్నారని నలుగురు విద్యార్థినీలు మనస్థాపం చెంది కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ముచ్చుకోట గ్రామానికి చెందిన విద్యార్థినులు సౌజన్య, జాహ్నవి, లావణ్య, సౌమ్య అనంతపురంలో గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ నెంబర్-1లో వసతి పొందుతూ కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అయితే వార్డెన్ వసంత మమ్మల్ని ప్రతిరోజు పదే పదే తిడు తున్నారని, దీనివల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. దీనిని భరించలేక లోలోపలే ఆవేదన చెందుతున్నారు. ఈబాధ భరించలేక చనిపోవాలని నిర్ణ >>2

## సిఎం-6, డిసిఎం-11, లోకేష్-9

**వివిధ మంత్రుల పనితీరు ర్యాంకులు ప్రకటించిన సిఎం చంద్రబాబు**

**ఇకనైనా మంత్రుల సామర్థ్యం పెరగాలని సూచన**

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మంత్రుల పనితీరును అనుసరించి వారికి ర్యాంకింగ్‌లను సిఎం చంద్రబాబు గురువారం మంత్రిమండలి నేపథ్యంలో వెల్లడించారు,. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల వేగాన్ని బట్టి సిఎం చంద్రబాబు ఈ ర్యాంకులు ప్రకటించారు, ఈ ర్యాంకులో సిఎం చంద్రబాబు 6వ స్దానంలో ఉంటే, ఉప ముఖ్యమంత్రి పవన్ 11వ స్దానానికి, ఐటి విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు పరిమితమై ఉన్నారు.. ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలని నిర్దేశించారు. శాఖల వారీగా మంత్రుల వద్దకు వస్తున్న ఫైల్స్.. వాటి క్లియరెన్స్‌కు తీసుకుంటున్న సమయం.. ఏ మంత్రి వద్ద ఎన్ని ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయనే అంశం పైన వివరాలను చెబుతూ... కీలక సూచనలు చేసారు. కాగా, ఫైళ్ల క్లియరెన్స్‌లో సీఎం చంద్రబాబు ఆరోస్థానంలో ఉన్నారు. మిగిలిన మంత్రుల ర్యాంకులను బయట పెట్టారు. ఫైల్స్ క్లియరెన్స్ టైం రిపోర్ట్‌ను ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌సదస్సులో ప్రదర్శించారు. కాగా, ఈ ఆఫీస్ ఫైళ్ల పరిష్కారంలో సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ముందు వరసలో ఉన్నారు. ఆయన లాగిన్‌కు ఫైల్ రాగానే సగటున రెండు రోజుల 41 నిమిషాల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నారు. ఆ తర్వాతి స్థానంలో మంత్రి నిమ్మల రామానాయుడు ఉన్నారు. ఈ ఇద్దరూ ఒక్క ఫైలు కూడా పార్కింగ్ (ఎటూ తేల్చకుండా పెండింగ్‌లో పెట్టడం)లో ఉంచలేదు. మూడో స్థానంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఉన్నారు. ఫైళ్ల పరిష్కారం, లాగిన్‌కు వచ్చిన ఫైళ్లు చూసుకునే సమయం ఆధారంగా ఇచ్చిన డేటాలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరో స్థానంలో నిలిచారు. వాస్తవానికి మంత్రుల అందరికంటే సిఎంకు ఎక్కువ ఫైల్స్ వచ్చాయి. ఇప్పటి వరకు ఆయనకు 6,713 ఫైళ్లు రాగా 6,653 పరిష్కరించారు. అత్యధికంగా 401 ఫైళ్లను పార్కింగ్‌లో ఉంచారు. ఆయన ఫైల్స్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 8.18 గంటల సమయం తీసుకుంటున్నారు. ఐటీ, విద్యా శాఖల లోకేశ్‌ది 9వస్థానం. ఆయన లాగిన్‌కు మొత్తం 3,916 ఫైల్స్ రాగా, 3,669 పరిష్కరించారు. 266 పార్కింగ్‌లో ఉంచారు. ఒక ఫైల్‌ను చూసేందుకు సగటున 3 రోజుల 14:10 గంటలు తీసుకుంటున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11వ >>2

**బిజెపి ప్రభుత్వానికి చంద్రబాబు, నితీష్ ఎందుకు మద్దతిస్తున్నారు?**

**సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా విమర్శ**

**కమ్యూనిస్టులు ఏకం కావాలన్న సిపిఐ నేత కె. రామకృష్ణ**

**అనంతలో సిపిఐ శత వార్షికోత్సవాలు**

## కమ్యూనిస్టుల పునరేకీకరణతోనే దేశ సమైక్యత

**అనంతపురం, డిసెంబరు11, (ప్రభాతవార్త బ్యూరో):** భారతదేశంలో ప్రస్తుత పరిస్థితులు దేశానికి ప్రమాదంగా మారాయని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ లౌకిక పదాలను తొలగించి మత రాజ్యాంగంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఈ పరిస్థితుల్లో కేంద్రంలో బిజెపికి చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ ఎందుకు మద్దతిస్తున్నారని ప్రజలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అభిప్రాయపడ్డారు. శతాబ్ద ఉత్సవాలు జరుపుకుంటున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో ఫాసిస్టు శక్తులను ప్రతిఘటించడానికి సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అనంతపురంలోని లలిత కళా పరిషత్ వేదికగా సిపిఐ జిల్లా కమిటీ నేతృత్వంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్రకార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్ జిల్లా >>2



గురువారం అనంతపురంలో జరిగిన శతవార్షికోత్సవంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

## నేడు విశాఖకు సిఎం చంద్రబాబు

**కాగ్నిజెంట్ సహా 9 ఐటి కంపెనీలకు శంకుస్థాపన..**

**విజయవాడ డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు పర్యటించనున్నారు. విశాఖలోని కాపులుప్పాడ సమీపంలోని ఐటీ హిల్స్ వద్ద అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కంపెనీ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన, కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. రేపు ఉదయం ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఐటీ జోన్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సొల్యూషన్స్ సంస్థ కార్యకలాపాలను సిఎం లాంఛ >>2

12-12 pg4.qxd:12-12 pg4.qxd 1/1/02 6:02 AM Page 1



వార్త

కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.

న-యావా చర్చిస్

# సంక్షోభంలో 'సహకారం'

అప్పిచ్చువాడు వైద్యుడు, నెప్పుడు నెడతెగక పారు నేరును, ద్విజుడున్ చొప్పడిన యూర నుండుము, చొప్పడకున్నటి యూరు చొరకుము సుమతీ. అంటూ సుమతీ శతకకారుడు కొత్త ప్రదేశాల్లో స్థిరపడలేననుకునేవారికి కొన్ని సూచనలు ఇచ్చారు. అందులో మొట్టమొదటిది ముఖ్యమైంది అప్పు. అప్పుకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చాడో అర్థమవుతుంది. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చిందికాదు, కొత్తగా చెప్పేది కాదు.ఎంతో అనుభవంతో కాచి వడబోసిన సుమతీ శతకమిది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉండేవి. రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామాల్లో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు.లాభాపేక్ష ఉండేది కాదు.రైతులు అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధాలు ఉండేవి.ఎంతో మానవతా విలువలు ఉండేవి. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన ఉండేది. దిగజారిపోయిన మానవతా విలువలతో పాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికిబస్తా రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధినపడ్డాయి. మరో మాటలో చెప్పాలంటే వెట్టిచాకిరి ఆవిర్భావించింది దీని నుంచే. ఈ దోపిడీని అడ్డగించిన వారు, వ్యతిరేకించిన వారిలో కొందరు యువకులుఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచారు. పోరాట బాట పట్టారు. ఒక దశలో బ్రిటిష్ ప్రభుత్వానికి ఈసమస్య తలనొప్పిగా మారింది. అప్పులభారం భరించలేక వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో వడ్డీ వ్యాపారులను కట్టడిచేయలేక అటు రైతులనుఆదుకోలేక, ఆనాటి ఆంగ్ల పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు సుదీర్ఘ అధ్యయనం అనంతరం గ్రామీణ పరిస్థితిని అర్థం చేసుకొని బ్రిటిష్ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి17న గుంటూరు లో జిల్లా స్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది.ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వర రావు,భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటివారు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు.అందులో నుంచి విడిపోయిన పట్టాభిసీతారామయ్య భూముల ను తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చేభూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొదటిసారిగా కృష్ణ జిల్లా గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయనే చెప్పొచ్చు. రైతులందరికీ కాకపోయినా కొందరికి ఈ వ్యవస్థ ఎంతో ఊరట కలిగించదని చెప్పొచ్చు. అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు ఎవరివంతు వారు ఈ వ్యవస్థకు తూట్లు పొడిచే ప్రయత్నాలు చేశారు. అలాంటి ఆటుపోట్లు ఎన్నో తట్టుకొని రైతుల విశ్వాసాన్ని చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగి స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ, చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా మారింది. మొత్తం మీద సహకార వ్యవస్థలో గ్రామీణ రంగంలో ఈ బాధలు తప్పిపోయాయని రైతులు ఎంతగానో ఆనందించారు. రైతులకు కొత్త ఆశలు రేకెత్తించి అంచలంచెలుగా ఎదిగి లక్షలాది మంది రైతులకు కోట్లాది రూపాయలు అప్పులు ఇచ్చే స్థాయికి ఈ వ్యవస్థ చేరుకున్నది. మరెన్నో రైతు సంఘాలు ఆవిర్భవించి దేశానికే ఆదర్శంగా నిలిచాయి. కరీంనగర్ జిల్లా ములకనూరులో ఏర్పడిన సొసైటీ కార్యక్రమాలు చూసేందుకు బ్రిటన్ లాంటి దేశాల నుంచి వచ్చి అధ్యయనం చేసి వెళ్లారంటే అర్థం చేసుకోవచ్చు.కానీ దురదృష్టవశాత్తు ఈ వ్యవస్థలోకి రాజకీయాలు ప్రవేశించడంతో క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. ముఖ్యంగా గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిస్థితి దిగజారిపోతున్నది. సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. కొందరి ఉద్యోగుల చేతివాటంతో అవినీతి పెరిగిపోవడం అన్నదాతలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు తీసుకొని భోంచేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ కేవలం రాజకీయ జోక్యంతో పతనం అంచుకు చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహకార చట్టంలో ఎన్నిసార్లు మార్పులు, చేర్పులు చేశారో లెక్కలేదు. చివరకు పాలకమండళ్లు లేకుండా తాము నామినేట్ చేసిన వ్యక్తులతో వ్యవస్థను నడిపించేందుకు కూడా పాలకులు వెనుకాడలేదు.రాజకీయ అవసరాలకోసం వారూ,వీరు అని తేడా లేకుండా పది రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చనే సవరణ తీసుకొచ్చారు. మళ్లీ దాన్ని కొంతకాలానికి సవరించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసంఅందరు, అందరి కోసం ఒకరు నిలిచి'అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు వాస్తవాలు గ్రహించాలి. కుప్పకూలుతున్న సహకార వ్యవస్థను కాపాడుకోవాల్సిన తరుణమిది. వాణిజ్య బ్యాంకులు అప్పులు అందిస్తున్నా వాటికితోడు ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ సహకార వ్యవస్థ కీలకమనే విషయం పాలకులు విస్మరించరాదు.

ఒక గొప్ప జాతిగా మారాలనుకున్న దేశ ప్రజలకు సామూహిక క్రమశిక్షణ అన్నది అత్యావశ్యకమయిన నిబంధన.



మహాత్మా గాంధీ

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసిన కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.



నెపోలియన్

## ప్రజావాక్కు



### పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలి

**ఆధునిక** వ్యవసాయంలోరసాయన పురుగుమందుల అధిక వాడకం అనివార్యంగా మారింది.అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు లేకుండా వీటినిఉపయోగించడం ప్రజారోగ్యం, పరిసరాలు, వ్యవసాయవ్యవస్థపై తీవ్రప్రభావం చూపుతోంది.ఈరసాయన అవశేషాలు ఆహారంలో ఉండిపోయి, ప్రజల్లో కర్కటరోగం(కాన్సర్), వంధ్యత్వం, నాడీ వ్యవస్థ లోపాలు వంటి తీవ్రఅనారోగ్యాలకు కారణమవుతున్నాయి.మందులుకొట్టే రైతులు సరైన రక్షణపద్ధతులు పాటించకపోతే,వారికి శ్వాసకోశ, చర్మవ్యాధులు వస్తున్నట్లు పరిశోధనలు నిరూపిస్తున్నాయి.అంతేకాక, ఈ రసాయనాలు మేలు చేసే తేనెటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనంచేసి,పరాగసంపర్కానికి ఆటంకం కలిగిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాజకీయ చతురత

**ప్రపంచ** వ్యాపార దిగ్గజాలను హైద్రాబాదుకు ఆహ్వానించి వారిని మర్యాద పూర్వకంగా అర్థించి 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో అనేకరకాల వస్తువులను తయారు చేయడానికి ఒప్పించడం సామాన్యమైన విషయం కాదు. ఈఒప్పందాలు చేసిన వారు మడం తిప్పక తాము చేసిన వాగ్దానాల ప్రకారంవారి సంస్థలను నిర్మిస్తే హైద్రాబాదు ప్రపంచపటంలో మరింతప్రస్ఫుటంగా వెలుగుతుంది. దీనికి హైద్రాబాద్ పేరు అనకుండా భారత్ ఫ్యూచర్ సిటీగా నామకరణం చేయడం ప్రధాని నరేంద్ర మోడీ గారిని ప్రసన్నం చేసుకోడానికిఎంతగానో తోడ్పడుతుంది. ఈ కార్యక్రమాలను చేపట్టానని రేవంత్ రెడ్డి గారు పదే పదే చెప్పడం రాజకీయ చతురతను చెప్పక చెబుతోంది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రజల సమస్యలు పట్టించుకోండి

**కూటమి** ప్రభుత్వంఅభివృద్ధి,సంక్షేమం రెండుకల్లులా పని చేస్తున్నాయి. ప్రజలు చాలాసంతోషంగా ఉన్నారు.ప్రజలు చాలాచోట్ల ఎదురుచూస్తున్న సమస్యలు కొన్ని తీరుతున్నాయి. కానీ రాత్రి 10 గంటల వరకు రోడ్లమీద చిల్లర రౌడీల అల్లర్లు మితిమీరిపోతున్నారు. తప్ప తాగి డ్రైవింగ్ చేయడం వల్ల అనేకమంది ప్రజలు తమ ప్రాణమానాలను కోల్పోతున్నారు. స్త్రీలకు భద్రత కల్పించండి.

- కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

### బియ్యం ఎగుమతులపై సుంకం!

**అమెరికా** మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత బియ్యంపైభారీసుంకాలు విధించేఅవకాశాన్ని ప్రస్తావించడంతో, అంతర్జాతీయ వాణిజ్య వర్గాలలో కొత్త చర్చ మొదలైంది. అమెరికన్ రైతులు భారతదేశం తక్కువ ధరలకు బియ్యం డంపింగ్ చేస్తోందని ట్రంప్ వద్ద ఫిర్యాదు చేశారని వచ్చిన సమాచారం ఈ వివాదానికి మరింత ఊతమిచ్చింది. ఈ పరిణామం భారతీయ బియ్యం ఎగుమతులపై మాత్రమే కాదు, రెండు దేశాల ఆర్థిక సంబంధాలపై కూడా స్పష్టమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం. నాణ్యత, ధరలో పోటీ సామర్థ్యం కారణంగా అనేక దేశాలు భారత బియ్యాన్ని ప్రాధాన్యంగా కొనుగోలు చేస్తాయి. భారత బియ్యానికి అమెరికా మార్కెట్లో డిమాండ్ ఉంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ఆశకు అంతెక్కడ?

**వేల** సంపాదన ఉన్న వారు లక్షలు కావాలనుకుంటారు. లక్షలు వచ్చాక కోట్లు.అయితే ఇంతధనం న్యాయంగా ధర్మంగా సంపాదించలేరు. కనుక అవినీతికి పాల్పడతారు. లాంచాలు తీసుకుంటారు. అలాగే నాయకులకి ఒక రాష్ట్రంలో అధికారం సరిపోదు ఒక రాష్ట్రం తరువాత మరొకటి ఆ తరువాత ఇంకొకటి ఈ విధంగా దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలను తమ ఆధీనంలో ఉండాలి. ఎలాగోలా ఎన్నికల్లో గెలవాలి. అన్ని రాష్ట్రాలను తామే పాలించాలి అనుకుంటారు. అనుకున్నది సాధించడానికి అక్రమాలకి మోసాలకి పాల్పడతారు. కొత్త ఓట్లను సృష్టిస్తారు. ఉన్న ఓట్లను మాయం చేస్తారు. మనుషుల్లో నిజాయితీ కరవైంది. తాము గెలిస్తే సక్రమమని ప్రత్యర్థులు గెలిస్తే అక్రమమని అధికార దుర్వినియోగమని అంటారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అక్రమ నిర్మాణాలు

**తెలంగాణ** ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటినుండి రాష్ట్రంలోని మండల కేంద్రాలలోభూకబ్జాలు ఎక్కువ అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీ వికలాంగులకు సంబంధించిన భూములను అక్రమంగా కబ్జాలు చేసి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఇది ఏమిటి అని అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో గ్రామ పెద్దల సమక్షంలో భూ సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఇండిగో సమస్య ఒక గుణపాఠం!

**ఇండిగో సమస్య నుండి ఏర్పడిన పాఠాలు, ఇతర విమానయాన సంస్థలకు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విమానయాన సేవలను మరింత స్థిరంగా, భద్రతాయుతంగా ప్రయాణికుల మద్దతు కలిగించేలా చేస్తాయి. ఈ వివాదం చూపిన ముఖ్య పాఠం ఏమిటంటే, సౌకర్యం లాభం కోసం భద్రతా ప్రమాణాలను దాటకూడదు, ప్రభుత్వ పర్యవేక్షణను తప్పనిసరిగా పాటించాలి. ఇది మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. ఒక పెద్ద కంపెనీ అయినా, భద్రతా ప్రమాణాలను పాటించకపోతే, ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకుంటుంది. కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ప్రయాణికుల న్యాయం, సిబ్బంది భద్రత, విమానయాన వ్యవస్థ స్థిరత్వం కోసం కీలకమైనవి. ఈ ఘటన, భారతీయ విమానయాన రంగంలో ఒక పున ర్వ్యవస్థాపనకు కారణమయ్యింది, భవిష్యత్తులో సమస్యలు తక్కువగా ఉండేలా చేస్తుంది.అందువలన, ఇండిగో వివాదం కేంద్ర మంత్రి రామ్‌మోహన్ నాయుడు చర్యలు, ప్రభుత్వ పాలన, భద్రతా ప్రాముఖ్యత, ప్రయాణికుల రక్షణలో ఒక నమూనాగా నిలుస్తాయి.**

అప్పన్న గొనప

భారతీయ విమానయాన రంగంలో ఇటీవల జరిగిన ఇండిగో విమానాల విపత్తు, దేశవ్యాప్తంగా ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. డీజీసీఏ రూపొందించిన ఫ్లైట్ డ్యూటీ టైం పరిమితులు,విశ్రాంతి నియమాలు అమలులోకి రాగానే, ఇండిగో విమానాల్లో అనేక రద్దులు మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పరిస్థితి దేశంలోని ప్రధాన విమానయాన కంపెనీ అయిన ఇండిగోపై సవాళ్లను తెచ్చింది. ఈ సందర్భంలో, ముఖ్యమైన భూమికను నిర్వర్తించినవారు కేంద్ర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు. ఆయన వ్యవహారంలో చూపిన సక్రియత, నియంత్రణ విధానం, సమస్యకు సమాధానం, భవిష్యత్తులో ఇదే తరహా సమస్యలు కలగకుండా తీసుకున్న చర్యలు విమానయాన రంగానికి ఒక ఉదాహరణగా నిలిచాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం ఇండిగో అంతర్గత ఆపరేషనల్ ప్లానింగ్ లోపాలు. కొత్త ఫ్లైట్ డ్యూటీ టైం నియమాలు అమలు కావడానికి ముందుగా అన్ని విమానయాన సంస్థలు తగినంత ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఉండింది. అయితే, ఇండిగో సంస్థ తన క్రూ రోస్టరింగ్ సిబ్బంది మేనేజ్మెంట్‌లో సరైన ప్రణాళికను రూపొందించకపోవడం వల్ల ఇది విపత్తుగా మారింది. అనేక విమానాలు రద్దు కావడం, ప్రయాణికుల ప్రయాణ ప్లాన్లలో విఘాతం కలగడం, విమానాశ్రయాల్లో కలతకు కారణమయ్యాయి. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు పార్లమెంట్‌లో వ్యాఖ్యానిస్తూ, సమస్యపై ప్రభుత్వం దృఢస్థితిని స్పష్టం చేశారు. ఆయన అభిప్రాయానుసారంగా, విమానయాన భద్రత అత్యంత ప్రధానమైన అంశం, దానిపై తేడాలేకుండా పాలన అవసరం. సిబ్బంది సమస్యల కారణంగా కలిగిన అంతరాయం పూర్తిగా ఇండిగో సంస్థలోని నిర్వాహకుల లోపాల కారణంగా ఉద్భవించిందని మంత్రి స్పష్టంచేశారు. ఆయన ప్రస్తావన ప్రకారం, భద్రతా ప్రమాణాలను దాటి వ్యాపార ప్రణాళికలు అమలు చేయడం కుదరదు. మంత్రి రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలలో ముఖ్యంగా, విపత్తుకు కారణమైన ఇండిగోపై పూర్తి పరిశీలనను చేపట్టడం ఉంది. కంపెనీకి షోకాజ్ నోటీసులు ఇవ్వడం ద్వారా, పైస్థాయి నిర్వాహకుల బాధ్యతను గుర్తించగా, భవిష్యత్తులో ఇలా జరిగేందుకు అడ్డుకట్ట వేయడం జరిగింది. అలాగే, ప్రయాణికుల హక్కులను రక్షించడానికి రిఫండ్ బ్యాగేజ్ క్లెయిమ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, ఎలాంటి ధర పెరుగుదలను నిరోధించడానికి ప్రత్యేక



పర్యవేక్షణ విధించడం వంటి చర్యలు కూడా చేపట్టబడ్డాయి. విమానయాన రంగంలోని దీర్ఘకాలిక ప్రభావాల విషయంలో కూడా రామ్ మోహన్ నాయుడు తీసుకున్న నిర్ణయాలు గమనార్హంగా ఉన్నాయి. ఇండిగో మాదిరిగా ఒకే కంపెనీ పై అధికంగా ఆధారపడి ఉండటం ద్వారా ప్రయాణికులు అనుభవించే ప్రమాదాలను ఈ వివాదం ప్రదర్శించింది. సిబ్బంది నిల్వను పెంచడం, రోస్టర్లు తగినంత రీతిలో రూపొందించడం వంటి చర్యలు, భవిష్యత్తులో మరింత భద్రతా ప్రమాణాలు పాటించడానికి విమానయాన సంస్థలకు మోడల్‌గా నిలుస్తాయి. ప్రభుత్వం తీసుకున్న కఠినపాలన విధానం ద్వారా ఇతర విమానయాన సంస్థలకు కూడా ఒక హెచ్చరికగా నిలిచింది, ఇది భవిష్యత్తులో అంతరాయం తక్కువగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా, మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విమానయాన సంస్థలకు మార్కెట్లో ప్రేరణ కలిగే విధంగా ఏర్పాట్లు తీసుకోవాలని అన్నారు. ఈ విధానం, భారతీయ విమానయాన రంగంలో పోటీని పెంచి, ప్రయాణికులకుమెరుగైన సౌకర్యాలను అందించడంలో సహాయపడుతుంది. రిఫండ్, సిబ్బంది సమస్యల పరిష్కారం, ఆపరేషన్ల పునరుద్ధరణ వంటి చర్యల ద్వారా, సాధారణ పరిస్థితులకు తిరిగి వచ్చేందుకు ముఖ్యమైన పథకాలు రూపొందించబడ్డాయి. వీటితో పాటుగా, కేంద్ర ప్రభుత్వం రామ్ మోహన్ నాయుడు చూపిన కఠినమైన, స్పష్టమైన, భద్రతా ప్రాముఖ్యత కలిగిన నిర్ణయాలు భారతీయ విమానయాన రంగానికి ఒక సానుకూల ఉదాహరణగా నిలిచాయి. ఇండిగో సమస్య నుండి ఏర్పడిన పాఠాలు, ఇతర విమానయాన సంస్థలకు, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా విమానయాన సేవలను మరింత స్థిరంగా, భద్రతాయుతంగా ప్రయాణికుల మద్దతు కలిగించేలా చేస్తాయి. ఈ వివాదం చూపిన ముఖ్య పాఠం ఏమిటంటే, సౌకర్యం లాభం కోసం భద్రతా ప్రమాణాలను దాటకూడదు, ప్రభుత్వ పర్యవేక్షణను తప్పనిసరిగా పాటించాలి. ఇది మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. ఒక పెద్ద కంపెనీ అయినా, భద్రతా ప్రమాణాలను పాటించకపోతే, ప్రభుత్వం దీర్ఘకాలిక దృష్టితో చర్యలు తీసుకుంటుంది. కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ప్రయాణికుల న్యాయం, సిబ్బంది భద్రత, విమానయాన వ్యవస్థ స్థిరత్వం కోసం కీలకమైనవి. ఈ ఘటన, భారతీయ విమానయాన రంగంలో ఒక పునర్వ్యవస్థాపనకు కారణమయ్యింది, భవిష్యత్తులో సమస్యలు తక్కువగా ఉండేలా చేస్తుంది.అందువలన, ఇండిగో వివాదం కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు చర్యలు, ప్రభుత్వ పాలన, భద్రతా ప్రాముఖ్యత, ప్రయాణికుల రక్షణలో ఒక నమూనాగా నిలుస్తాయి. ఈ సంఘటనతో వచ్చే పాఠాలు భవిష్యత్తులో మరింత స్థిరమైన, సురక్షితమైన,

# విద్యార్థులపై 'శతదిన చర్య' ప్రభావం

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో పది తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన శతదిన చర్యా ప్రణాళిక విద్యా వ్యవస్థలో పెద్ద చర్చకు దారితీస్తోంది. సాధారణ పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్షలు నిర్వహించడం, వెంటనే పత్రాలు సరిదిద్దడం, అదే రోజు నమోదులు పూర్తి చేయడం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టాలపై పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ విధానం ఎంతవరకు విద్యార్థుల అభివృద్ధికి మేలు చేస్తుందన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలు రోజంతా తరగతుల్లో చదివి అలసిపోయిన సమయమే పరీక్ష సమయం కావడం వారి ఏకాగ్రతను దెబ్బతీస్తోంది. మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం పిల్లల్లో ఏకాగ్రత ఒక స్థాయికి మించి కొనసాగదు. రోజంతా పాఠాలు విని, హోంవర్క్ పూర్తి చేసి చివర్లో పరీక్ష రాయడం శారీరకంగా కూడా కష్టమే కాక మానసికంగా మరింత ఒత్తిడి కలిగిస్తుంది. ఈ విధానం పిల్లల్లో చదువుపై భయాన్ని పెంచుతుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. పాఠశాల అంటే నేర్చుకునే స్థలం అని కాకుండా, పరీక్షలు పెట్టే కేంద్రం అని భావించే ప్రమాదం ఉంది. పరీక్షల కంటే నేర్పు ముఖ్యమని తెలియజేయాల్సిన సమయంలో, పరీక్షలను మరింత కఠినంగా చేయడం పెద్ద లోపం. ఉపాధ్యాయులపై పడుతున్న పనిభారం రోజురోజుకు పెరుగుతోంది. బోధన పూర్తయ్యాక పరీక్ష నిర్వహణ, పేపర్ కరెక్షన్, వెంటనే ఆన్లైన్లో నమోదు, తదుపరి రోజు పాఠాల ఏర్పాట్లు ఇలా నిరంతరంగా కొనసాగుతున్న పనిలో ఉపాధ్యాయులకు విశ్రాంతి అనే భావన లేకుండా పోతోంది. ఇది బోధన నాణ్యతను తగ్గించడమే కాకుండా, ఉపాధ్యాయుడు చూపే మానవత్వాన్ని కూడా అలసట కారణంగాతగ్గిస్తోంది. ఆరు నుంచి తొమ్మిది తరగతుల పిల్లలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఉపాధ్యాయులు మొత్తం సమయాన్ని పది తరగతి పనులకు కేటాయించడంతో మిగతా తరగతులకు సరైన బోధన అందడం లేదు. టైం టేబుల్ మార్పులు, తరగతుల రద్దు, పాఠ్యాంశాలలో ఖాళీలు ఏర్పడి మధ్య తరగతుల విద్యార్థులు నష్టాన్ని భరించాల్సి వస్తోంది. ఇదంతా జరుగుతున్నప్పటికీ, విద్యార్థుల ఆరోగ్యం అనే ముఖ్య అంశం పూర్తిగా మరచిపోయినట్టే కనిపిస్తోంది. రోజూ ఒకే రకమైన ఒత్తిడితో ఉన్నప్పుడు పిల్లలలో శారీరక అలసట, తలనొప్పి, నిద్రలోపం, ఆందోళన వంటి సమస్యలు రావచ్చు. ఇది పిల్లల దీర్ఘకాలిక ఆరోగ్యానికి హానికరం. పిల్లల కుటుంబాలు కూడా ఆందోళనలో ఉంటున్నాయి. సాయంత్రం ఐదు గంటలు దాటిన తర్వాతే పిల్లలు ఇంటికి చేరడం భోజనం, విశ్రాంతి, ఆటపాటలకు అవుతున్న అంతరాల వల్ల పిల్లల వ్యక్తిత్వవికాసం ప్రభావితమవుతోంది. తల్లిదండ్రులు చదువు కోసం పిల్లలు ఇంత శ్రమపడటం చూసి మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఉపాధ్యాయుల కుటుంబాలకు కూడా ఇదే సమస్య. వారు ఇంటికి చేరేసరికి అలసటతో శక్తి లేకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులతో



మాట్లాడే సమయం, పిల్లలతో గడపాల్సిన సమయం, వారి వ్యక్తిగత అవసరాలు అన్నీ తగ్గిపోతున్నాయి. ఇలా సాగితే ఉపాధ్యాయుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా కార్యక్రమాలు నిరవధికంగా కొనసాగించడం విద్యార్థులు, ఉపాధ్యాయులను పూర్తిగా శ్రమలోకి నెట్టేస్తోంది. సెలవు అనే మాటకు అర్థం లేకుండాపోతుంది. సెలవు విశ్రాంతికి, పండగలు ఆనందానికి, కుటుంబంతో గడపడానికి ఉపయోగపడాలి. నేర్చుకునే ప్రక్రియకు విరామం కూడా అవసరం. విరామం లేకుండా చదువు కొనసాగితే నేర్చుకునే ప్రక్రియ మందగిస్తుంది. మనోవిజ్ఞాన శాస్త్రం చెబుతున్నది ఏమిటంటే పిల్లల అభ్యాసం క్రమ పద్ధతిలో, శారీరకంగా మానసికంగా అనుకూల వాతావరణంలో సాగాలి. ఒత్తిడిలో నేర్చుకున్న పాఠాలు ఎక్కువకాలం నిలబడవు. శాంతమైన వాతావరణంలో నేర్చుకున్నవి మాత్రమే స్థిరంగా నిలుస్తాయి.ప్రస్తుత విధానం ఈ సూత్రాలకు అనుగుణంగా లేదు. తరచుగా పరీక్షలు పెట్టడం పిల్లల ప్రతిభను కొలిచే సరైన మార్గం కాదు. పరీక్షల ద్వారా సాధన పరచడం మంచిదే కానీ, పరీక్షలే చదువు లక్ష్యం కావడం తప్పుడు పద్ధతి.పిల్లలు నేర్చుకోవాలి అంటే ప్రశ్నించే గుణం, ఆలోచించే శక్తి, సృజనాత్మకత పెంపొందాలి. ఇవి నిరంతర ఒత్తిడిలో ఎదగవు. ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినకుండా తీసుకునే నిర్ణయాలు జరగడం కూడా సమస్య. తరగతి గదుల్లో జరిగే వాస్తవ పరిస్థితులను బాగా తెలిసిన వారు ఉపాధ్యాయులే. వారితో సమాలోచన చేయ కుండా ఈ విధానాలు అమలు చేయడం వల్ల అనేక సమ స్యలు ఏర్పడుతున్నాయి. చదువు, పాఠాలు, పరీక్షలు అన్నీ సమతుల్యంలో ఉండాలి. అధిక ఒత్తిడి ఉన్నప్పుడు పిల్లలు సాధించే ఫలితాలు తక్కువగా ఉంటాయి. శ్రమ తప్పకుండా అవసరం కానీ, శ్రమ విశ్రాంతి రెండూ సమానంగాఉండాలి. పాఠశాల అనేది పిల్లల ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రదేశం. అక్కడ వారు ఆటలు నేర్చుకోవాలి, స్నేహాలు పెంచుకోవాలి, సమతుల్యమైన వ్యక్తిత్వం తయారవ్వాలి. మరీ కఠిన షెడ్యూల్ వాటన్నింటిని అడ్డుకుంటోంది. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేస్తోంది అన్న అభిమతం ఉన్నా, పిల్లల వయస్సుకు, వారి మానసిక స్థితికి అనుగుణంగా ఉండాలి. పాలనలో ప్రధాన లక్ష్యం ఒత్తిడి తగ్గించి, నేర్పు పెంచే దిశగా ఉండాలి.పరీక్షల కోసం పిల్లలను సిద్ధం చేయడం మంచిది కానీ, పిల్లల ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాలతో గడపాల్సిన విలువైన సమయాన్ని త్యాగం చేస్తూ ఈ రీతిలో కార్యక్రమాలు నిర్వహించడం సమంజసం కాదు. విద్య ఒక సహజ ప్రక్రియ. సహజ మార్గంలోనే వికసిస్తుంది. చివరగా చెప్పాల్సినది ఏమిటంటే విద్య ఒక బలమైన భవిష్యత్తును నిర్మించే సాధనం. అది ఒత్తిడితో కాకుండా ఆత్మవిశ్వాసంతో వికసించాలి. పిల్లల బలహీన తలను గుర్తించి బలాలుగా మార్చడం నిజమైన విద్య. కానీ ఈ ప్రస్తుత విధానం ఆ దిశగా తీసుకెళ్లడం లేదు. అందుకే ఈ సమయంలో ప్రభుత్వం, విద్యా అధికారులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు కలిసి విద్యా విధానాలపై మళ్లీ సమాలోచన చేయాలి. పిల్లలకు సంతోషం, ఉపాధ్యాయు లకు గౌరవం,

# దళిత మహిళలకు రక్షణ కరవు!

డా.కె. ఆసయ్య, ఐఎఎస్

భారతదేశంలో మహిళలకు మంచి గౌరవమైన పరిస్థితులున్నాయి. కొందరు త్యాగఫలితంగా మహిళలకు హక్కులు వసతులు కలిగాయి. అందులో ఆస్తి హక్కు, విద్యావసతులు, పురుషునితో సమానంగా ఉద్యోగం, వృత్తి, భత్యములు కూడా లభించాయి. భారతీయ మహిళలు ఇంకా కొన్ని రంగాలలో వెనుకబడే ఉన్నారు. స్విట్జర్లాండ్ లాంటి ప్రత్యక్ష ప్రజాస్వామ్య దేశాలలో ఇంకా స్త్రీలకు ఓటు హక్కు లభించలేదు. కాని ఇండియాలో మహిళలు గత 75 సంవత్సరాల నుండి ఓటు హక్కు కలిగి ఉన్నారు. అందుకు కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చెప్పవచ్చు. మహిళలు మాత్రం కులం ఉచ్చులో చిక్కుకున్నారు. ఉన్నత కులాల మహిళలకు పని చేయవలసిన అవసరం లేదు. కాని పేద మహిళలు భర్తతోపాటు భార్య కూడా పనిచేయాలి. లేకపోతే కుటుంబం అంతా పస్తులుండాల్సి వస్తుంది. అందుకే భారత్‌లో కుటుంబాలకు ముఖ్యంగా మహిళలు, పిల్లలను దృష్టిలో ఉంచుకొని అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉచిత అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టాయి. అందులో నగదు పంపిణీ, ఆహార పథకం, ఉపాధి పథకం తదితరాలుగా పేర్కొనవచ్చు.ఉచిత పథకాలు మహిళలకు కల్పించడం ద్వారా మొబిలిటీ పెరిగింది. తెలంగాణలో మొదట ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ఇప్పుడు ఢిల్లీలో మహిళలకు ఉచిత బస్సు రవాణా, వెల్‌నెస్ సెంటర్లు పెట్టారు. అదే రీతిలో మహిళలకు ఉచిత బస్సు పథకం ఆంధ్రప్రదేశ్‌లో కూడా పెట్టారు. తమిళనాడులో ఉచిత వాషింగ్ మిషన్‌ల పంపిణీ లాంటివి ఎన్నో పథకాలు అమలువుతున్నాయి. ఇందులో దళిత మహిళలకు ఉపయోగపడేవి చాలా తక్కువ. దళిత మహిళ, పురుషునితోపాటు పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకోవాలి. మరల వచ్చి ఇంటిల్లిపాదికి ఆహార అవసరాలు తీర్చాలి. దళిత మహిళలకు అయినా సరైన పోషకాహారం అందడం లేదు. వీరు త్వరగా మరణానికి గురవుతున్నారు. దళిత మహిళ ఇంటిల్లిపాది తిన్నాకే ఆఖరుకు తింటుంది. అంటే మిగిలితే తింటుంది. లేకపోతే చాలాసార్లు ఆకలితోనే నిద్రపోతుంది. దళిత మహిళ స్థితి మిగతా ఇతర కులాల మహిళల కంటే భిన్నంగా ఉంటుంది. భారత్‌లో చదువుకున్న మహిళల సంఖ్య 48శాతం నుంచి 62 శాతం కంటే తక్కువ. అందులో దళితులలో మహిళల చదువు 27 శాతం దాటలేదు. చదువుకొన్న మహిళ 5వ తరగతి లేదా 10వ తరగతి తర్వాత చదువు ముగుస్తుంది. దానితో మిగతా వారి వలే ఉద్యోగ మహిళలు దళితులలో నాలుగు శాతం కూడా ఉండరు. గ్రామాలలో దళిత మహిళలు చదివి ఉద్యోగం



చేసే వారి సంఖ్య వేళ్లమీద లెక్కించవచ్చును. మిగతా దళిత మహిళల కంటే ఎక్కువగా పీడింపబడుతుంది. ఇటు ఇంటిలోనూ, అటు పనిచేయు ప్రదేశాలలోను పీడనకు గురవుతూ జీవనం సాగించుతుంది. దళిత మహిళలు పనిచేసే చోట తగిన సదుపాయాలుండవు. పురుషునితోపాటు సమానంగా వేతనం ఇవ్వరు. కాని పనిగంటలు సమానంగా ఉంటాయి. కూలికి వెళ్లిన దళిత మహిళలు ఒక్కోసారి వేధింపులకు, లైంగిక వేధింపులకు గురవుతుంటారు. వీరు బయటకు చెప్పుకోలేరు. ఇంట్లో చెప్పుకోలేరు. వారిలో వారు కుమిలిపోతుంటారు. దళిత మహిళలకు ముఖ్యంగా గిరిజనులకు వైద్యం చాలా తక్కువగా అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్ ఉంటే మందులు ఉండవు. పేద మహిళలకే పిల్లలు ఎక్కువ. కారణం 11 సంవత్సరాలకే తల్లి అవుతారు. తమ పట్ల తమకే అవగాహన ఉండదు. పిల్లలను మంచిగా పెంచగలరా? దానితో పేదరికం, పిల్లలకు సరైన సౌకర్యాలు లభించడం లేదు. ప్రభుత్వాలు ఇచ్చే అంగన్‌వాడిలను ఉపయోగించుకోరు. అంగన్‌వాడీల మీద వారికి సరైన అవగాహన ఉండదు. ప్రభుత్వ ఆస్పత్రులు బాగుంటే కార్పొరేట్ ఆస్పత్రికి జనం వెళ్లరు. దళిత మహిళలకు ఆధునిక సదుపాయాలు ముఖ్యంగా గ్యాస్‌పొయ్యి లాంటివి కొంత మందికే అందుబాటులోకి వచ్చాయి. కొన్ని రాష్ట్రాలు తెల్లరేషన్ కార్డులున్న వారికి ఉచితంగా సిలెండర్లు యేడాదికి కేటాయిస్తున్నారు. దళితుల్లో సుదూర ప్రాంతాలలో ఉండే వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదు.వైద్యం అరుదు, బడిలో చదువు ఉండదు. అంగన్‌వాడీలు చాలా మంది దళిత మహిళలకు అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీ వెసులుబాటు కల్పించింది. ఇది అన్ని రాష్ట్రాలకు పాకింది. ఏలూరు జిల్లా డ్వాక్రా మహిళా సంఘాలు ముందున్నాయి. పేద దళిత మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా తన భాగస్వామి సహకారం లేకుండా ఏమీ చేయలేదు. అంతే కాకుండా ముఖ్యంగా దళిత మహిళలు గృహహింసతోపాటు అత్యాచారాలకు గురవుతున్నది. ఒక్కోసారి హత్యలకు కూడా గురవుతున్నారు. ఒంటరి దళిత మహిళలను, బాలికలను అపహరించి విదేశాలకు అమ్ముకోవడం జరుగుతుంది. అంతేగాక సరోగసీ పేరుతో దళిత మహిళల గర్భం అమ్ముకొని డబ్బులు పొందుతున్నారు. వీరికి రక్షణ కరవైంది. ప్రభుత్వాలు ఎన్ని మహిళా పథకాలు తెస్తున్నా వాటిని అమలు చేయడంలో ఎక్కువగా జాప్యం జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, యుపి, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో దళిత మహిళల స్థితి దయనీయంగా ఉంది. దళితులు అభివృద్ధి చెందితే ఉన్నత కులాలకు సేవలు ఎవరు చేస్తారు అనే ప్రశ్నలు సంధిస్తూ ఇంకా దళితులను మరీ ముఖ్యంగా దళిత మహిళలను అణచివేస్తారు తప్ప వారికి చేయూతనిచ్చి పైకి తీసుకురారు. ఇది నేటి దళిత మహిళల స్థితి. వారిని ఉద్ధరించేందుకు ప్రాయోజిత వర్గాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి దళితులను కాపాడాలి.

# 'సర్' గడువు పొడిగింపు

## యుపి, బెంగాల్ సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల సవరణలు షెడ్యూల్ కంటె వెనుకంజ

### - ఆ రాష్ట్రాల్లో గడువు పెంచిన ఇసి




**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించనున్నది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌తో సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణలు షెడ్యూల్ కంటే వెనుకంజలో ఉండటంతో ఆ రాష్ట్రాల్లో గడువును పొడిగించింది. ఓటర్ల జాబితా సవరణకు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రాధాన్యంగా భావిస్తుంది. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ఫేక్ ఓట్లను తొలగించడం, మరణించి వారి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను జాబితాను తొలగించి అర్హత కలిగిన (18 సంవత్సరాలకుపైబడిన) వారి పేర్లను చేర్చడం సర్ ముఖ్య ఉద్దేశం. బీహార్ ఎన్నికలకు ముందు సర్ కార్యక్రమాన్ని అమలు చేసిన ఈసీ ఆ తర్వాత దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో కార్యక్రమం కొనసాగుతున్నది. బూత్ స్థాయి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పేర్లను ధ్రువీకరిస్తున్నారు. చాలా మంది బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. దాంతో పరిమిత సమయంలో జాబితాను వెరిఫై చేయడం సవాల్‌గా మారుతున్నది. యూపీ ఎన్నికల ప్రధాన అధికారి నవదీప్ రిన్వా బుధవారం మాట్లాడుతూ సర్‌ని పూర్తి చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని రెండువారాల సమయం కోరినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 99.24 శాతం జనాభా గణన ఫారాలు డిజిటలైజ్ చేయబడ్డాయని నవంబర్ 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును ఎన్నికల సంఘం సవరించింది. ఫైనల్ లిస్ట్‌ను ఫిబ్రవరి 14కి మార్చింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు నిర్వహించే ఇంటింటి సర్వే డిసెంబర్ 11తో ముగుస్తుంది. ముసాయిదా ఓటర్ల జాబితాను 16న ప్రచురిస్తారు. ఆ తర్వాత జనవరి 15 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. తుది జాబితాను 14న ప్రచురిస్తారు. తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రత్యేక రివిజన్‌కు గడువును పొడిగించింది. ఎనిమిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలితప్రాంతాల్లో ఎన్నికల ఓటర్ల జాబితా సవరణలో చివరిరోజున కేంద్ర ఎన్నికల సంఘం తన నిర్ణయం ప్రకటించింది.

# లోక్‌సభలో ఇ-సిగరెట్లపై దుమారం



**బిజెపి- టిఎంసి సభ్యుల మధ్య మాటలయుద్ధం**
**లిఖిత పూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటా: స్పీకర్ ఓం బిర్లా**
**ఒకే దేశం... ఒకే ఎన్నిక కమిటీ గడువు పొడిగింపు**
**రాజ్యసభలో వందేమాతరంపై చర్చలో రగడ**
**ఎన్నికల సంస్కరణలపై చర్చ సోమవారానికి వాయిదా**
**అమిత్ షా ప్రసంగంపై రాహుల్‌గాంధీ మండిపాటు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** గత కొన్ని రోజులుగా తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు సభలో ఇ-సి గరెట్లు తాగుతున్నారని బిజెపి సభ్యుడు అనురాగ్ ఠాగూర్ ఆరోపించారు. ప్రశ్నోత్తరాల సమయంలో అనురాగ్ ఈ అంశాన్ని లేవనెత్తుతూ, దేశవ్యాప్తంగా ఇ-సిగరెట్లను నిషేధించారు. సభలో అనుమతించారా? అంటూ స్పీకర్‌ను అడిగారు. దీనికి అధ్యక్ష స్థానంలో ఉన్న ఓం బిర్లా సమాధానమిస్తూ, అలాంటి దేమీ లేదన్నారు. టిఎంసి సభ్యులు సభలో ఇ-సిగరెట్ తాగుతున్నారని ఠాకూర్ ఆరోపించారు. "వారు సభలో కూర్చుని ఇ-సిగరెట్ తాగు తున్నారు. మీరు దానిని తనిఖీ చేయాలి" అని బిజెపి సభ్యుడు స్పీకర్‌ను కోరారు. ఠాకూర్ వ్యాఖ్యలపై టిఎంసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు బిజెపి, అటు టిఎంసి సభ్యులు పరస్పర ఆరోపణలతో సభలో గందరగోళం నెలకొంది. స్పీకర్ జోక్యం చేసుకుని, సభ్యులందరూ సభా నియమాలు, సంప్రదించాలి. ఇ-సిగరెట్ అంశం తన దృష్టికి వస్తే చర్య తీసుకుంటానని పేర్కొ న్నారు. ఠాకూర్ తన ఆరోపణలను కొనసాగించడంతో టిఎంసి సభ్య లు ఎదురుదాడి చేశారు. మరో మారు బిజెపి- టిఎంసి సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్పించారు. స్పీకర్ మరోమారు కల్పించుకుని ఇ- సిగరెట్ తాగుతున్నారనే అంశంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని అనురాగ్ ఠాకూర్‌కు సూ చించారు. అనంతరం సభను కొనసాగించారు.

**ఒకే దేశం.. ఒకే ఎన్నిక కమిటీ గడువు పొడిగింపు:** ఒకే దేశం.. ఒకే ఎన్నిక బిల్లుల కమిటీ గడువు పొడిగించాలని పిపి చౌదరి నేతృత్వంలోని పార్లమెంట్ సంయుక్త కమిటీ (జెపిసి) ప్రతిపాదనలకు లోక్‌సభ గురువారం మూజువాణితో ఆమోదం తెలిపింది. ఇప్పటికే న్యాయ సలహా నివేదికను పార్లమెంట్‌కు అందజేసి నప్పటికీ, పూర్తి స్థాయి నివేదిక అందజేయడానికి మరికొంత సమయం కావాలన్న జెపిసి ప్రతిపాదనల మేరకు 2026 బడ్జెట్ సమావేశాల వరకు పొడిగిస్తూ లోక్‌సభ ఆమోదం తెలిపింది.

**వందేమాతరంపై రాజ్యసభలో రభస:** రాజ్యసభలో వందేమాతరం జాతీయ గీతంపై ప్రత్యేక చర్చలో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుల మధ్య రభస చోటుచేసుకుంది. వందేమాతరం గీతాన్ని కొందరు ఒత్తిడి మేరకు ఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తొలగించారని రాజ్యసభ సభా నాయకుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా తన ప్రసంగంలో ప్రస్తావించగా, కాంగ్రెస్ సభ్యుడు జైరాం రమేష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## అమిత్ షా భాషపై రాహుల్ అభ్యంతరం

ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదన్నారు. గురువారం పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ "ఓటు చోరీ అంశంపై మీడియా ముందు తాను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని ఆయన(అమిత్ షా)కు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు" అని పేర్కొన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి నేత గిరిరాజ్ సింగ్ స్పందిస్తూ.. బుధవారం లోక్‌సభలో చర్చ జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పారు. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షి ంచి మందులు ఇచ్చారని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ కొట్టి పారిపోయే సూత్రాన్ని అవలంబిస్తారని మండిపడ్డారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు రాహుల్ సభ నుంచి బయటకు వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ఇదేనా రాహుల్ ప్రజాస్వామ్యమని ఆరోపించారు.

# భారత్‌పట్ల ట్రంప్ వైఖరిపై డెమొక్రాట్ల ధ్వజం

## భారత్‌ను వదులుకున్న అధ్యక్షుడుగా చరిత్రలో ట్రంప్ నిలుస్తారని హెచ్చరిక

**వాషింగ్టన్, డిసెంబరు 11:** భారత్ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరి, టారిఫ్‌ల విధానంపై అమెరికా కాంగ్రెస్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ట్రంప్ దూకుడు కారణంగా అమెరికాకు అత్యంత కీలకమైన భాగస్వామ్య దేశాల్లో ఒకటైన భారత్‌తో సంబంధాలు దీర్ఘకాలంలో దెబ్బతినే ప్రమాదం ఉందని డెమొక్రాట్లు హెచ్చరించారు. అమెరికాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగిన కాంగ్రెస్ కమిటీ విచారణలో డెమొక్రటిక్ సభ్యురాలు సిడ్నీ కామ్లాగర్‌డోవ్ ట్రంప్ పరిపాలనపై తీవ్ర విమర్శలు చేశారు. గత బైడెన్ ప్రభుత్వం ఎంతో పటిష్ఠంగా ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను ట్రంప్ చేతిలో పెట్టిందని, దశాబ్దాలుగా ఇరు పార్టీలు నిర్మించిన బంధాన్ని ఆయన నాశనం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ట్రంప్ తన వైఖరి మార్చుకోకపోతే, భారత్‌ను కోల్పోయిన అమెరికా అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచిపోతారు. కీలక భాగస్వాములను మన ప్రత్యర్థుల వైపు నెట్టడం ద్వారా నోబెల్ శాంతి బహుమతి రాదని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం విధించిన 25 శాతం లిబరేషన్ డే టారిఫ్‌లు, ఆ తర్వాత భారత్ దిగుమతి చేసుకునే రష్యా చమురుపై మరో 25 శాతం సుంకం విధించడంతో మొత్తం టారిఫ్‌ల భారం 50 శాతానికి చేరిందని సిడ్నీ గుర్తుచేశారు. ప్రస్తుతం చైనాపై ఉన్న టారిఫ్‌ల కన్నా భారత్‌పై ఉన్న టారిఫ్‌లే ఎక్కువ. ఇది మనకు మనమే నష్టం చేసుకునే విధానమని ఆమె విమర్శించారు. వీటితో పాటు 70 శాతం మంది భారతీయులు వినియోగించుకునే హెచ్1బీ వీసాలపై 100,000 డాలర్ల ఫీజు విధించడం కూడా అమెరికాకు భారతీయులు అందిస్తున్న సేవలను అవమానించడమేనని అన్నారు. ఈ విచారణలో ఓఆర్ఎఫ్ అమెరికాకు చెందిన ధ్రువ జైశంకర్ మాట్లాడుతూ వాషింగ్టన్‌లో రాజకీయ సంకల్పం ఉంటే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి పరిష్కారం అందుబాటులోనే ఉందని తెలిపారు. చైనాను ఎదుర్కోవడం, సరఫరా గొలుసులను స్థిరీకరించడం వంటి కీలక వ్యూహాత్మక అంశాలను ఈ టారిఫ్‌ల వివాదం పక్కదారి పట్టిస్తోందని నిపుణులు హెచ్చరించారు. అమెరికాకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు అందించే ఈ భాగస్వా మ్యాన్ని వదులుకోవడం చారిత్రక తప్పిదం అవుతుంది.

# రెండు కార్లు ఢీకొని ప్రమాదం

## ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి



**ఆజంగఢ్, డిసెంబరు 11:** యూపీలోని బారాబంకి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై రెండు కార్లు ఢీకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం చెందారు. మృతుల్లో తల్లి, నలుగురు పిల్లలో ఉన్నారు. ఇదే ఘటనలో మరో ఐదుగురు గాయపడ్డారు. ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. ఆజంగఢ్‌లో విధులు నిర్వరిస్తున్న వారణాసికి చెందిన కానిస్టేబుల్ జావెద్ అష్రఫ్ భార్య, ముగ్గురు కూతుళ్లు, కొడుకు మృతి చెందారు. ఈ ఘటనలో పలువురు గాయపడగా వారిని బారాబంకి ఎస్పీ అర్పిత విజయ వర్గియా పేర్కొన్నారు. కారును జావెద్ బావమరిది నడుపుతున్నాడని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ హైవేపై కొద్దిసేపు ఆపగాఇదే సమయంలో ఆజంగఢ్ నుంచి వస్తున్న బ్రెజ్జా కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. యూపీడీఏ బృందాలు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదంలో వ్యాగనార్ కారులోని సీఎన్‌జీ సిలిండర్ పేలడంతోనే మంటలు చెలరేగి ఉంటాయని అనుమానిస్తున్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వ్యాగనర్ కారు రోడ్డుపై ఆపి సర్వీస్ రోడ్డుపై స్నాక్స్ తీసుకుంటున్నారు. ఈ సమయంలో నలుగురు కారులోనే ఉన్నారు. వేగంగా వచ్చిన కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఆ తర్వాత వెంటనే మంటలు చెలరేగాయని తెలిపారు. బ్రెజ్జా కారులో ఉన్న వారిని ఢిల్లీలోని సౌత్‌పురికి చెందిన దీపాంశుతో పాటు నలుగురు ఉండగా.. వారిని బయటకు తీశారు. పోలీసులు వచ్చే సరికి వ్యాగనర్ కారు మంటల్లో కూలిపోయింది. జిల్లా మేజిస్ట్రేట్ శశాంక్ త్రిపాఠి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అర్పిత విజయవర్గీయ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని విచారణకు ఆదేశించారు.

# కాలుష్యం కోరల్లో రాజధాని సతమతం!

## వెరీ పూర్ కేటగిరీలోనే ఇప్పటికీ కొనసాగింపు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వరుసగా మూడో రోజు గురువారం కూడా గాలి నాణ్యత పూర్ కేటగిరీలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గణాంకాల ప్రకారం, ఈ ఉదయం 7 గంటలకు నగరంలో సగటు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 285గా నమోదైంది. ఇది వెరీ పూర్ కేటగిరీ (301)కి చాలా దగ్గరగా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. నగరంలోని పదికి పైగా పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ ఇప్పటికే 300 మార్కును దాటి వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 300, అశోక్ విహార్‌లో 328, చాందినీ చౌక్‌లో 305, ఐటీఓ వద్ద 309గా కాలుష్య తీవ్రత రికార్డయింది. ఢిల్లీని ఆనుకుని ఉన్న నోయిడాలో సగటు ఏక్యూఐ 294గా ఉండగా, గ్రేటర్ నోయిడాలోని కొన్ని ప్రాంతాల్లో 331 వరకు నమోదైంది. బుధవారం నగర సగటు ఏక్యూఐ 259గా, మంగళవారం 282గా నమోదైంది. అంతకుముందు తొమ్మిది రోజుల పాటు వెరీ పూర్ జోన్‌లో ఉన్న గాలి నాణ్యత, గాలుల వేగం పెరగడంతో స్వల్పంగా మెరుగుపడింది. అయితే, ఆ ఊరట ఎక్కువ కాలం నిలవలేదు. వాయు కాలుష్యంతో పాటు నగరంలో చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం కనీస ఉష్ణోగ్రత 10 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం ఉదయం పొగమంచు ఉంటుందని, కనీస ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. రానున్న రెండు రోజుల తర్వాత ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

# అఫ్ఘాన్‌పై పాక్ వైఖరిని దుయ్యబట్టిన భారత్!



**న్యూయార్కు, డిసెంబరు 11:** ఆఫ్ఘనిస్థాన్ విషయంలో పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిపై భారత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పాక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు జరపడాన్ని, అమాయక మహిళలు, చిన్నారులు, క్రికెటర్లను పొట్టనబెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండించింది. సమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ పాకిస్థాన్ చర్యలను ట్రేడ్ అండ్ ట్రాన్సిట్ టెర్రరిజంగా అభివర్ణించారు. భూపరివేష్టిత దేశమైన ఆఫ్ఘనిస్థాన్‌కు వాణిజ్య, రవాణా మార్గాలను దురుద్దేశంతో మూసివేయడం ద్వారా పాకిస్థాన్ ఆ దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇది అత్యంత గర్హనీయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న దేశంపై ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన అన్నారు.

# భారత్‌కు పోటీగా పాక్ త్రైపాక్షిక కూటమి విస్తరణ కుట్రలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దక్షిణాసియా రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న భారత్‌కు పోటీగా పాకిస్థాన్ సరికొత్త ఎత్తుగడకు తెరలేపింది. భారత్‌ను పూర్తిగా పక్కనపెట్టి, ఈ ప్రాంతంలో ఒక కొత్త కూటమిని ఏర్పాటు చేసేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా, బంగ్లాదేశ్‌లతో ఇప్పటికే ఉన్న తమ త్రైపాక్షిక కూటమిని మరింత విస్తరించి, ఇతర దేశాలను కూడా చేర్చుకోవాలని చూస్తున్నట్లు పాక్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్‌ధర్ వెల్లడించారు. ఏళ్లుగా నిర్వీర్యంగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార మండలి (సార్క్) స్థానంలో కొత్త ప్రాంతీయ కూటమి అవసరమని ఆయన నొక్కిచెప్పారు. విభజన రాజకీయాలకు స్వస్తి పలికి, పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో భారత్ వైఖరి కారణంగానే సార్క్ బలహీనపడిందని పరోక్షంగా విమర్శించారు. ఈ ఏడాది ఆరంభంలో పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ కలిసి ఒక త్రైపాక్షిక వేదికను ఏర్పాటు చేశాయి. జూన్‌లో చైనాలోని కున్‌మింగ్‌లో తొలి సమావేశం కూడా జరిగింది. ఇప్పుడు దీనిని మరింత విస్తరించాలని పాక్ భావిస్తోంది. పాకిస్థాన్ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత్ వంటి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థను, బలమైన సైనిక శక్తిని కాదని ఏ పొరుగు దేశం కూడా పాకిస్థాన్ కూటమిలో చేరే సాహసం చేయదని వారు స్పష్టం చేస్తున్నారు. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ కంటే భారత్ ఆర్థిక వ్యవస్థ 12 రెట్లు పెద్దదని, విపత్కర సమయాల్లో పొరుగు దేశాలను ఆదుకోవడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని గుర్తుచేస్తున్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ దౌత్యం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో భారత్ నాయకత్వ పటిమను నిరూపించుకుంది.

# ట్రంప్ గోల్డ్‌కార్డ్ జారీ షురూ!




**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రతిష్ఠాత్మక గోల్డ్ కార్డ్ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ పథకం కింద 1 మిలియన్ డాలర్లు చెల్లించే వ్యక్తులకు, లేదా ఒక్కో విదేశీ ఉద్యోగికి 2 మిలియన్ డాలర్లు చెల్లించే కార్పొరేట్ సంస్థలకు అమెరికాలో చట్టబద్ధమైన నివాసం కల్పించి, పౌరసత్వానికి మార్గంసుగమం చేయనున్నారు. ఈ మేరకు దరఖాస్తుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. వైట్‌హౌస్‌లో వ్యాపార ప్రముఖుల సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించారు. 1990 నుంచి అమల్లో ఉన్న ఈబీ5 వీసా స్థానంలో ఈ కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. దీని ద్వారా వచ్చే నిధులన్నీ నేరుగా ప్రభుత్వ ఖజానాకు వెళ్తాయని, దేశ ప్రగతికి ఉపయోగిస్తామని ట్రంప్ తెలిపారు. "ఇది గ్రీన్ కార్డ్ లాంటిదే కానీ, దానికంటే చాలా ఉత్తమమైనది, శక్తిమంతమైనది" అని ఆయన తెలిపారు. ఒకవైపు కఠినమైన వలస విధానాలు అమలు చేస్తూ, భారీస్థాయిలో బహిష్కరణలు చేపడుతున్న ట్రంప్, మరోవైపు సంపన్న వలసదారుల కోసం ఈ పథకాన్ని తీసుకురావడం గమనార్హం. అమెరికాలోని ప్రముఖ యూనివర్సిటీల్లో చదివిన ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులను ఇక్కడే అట్టిపెట్టుకోవడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని ట్రంప్ అన్నారు. ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకునే వారి నేపథ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకు 15,000 డాలర్ల ఫీజు వసూలు చేస్తామని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లట్నిక్ తెలిపారు. భారత్, చైనా, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి వచ్చే అత్యుత్తమ గ్రాడ్యుయేట్లు ఈ గోల్డ్ కార్డ్ పొందవచ్చని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, యూకే, స్పెయిన్, కెనడా వంటి అనేక దేశాల్లో ఇటువంటి గోల్డెన్ వీసా పథకాలు ఇప్పటికే అమల్లో ఉండటం గమనార్హం.

# గోవాక్లబ్ నిర్వాహకులు థాయిలాండ్‌లో అరెస్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** గోవాక్లబ్‌లోప్రమాదానికి కారణమైన క్లబ్ యాజమాన్యం లూథ్రాసోదరులను థాయిలాండ్‌పోలీసులు అరెస్టుచేసారు. థాయ్ లాండ్ కు పారిపోయినట్లు గుర్తించిన భారత్ పోలీసులు అక్కడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా పుకెట్ లో దాక్కున్న లూథ్రా బ్రదర్స్ ను థాయ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి చేతికి సంకెళ్ల వేసిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. త్వరలోనే వారిని భారత్ కు పంపించనున్నట్లు థాయ్ లాండ్ పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదం తర్వాత థాయ్ లాండ్ పారిపోయిన లూథ్రా బ్రదర్స్ ఢిల్లీ హైకోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. వారి తరఫున లాయర్ దాఖలు చేసిన ఈ పిటిషన్ లో తాము ఎక్కడికీ పారిపోలేదని చెప్పారు. బిజినెస్ మీటింగ్ కోసం థాయ్ లాండ్ వచ్చామని అందులో పేర్కొన్నారు. క్లబ్ నిర్వహణలో ఎలాంటి నిబంధల ఉల్లంఘన జరగలేదని చెప్పారు. ఆ క్లబ్ నడుపుతున్న బిల్డింగ్ కు తాము యజమానులం కాదని వివరించారు. ప్రమాదం జరిగిన సమయంలో తాము క్లబ్ లో లేమని చెప్పారు. తాము ఢిల్లీలో విమానం దిగగానే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని, తమకు నాలుగు వారాల ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ ఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. గోవాలోని నైట్ క్లబ్ లో అగ్నిప్రమాదం జరిగి 25 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే క్లబ్ యజమానులు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా థాయ్ లాండ్ పారిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా క్లబ్ నడుపుతూ 25 మంది మృతికి కారణమయ్యారని పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.

# జన్యులోపంతో 200 మంది చిన్నారులకు కేన్సర్ ముప్పు

## జన్యులోపం ఉన్న వీర్యదాత నుంచి సేకరణవల్లే ఈ దారుణం

**కొపెన్‌హ్యాగెన్; డిసెంబరు 11:** ఐరోపా వ్యాప్తంగా ఓ వీర్యదాత కారణంగా సుమారు 200 మంది చిన్నారుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. క్యాన్సర్‌కు కారణమ య్యే ఓ ప్రమాదకరమైన జన్యు లోపం ఉన్న వ్యక్తి నుంచి సేకరించిన వీర్యాన్ని ఉపయోగిం చ డంతో ఈ తీవ్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వీర్యంతో గర్భం దాల్చిన వారిలో కొందరు చిన్నారులు ఇప్పటికే క్యాన్సర్ బారిన పడి మరణించినట్లు తేలడం ఆందోళన కలిగిస్తోంది. డెన్మార్క్‌కు చెందిన ఓ వ్యక్తి వీర్యంలో జన్యువులో లోపం ఉంది. ఈ లోపం వల్ల పుట్టే పిల్లలకు లీఫ్రామినీ సిండ్రోమ్ అనే అరు దైన జన్యుపరమైన వ్యాధి వస్తుంది. దీనివల్ల 60 ఏళ్లు వచ్చేసరికి క్యాన్సర్ బారిన పడే ప్రమాదం 90 శాతం వరకు ఉంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్లు, ఎముకల క్యాన్సర్ వంటివి వీరిలో ఎక్కువగా కనిపి స్తాయి. 2005లో ఓ విద్యార్థి వీర్యదానం చేయగా, అతడి నమూనాలను 17 ఏళ్ల పాటు వివిధ సంతాన సాఫల్య కేంద్రాలు ఉపయోగించాయి. ఆ సమయంలో నిర్వహించిన సాధారణ స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ జన్యు లోపాన్ని గుర్తించడం సాధ్యం కాలేదు. డెన్మార్క్‌కు చెందిన యూరోపియన్ స్పెర్మ్ బ్యాంక్ ఈ వీర్యాన్ని 14 దేశాల్లోని 67 క్లినిక్‌లకు సరఫరా చేసింది. ఈ ఏడాది వైద్య నిపుణులు ఈ అంశాన్ని గుర్తించి హెచ్చరించడంతో విషయం బయటపడింది. ప్రపంచవ్యాప్తంగా కనీసం 197 మంది చిన్నారులు ఈ దాత వీర్యంతో పుట్టి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో వీర్యదాతల స్క్రీనింగ్, దేశాల మధ్య సంతాన సాఫల్య చికిత్సలపై ఉన్న నిబంధ నలలోని లోపాలు బయటపడ్డాయి. యూకేలో ఒక దాత వీర్యాన్ని గరిష్ఠంగా 10 కుటుం బాలకు మాత్రమే ఉపయోగించాలనే నిబంధన ఉండగా, ఇతర దేశాల్లో అలాంటి కఠిన నియమాలు లేకపోవడమే ఈ దుస్థితికి కారణంగా తెలుస్తోంది. జన్యు లోపంతో ఉన్న కుటుం బాలను వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నారు.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**పంచాయతీరాజ్ విభాగం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

నిట్ నెం.27/15th Finance Grant/EEPIUVSP/2025-26, తేది: 05.12.2025

భీమునిపట్నం మండలంలో ఒక పని నిమిత్తం BT నవీకరణలకు ఆన్‌లైన్ టెండర్‌లు కోరబడుతున్నవి. అంచనా ధర: విశాఖపట్నం జిల్లాలో 15వ ఫైనాన్స్ గ్రాంట్ క్రింద రూ.20.00 లక్షలు. బిడ్ డౌన్‌లోడ్ 16.12.2025 నుండి. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ i.e., http://www.apeprocurement.gov.in వద్ద వీక్షించవచ్చును. ఫోన్ నం: 9490543902.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, PIU డివిజన్, విశాఖపట్నం.

DIPR.NO. 18349/CL/ADVT/1/1/2022-23 తేది: 11.12.2025



**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ / RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరికి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర.సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/హామీదారు | NPA తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం & తేది |
|---|---|---|---|---|
| 1. | వైజాగ్ LNVIZ0HL-02190009263 | 1. అందరూ తెలిసిన చట్టబద్ధ వారసులు గిడుతూరి సత్యవతి మరియు మరణించిన వారి యొక్క తెలియని చట్టబద్ధ వారసులు గిడుతూరి ఆంథోనీ రాజు (రుణగ్రహీత) 2. గిడుతూరి సత్యవతి (సహ-రుణగ్రహీత) | 03-డిసెంబర్-2025 | 08-12-2025 రూ.919303/- 04-డిసెంబర్-2025 నాటికి |
| | అస్తి వివరాలు/ఆస్తి యొక్క షెడ్యూల్: కచ్చితమైన చిరునామా, ఆస్తి యొక్క నాలుగు సరిహద్దులు మరియు సర్వే నంబర్ కలుపుకొని ఆస్తి వివరణ:- విశాఖపట్నం యొక్క జాయింట్ సబ్ రిజిస్ట్రార్ యొక్క కార్యాలయం మరియు గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో వార్డ్ అల్లిపురం యొక్క సర్వే నం.295చే కవర్డ్, గెడ్డా వీధి, జ్ఞానపురం వద్ద ఉన్న విద్యుత్ సర్వీస్ నం.11112 91455 052876 3 11112 91455 077482తో Tap Asst. నం.13309, ప్రస్తుత Asst. నం.1086263259, అసెస్‌మెంట్ నం.65790, ఇ.నం.34-2-81/1 కలిగిన st. 125 కొలత Ac షెడ్ భాగం రెండవ అంతస్తు మరియు 188 చ.అ. కొలత Rgc పార్ట్ ఇల్లు రెండవ అంతస్తు మరియు 450 చ.అ. కొలత ఇల్లు మొదటి అంతస్తు 450 చ.అ. కొలత ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ కలిగివున్న అందులో Ac షెడ్ మరియు Rcc బిల్డింగ్‌తో కలిపి 50 చ.గ. లేదా 41.806 చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత ఆస్తి ఇల్లు మొత్తం అదంతా. మరియు **సరిహద్దులచే: తూర్పు:** ఈ ఆస్తి యొక్క మధ్య రామకృష్ణ మధ్య జాయింట్ గోడ, **దక్షిణం:** మునిసిపల్ రోడ్, **పడమర:** ఈ ఆస్తి మరియు బూరా చిన్నారావు మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం:** గెడ్డా, **కొలతలు: తూర్పు వింగ్:** 36.00 అ. లేదా 10.97 మీ. **దక్షిణం వింగ్:** 12.50 అ. లేదా 3.81 మీ. **పడమర వింగ్:** 36.00 అ. లేదా 10.97 మీ. **ఉత్తరం వింగ్:** 12.00 అ. లేదా 3.81 మీ. | | | |
| 2. | గాజువాక LNGJW0HL-01220021377 | 1. అందరూ తెలిసిన చట్టవారసులు లంకా లక్ష్మి మరియు మరణించిన వారి యొక్క తెలియని వారసులు ప్రభాకరరావు లంకా (రుణగ్రహీత) 2. లంకా లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 03-డిసెంబర్-2025 | 08-12-2025 రూ.633872/- 04-డిసెంబర్-2025 నాటికి |
| | అస్తి వివరాలు/ఆస్తి యొక్క షెడ్యూల్: కచ్చితమైన చిరునామా, ఆస్తి యొక్క నాలుగు సరిహద్దులు మరియు సర్వే నంబర్ కలుపుకొని ఆస్తి వివరణ:- ఉప జిల్లా, విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ మరియు విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మద్దిలపాలెం గ్రామం యొక్క సర్వే నం.50/13 పార్ట్ కవర్డ్, రామాలయం ప్రక్కన, ఎర్రాజీ కాలనీ ఏరియాలో, ఇ.నం.53-18-34/1 వద్ద ఉన్న బాల్కనీ మరియు కామన్ ఏరియాలు కలిపి) 400 చ.అ. కొలత, రెండవ అంతస్తులో ఒక ఉత్తరం వైపు ఫ్లాట్‌తోసహా మొత్తం విస్తీర్ణం 100 చ.గ. యొక్క మొత్తం భూమిలో ఒక అవిభాజ్య అనిర్దేశిత వాటా 12.5 చ.గ. లేదా 10.45 చ.మీ. యొక్క విస్తీర్ణం కొలత ఆస్తి ఇల్లు మొత్తం అదంతా. మరియు **మొత్తం ఆస్తి ఈ సరిహద్దులచే: తూర్పు:** కంద్రాపు అప్పలస్వామికు చెందిన ఇల్లు, దక్షిణం: గుడ్ల సిద్ధయ్యకు చెందిన ఇల్లు, పడమర: రేసపు రమణమ్మకు చెందిన స్థలం, ఉత్తరం: మూడు అడుగుల వెడల్పు కామన్ మార్గం. షెడ్యూల్-B: నివాసిత యూనిట్ ఉత్తరం వైపున ఫ్లాట్. వాటిపైన నిర్మింపబడిన Rcc స్లాబ్ బిల్డింగ్ యొక్క రెండవ అంతస్తులోనిది. A షెడ్యూల్ స్థలం: 400 చ.అ. యొక్క ప్లింత్ ఏరియా కలిగి (కామన్ ఏరియాలు కలుపుకొని) బిల్డింగ్‌లో ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: బహిరంగ స్థలం, దక్షిణం: దక్షిణం వైపు ఫ్లాట్, పడమర: బహిరంగ స్థలం, ఉత్తరం: మెట్ల వరుస మరియు కామన్ కారిడార్. | | | |

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 12.12.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

12-12Pg6exHMNWJQE.qxd:12-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1



# అమరావతిలో కాగ్ కార్యాలయ నిర్మాణానికి అనుమతి

## - రూ.60 కోట్లతో తపాలా శాఖ ప్రాంతీయ కార్యాలయం: కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతిలో కేటాయించిన 2.05 ఎకరాల స్థలంలో కాగ్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి పరిపాలన అనుమతులు లభించాయి. ఈ విషయాన్ని డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కేఎస్ సుబ్రహ్మణియన్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. దీనిపట్ల మంత్రి పెమ్మసాని సంతోషం వ్యక్తం చేశారు. అమరావతిలో రూ.80 కోట్లతో అత్యాధునిక రీతిలో తపాలాశాఖ ప్రాంతీయ కార్యాలయం నిర్మించనున్నట్లు పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఆయన లోక్‌సభలో కొత్త పోస్టాఫీసుల నిర్మాణంపై అనంతపురం సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఈ విషయం చెప్పారు. 2021 నుంచి 2024-25 మధ్యకాలంలో రాష్ట్రంలో ఐదు కొత్త పోస్టాఫీసులు నిర్మించినట్లు తెలిపారు. ఇకకేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్‌తో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం ఇక్కడ సమావేశమయ్యారు. గుంటూరు జిల్లా నడింపాలెంలో ప్రతిపాదించిన 100 పడకల ఆస్పత్రి,సెంట్రల్ యోగా,నేచురోపతి ఇనిస్టిట్యూట్‌ను త్వరగా పూర్తి చేసే విషయంపై చర్చించారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ విధానం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్‌కు 587 పాఠశాలలు మంజూరు చేయగా,ప్రస్తుతం 499 మాత్రమే పనిచేస్తున్నాయని, కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి జయంత్‌చౌదరి తెలిపారు. రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ఆక్వా పార్క్ నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయాలన్న షరతుతో రాష్ట్ర ప్రభుత్వం 2025 ఆగస్టు 5న ఎల్ 1 బిడ్డర్‌కు అప్పగించిందని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్ తెలిపారు. రాజ్యసభలో టిడిపి సభ్యుడు బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు. 2025 మార్చి 30 కల్లా పూర్తి చేయాలన్న షరతుతో కేంద్ర ప్రభుత్వం 2022-23 లో రూ.52.85 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే భూసేకరణలో సమస్యలున్నట్లు తొలుత రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని వెల్లడించారు.

చివరకు 2024 ఆగస్టులో భూమి కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తన వాటాను సకాలంలో చెల్లించకపోవడం కూడా జాప్యానికి ఒక కారణమని వివరించారు. వీటన్నింటినీ అధిగమించి ప్రాజెక్టు నిర్మాణ భాధ్యతలను కాంట్రాక్టర్‌కు అప్పగించి 2026 ఆగస్టు 5కు పూర్తిచేయాలని షరతు పెట్టినట్లు వెల్లడించారు.



## సిఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామం

### - ప్రధాని నరేంద్రమోడీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం మంచి పరిణామమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై కూడా మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. గురువారం ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాల బీజేపీ ఎంపీలకు ప్రధాని అల్పాహార విందు ఇచ్చారు. 15 మంది ఎంపీలతో సుమారు అరగంటపాటు మాట్లాడారు. పెట్టుబడులు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్తున్నాయని, ఇది చాలా మంచి అభివృద్ధి అని మోదీ కితాబిచ్చారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు బీజేపీ కూడా దీటుగా కౌంటర్ ఇవ్వాలని మోదీ దిశానిర్దేశం చేశారు. ఈ అల్పాహార విందులో ఎంపీ పురందేశ్వరి, సీఎం. రమేష్, భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్నారు. ఇక తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచి టీమ్‌ని పెట్టుకుని సమర్థంగా ఎదుర్కోవడానికి సమస్య ఏంటని, రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరగడానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పరిణామాలపై తెలుగు ఎంపీలు యాక్టివ్‌గా ఉండాలని, పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని మోదీ సూచించారు.

## తిరుపతి సమాచారం

## భక్తుల భద్రతపై డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

### - వైకుంఠ ఏకాదశి, ద్వాదశిన పూర్తిస్థాయిలో పోలీసుల సేవలు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి ఆన్‌లైన్‌లో జారీచేసిన టోకెన్లతో తిరుమలకు వచ్చే భక్తుల భద్రత,ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్‌కెమెరాలతో నిఘా ఉంచుతున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. వైకుంఠ ఏకాదశిన ప్రముఖులతోబాటు భక్తులు కూడా తిరుమలకు రానున్నందున భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నియంత్రణ వంటి అంశాలపై గురువారం సాయంత్రం టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, ఎస్‌బి సిఐ మద్దయ్యాచారి, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, అలిపిరి సిఐ పివిఎస్ రామకిశోర్,విఎస్ఓ సురేంద్రతో కలసి అలిపిరి టోల్‌గేట్, అలిపిరి పాదాలు, శ్రీనివాసమంగాపురం, శ్రీవారిమెట్టు తదితర ప్రాంతాలు ,క్యూలైన్ ఎంట్రీ పాయింట్లు, పార్కింగ్,భక్తులు చేరుకునే ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ప్రత్యేకంగా అదనపు సిబ్బందిని నియమించి బందోబస్తు నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. టిటిడి, పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ బృందాలు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ,అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లుచేయాలని ఎస్పీ సుబ్బరాయుడు సూచించారు.




## గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అరెస్ట్

**మదనపల్లె క్రైమ్ డిసెంబర్ 11 ప్రభాతవార్త.** కురబలకోట మండలంలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, తెలిపారు. మదనపల్లి డిఎస్పి ఆఫీసులో గురువారం సాయంత్రం అరెస్ట్ చూపించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, ముదివేడు ఎస్ఐ మధురామ చంద్రుడు మీడియాకు తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలం, అంగళ్ల కేంద్రంగా గంజాయి విక్రయిస్తుండగా వెళ్లి సర్కారు తోపు వద్ద ఏడుగురిని పట్టుకుని వారి వద్ద 6కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడ్డవారిపై ఎన్ డిపిఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామన్నారు. అరెస్ట్ అయిన వారి వద్ద ఏడు మొబైల్ ఫోన్లు, సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాగా ఈ కేసు లో ఇంకా ఇద్దరు తప్పించు కున్నారని తెలిపారు. అరెస్టయిన వారిలో కరమల ఆవేశ్ అలియాస్ పండు (22), కూరగాయల సురేష్ బాబు అలియాస్ సూరి(30), చల్లా తేజ్ కుమార్ (20), కోటకొండ చిట్టి సాయి(22), సాకే చంద్రశేఖర్ అలియాస్ ఆటో చంద్ర(55), భూమి శెట్టి భార్గవ్ కుమార్ (30), కూని వెంకటరమణ(60) లు ఉన్నారు..

# ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం

## విదేశీ పారిశ్రాక వేత్తలతో సిఎం చంద్రబాబు




**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ఏర్పాటు అవుతున్న క్వాంటం వ్యాలీ ఆధునిక పరిశోధనలకు కేంద్రంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షి ౦చారు. విద్య, వైద్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ రంగాల్లో అమరావతి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం పనిచేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో గురువారం వివిధ దేశాల నుంచి బృందంగా వచ్చిన పరిశోధకులు, విద్యావేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల బృందంతో సీఎం సమావేశం అయ్యారు. వైద్యరంగంలో నూతన ఔషధాల రూపకల్పనతో పాటు మెటీరియల్ సైన్స్ పై పరిశోధనలకు గానూ గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమని పరిశోధకులు, విద్యావేత్తల బృందం ముఖ్యమంత్రికి తెలిపింది. దేశంలోనే తొలి క్వాంటం బయోమెడికల్ రీసెర్చ్ ఎకో సిస్టంగా ఏర్పాటు అవుతున్నట్టు వివరించింది. గ్లోబల్ క్వాంటం బయో ఫౌండ్రీ బృందం సభ్యులకు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి.. వైద్యారోగ్యం, ఔషధాల రూపకల్పన సహా వివిధ అంశాల్లో విస్తృతంగా పరిశోధనలు జరగాల్సి ఉందని అన్నారు. క్వాంటం పరిశోధనలతో బయోసెన్సార్ల లాంటి అప్లికేషన్లను కూడా ప్రజా ప్రయోజనాల కోసం అందుబాటులోకి తేవాల్సి ఉందని అన్నారు. అమరావతిలో త్వరలోనే క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని సీఎం వెల్లడించారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాయని వారికి వివరించారు. ఇప్పుడు క్వాంటం గురించి అంతా ఆలోచిస్తున్న సమయంలో ఆ రంగంలో పనిచేయడానికి ఔత్సాహిక కంపెనీలు ఏపీని సంప్రదిస్తున్నాయని అన్నారు.

## ఫైబర్‌నెట్ కేసులో గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్‌ను తిరస్కరించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో భాగంగా దాఖలైన ఆ నెట్ మాజీ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి ప్రొటెస్ట్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఈ కేసుపై తాజాగా విచారణ జరిపింది ఏసీబీ న్యాయస్థానం. ఇప్పటికే ఫైబర్ నెట్ కేసును సీఐడీ క్లోజ్ చేసిందని పేర్కొంటూ.. ప్రొటెస్ట్ పిటిషన్‌ను రిజెక్ట్ చేసింది.

## వైకుంఠ ఏకాదశికి 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి చేపట్టే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 23వతేదీ మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమం చేపట్టడం సంప్రదాయం. ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడుగుతారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. 23న ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి,ఉగాది ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ.

# రాష్ట్రంలో రూ.16 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి సాధిస్తాం

## - ప్రణాళిక, ఆర్థికశాఖల ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖలను మూడు విభాగాలుగా చేసి జీఎస్‌డీపీతో మ్యాపింగ్ చేశాం ఏపీ తప్ప ఏ రాష్ట్రమూ ప్రతి త్రైమాసికానికి ఇలా వృద్ధి గణాంకాలు విడుదల చేయడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఏడాది ఒకటి రెండు సార్లు విడుదల చేసినా ప్రజలకు అందుబాటులో ఉంచడం లేదు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు సాధించేందుకు ఈ నివేదికలు ఎంతో ఉపయోగపడతాయి' అని రాష్ట్ర ప్రణాళిక,ఆర్థికశాఖల ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్ అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.16.88 లక్షల కోట్ల స్థూల ఉత్పత్తిని సాధించాలనేది లక్ష్యమని తెలిపారు. తొలి 6 నెలల్లో 41%సాధించామని, మిగిలిన లక్ష్య సాధనకు రంగాల వారీగా నిర్దిష్ట వ్యూహాలు అవలంభిస్తామని చెప్పారు. రాష్ట్ర వృద్ధి రేటు ఎంతో బాగున్నా ద్రవోల్బణం వల్ల ఆ వృద్ధి మొత్తం ప్రతిఫలించడం లేదు. జాతీయ స్థాయితో పోలిస్తే 2.6% అధికంగా ఉంది.జిల్లా స్థాయిలో పరిశ్రమల శాఖలో కొత్త పారావీ ౦టర్లను ఏర్పాటు చేస్తున్నాం. వ్యవసాయంలో కూడా వినియోగం ఆధారంగా ఉత్పత్తి ఉండేలా చూస్తున్నాం. ఆర్‌టీజీఎస్‌తోనూ అనుసంధానం చేస్తున్నాం.పరిశ్రమల రంగంలో దేశం కన్నా మంచి పురోగతి సాధించాం. మధ్య చిన్న తరహా పరిశ్రమలకు కూడా ప్రోత్సాహకాలు అందించాం. అంతర్జాతీయ డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి ఉండేలా చూస్తున్నాం.గనుల విభాగాన్ని కూడా బలోపేతం చేశాం. ఆర్‌టీజీఎస్‌లో ప్రత్యేకంగా 'డిజీ వెరిఫై' అనే ఏర్పాటు చేశాం. ఏ ధృవప త్రాలైనా ఇక ఈ విభాగంలో సులభంగా,వేగంగా తనిఖీ చేయవచ్చు. అవి అసలైనవో కావో తెలుసు కోవచ్చు. ఇందుకోసం ఆర్‌టీజీఎస్ ప్రత్యేక సదుపాయం కల్పిస్తోంది.' అని ఐటీ ఆర్‌టీజీ శాఖల కార్యదర్శి కాటమనేని భాస్కర్ చెప్పారు. వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల కోసమే లబ్ధిదారులు సమర్పించే ధృవపత్రాలను విద్యార్థుల సర్టిఫికెట్లను తనిఖీ చేయాలన్నా,ఈ సదుపాయాన్ని ఉపయోగించు కుంటే ఎంతో వేగటంగా పరిశీలన పూర్తవ ౖతుందన్నారు. ఏపీపీఎస్సీ వంటి సంస్థలకు ఉద్యోగాలు ఇచ్చే క్రమంలో ధృవీకరణ పత్రాల తనిఖీకి చాలా సమయం పడుతోందని, ఇక ఆ అవసరం ఉం డదని డిజి వెరిఫై ద్వారా సులభంగా ఈ ప్రక్రి య పూర్తి చేయాలన్నారు. సదు పాయా న్నివిస్తృతంగా వినియోగించుకోవాలన్నారు.



## సిఎం చంద్రబాబు తిరుపతి పర్యటనపై పోలీసుల పరిశీలన

**తిరుపతి,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించనున్నారనే సమాచారంతో తిరుపతి జిల్లా పోలీసులు హైరానా పడుతున్నారు. సంస్కృత విద్యాపీఠం ప్రాంగణంలో జరిగే కార్యక్రమాన్నియు పురస్కరించుకుని ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను గురువారం రాత్రి తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపుఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ ,డిఎస్పీలు, సిఐలతో కలసి పరిశీలించారు. అధికారికంగా సిఎం పర్యటన ఖరారుకానప్పటికీ ముందస్తుగా ఉన్న సమాచారంతో పోలీస్ అధికారులు సంస్కృత విద్యాపీఠం ప్రతినిధులతో కలసి సమావేశమయ్యారు.కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్న భద్రత మార్గదర్శకాలు, సిబ్బంది నియామకం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయిలో వివరంగా పరిశీలించారు. విఐపి ప్రవేశాలు, వేదిక పరిసరాలు, పార్కింగ్ ప్రాంతం పాయింట్లు పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ చేయాలని ఎస్పీ ఆదేశించారు.

## తిరుమల మాడవీధులకు ఆధ్యాత్మిక నామాలు

### - భక్తాగ్రేసరుల పేర్లు పెట్టేందుకు టిటిడి నిర్ణయం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల స్వామి కొలువైన ఆలయం చుట్టూ ఉన్న మాఢవీధుల ప్రాశస్త్యంతో ఆధ్యాత్మిక నామాలు పెట్టేలా టిటిడి బోర్డు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి నాలుగు మాఢ వీధులకు నలుగురు భక్తాగ్రేసరుల పేర్లు సూచించన ున్నారు. ఈనెల 16వతేదీ జరిగే టిటిడి బోర్డు సమావేశంలో ఈ విషయంపై చర్చించి ఆమోదించనున్నారు. ఇప్పటికే తిరుమలలో అతిథిగృహాలు, విశ్రాంతి భవనాలకు పూర్తిగా భక్తిభావం కలిగేలా పేర్లు వెలిశాయి. ఈ పేర్లు అన్నీ కూడా భక్తుల్లో మరింత భక్తిభావాన్ని చాటేలా చూస్తున్నారు. నాలుగుమాఢవీధుల్లో ఒక వీధికి వెంగమాంబపేరు, మరోవీధికి అన్నమయ్యవీధిగా,మరోవీధికి అనంతాళ్వారు, చివరగా రామానుజుల పేర్లతో ఇలా నామకరణం చేయాలని భావిస్తున్నారు. మరీ 16వతేదీ ఈ విష యంపై స్పష్టత రానుంది. ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్ళున్న వీధులను పవిత్రంగా భావించి తమిళంలో "మాడాం"అని పిలిచారు. ఒకప్పుడు తిరుమల ఆలయం చుట్టూ స్వామివారు వాహనంలో ఊరేగడానికి సరియైన వీధులు లేవు. శ్రీరామానుజులు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పాటు చేయించి స్వామివారు వీధుల్లో ఊరేగేందుకు చూశారనేది పురాణాల కథనం.ఆలయం చుట్టూ నాలుగుమాఢవీధులు నాలుగు వేదాలకు ప్రతీకలు.మాఢవీధుల్లో భక్తులు,టిటిడి అధికారులు ,సిబ్బంది ఒక్కరేమిటీ అందరూ పూర్తిగా పాదరక్షలు లేకుండా కనిపిస్తారు.ఆలయానికి తూర్పుముఖంగా ఉన్నదే తూర్పుమాఢవీధి. ఇదే సన్నిధివీధి. దక్షిణమాఢవీధిలోనే తిరుమలనంబి గుడిఉంది. దీనిపక్కనే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌నుండి గుడికి చేరే వంతెన క్రిందే ఒకప్పుడు గుర్రాలపాక ఉండేదట. ఇక ఆలయానికి వెనుకవైపు ఉన్నదే పడమరమాఢవీధి. ఒకప్పుడు ఎన్నో మఠాలు,సత్రాలు ఉండేవి. ఉత్తరమాఢవీధిలో ఉత్తరాధిమఠం, తిరుమలనంబి తోళప్పు కైంకర్య నిలయం, అమోబిలమఠం శ్రీవైఖానస అర్చక నిలయం ఉన్నాయి. తాళ్ళపాక వారి ఇల్లుఉండేది.



## రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి సిఆర్డీఏ కీలక నిర్ణయం

**విజయవాడ,డిసెంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి ఏపీ సీఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రాయపూడి సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇకపై రోజూ రైతుల నుండి అర్జీలు స్వీకరించనున్నారు. పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. ఈ మేరకు సీఆర్డీఏ కమీషనర్ కన్నబాబు వివరాలు వెల్లడించారు.

# టిటిడి డైరీలు,క్యాలండర్‌లకు అనూహ్యస్పందన

## - ఆన్‌లైన్‌లోనూ బుకింగ్ సదుపాయం



**తిరుమల, డిసెం బర్11 ప్రభాత వార్తప్రతి నిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తులనుండి అనూహ్యస్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం 2026వ సంవత్సరం 12పేజీల క్యాలండర్లు 13లక్షలు, ఆరుపేజీల క్యాలండర్లు 75వేలు, పెద్దడైరీలు 3.50లక్షలు, చిన్నడైరీలు 3లక్షలు, టేబుల్‌టాప్ క్యాలండర్లు 1.50లక్షలు, శ్రీవారి పెద్దక్యాలండర్లు 2.50లక్షలు, పద్మావతిఅమ్మవారి పెద్ద క్యాలండర్లు 10వేలు, శ్రీవారుపద్మావతిఅమ్మవారు క్యాలండర్లు 3లక్షలు, టిటిడి స్థానిక ఆలయాల క్యాలండర్లు 10వేలు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచింది. తిరుమల,తిరుపతిలోని టిటిడి పుస్తకవిక్రయకేంద్రాలతోబాటు దేశంలోని పలు టిటిడి ముఖ్యప్రాంతాల్లో విక్రయాలు జరుగుతున్నాయన్నారు. భక్తులు ఆన్‌లైన్‌లో కూడా బుక్‌చేసుకునేందుకు వీలుగా "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, టిటిడిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్‌లో బుక్‌చేసుకున్న భక్తులకు తపాల శాఖద్వారా పంపబడుతుందన్నారు. టిటిడి ఇఒ పేరున డిడి తీసి కవరింగ్ లెటర్‌తో పంపినా భక్తులకు టిటిడి క్యాలండర్లు, డైరీలు తపాలశాఖద్వారా పంపబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0877-2264209 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## స్వచ్ఛతిరుమలలో అందరి భాగస్వామ్యం

### - మరిన్ని ప్రాంతాల్లో రెక్లైమ్ రీసైక్లింగ్ యంత్రాలు



**తిరుమల,డిసెంబర్11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత స్వచ్ఛతకు ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. స్వచ్ఛతిరుమలలో భాగంగా ఒక ఉద్యమంలా రెక్లైమ్ రీసైకిల్ యంత్రాల వినియోగంపై భక్తులకు విస్తృతంగా అవగాహన కల్పించి తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో మరిన్ని యంత్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులు శీతలపానీయాలు తాగిన టెట్రాప్యాక్‌లు, టిన్‌లను భక్తులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా ఈ డిపాజిట్ రీఫండ్ యంత్రాలలో వేస్తే తిరుమల పరిశుభ్రత మరింత మెరుగుపడేందుకు దోహదపడుతుందని అన్నారు. గురువారం సాయంత్రం తిరుమలలోని పద్మావతి అతిధిగృహంలో టిటిడి డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒలు సోమన్నారాయణ, వెంకటేశ్వర్లు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్,డిప్యూటీ ఇఇ శ్రీనివాస్,రేక్లైమ్ రీసైకిల్ సంస్థ ప్రతినిధులు కిరణ్, రవి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరిన్ని రీసైకిల్ యంత్రాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నాలుగునెలల క్రిందట యాత్రికుల వసతి సముదాయం(వేంకటాద్రినిలయం)పిఎసి 5లో ఏర్పాటుచేసిన రెక్లెయిమ్ డిపాజిట్ రీఫండ్ యంత్రాలకు విశేష స్పందన.

## మెడికల్ కాలేజీల పిపిపి విధానంపై వైఎస్సార్సీ పోరాటం

### - మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ చేపట్టిన ఉద్యమం తుది దశకు చేరుకుంది. ఈ ఆందోళనలో భాగంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించేందుకు ఆ పార్టీ అధినేత జగన్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీన ఆయన గవర్నర్‌తో భేటీ కానున్నారు. ముందుగా డిసెంబర్ 17న కలవాలని నిర్ణయించినప్పటికీ, షెడ్యూల్‌లో స్వల్ప మార్పుల కారణంగా ఈ భేటీ 18వ తేదీకి వాయిదా పడింది. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించగా, ఇది ప్రైవేటీకరణేనంటూ వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ఆందోళనలు నిర్వహించి "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని చేపట్టింది. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో కలిసి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను జగన్ కలుస్తారు.

## ఉద్యోగులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు

### - ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యలపై అఫీషియల్ కమిటీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో ఉద్యోగులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మరో తీపికబురు చెప్పింది. ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యలపై మరో ముందడుగు వేసింది. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన ఓ హామీని ప్రభుత్వం ఇవాళ నిలబెట్టుకుంది. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చల సందర్భంగా వారు ఉద్యోగుల ఆరోగ్య పథకంతో పాటు హెల్త్ కార్డుల విషయంలో ఎదురవుతున్న సమస్యల్ని సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఇవాళ ఉద్యోగుల హెల్త్ కార్డులపై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలతో ఇచ్చిన హామీ మేరకు అఫీషియల్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కమిటీలో సీఎస్ తో పాటు సాధారణ పరిపాలన శాఖకు చెందిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ప్రధాన కార్యదర్శి లేదా కార్యదర్శుల్లో ఒకరు, హెచ్ ఆర్ వ్యవహారాలు చూస్తున్న ఆర్థిక శాఖ కార్యదర్శి, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, ఏపీ ఎన్జీవోల అధ్యక్షుడు విద్యాసాగర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సీఈవో సభ్యులుగా ఉంటారు. అక్టోబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబుతో ఉద్యోగ సంఘాల భేటీ సందర్భంగా హెల్త్ కార్డుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ ఇవాళ ఏడుగురు సభ్యులతో దీన్ని ప్రకటించారు. సీఎస్ విజయానంద్ ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీ ఎనిమిది వారాల్లోగా హెల్త్ కార్డుల సమస్యల్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సీఈవో వీటిపై తదుపరి చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.

## మంత్రాలయంలోనూ యాత్రికులకు తిరుమల తరహా విధానాలు

### - ఐసిసిసిని సందర్శించిన పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్11ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలుజిల్లా మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి మఠంలోనూ యాత్రికులకు తిరుమలలో అవలంభిస్తున్న సాంకేతిక విధానాలు ,వసతి, అన్నదానం సదుపాయాలను అమలు చేయనున్నట్లు రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామి తెలిపారు. భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లుచేసేందుకు చూస్తామన్నారు. తిరుమలలో సుబుదేంద్ర తీర్థస్వామి వైకుంఠం 1లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సందర్శించారు. భక్తులకు మంచి చేసేవిధంగా సాంకేతికతను ఉపయోగించుకొంటుండటం.

## అభద్రతకు కారణమైన వ్యక్తి నగర బహిష్కరణ

### - రౌడీషీట్ నమోదుచేసిన పోలీసులు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** బ్రతుకుతెరువు కోసం తెలంగాణనుండి కొన్నేళ్ళ క్రిందట తిరుమలకు వచ్చిన ఓ వ్యక్తి తనకుతాను బ్లేడ్‌తో చేయికోసుకుని తీవ్రస్థాయిలో రభస చేశాడు. భక్తులు సంచరించే ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ఆభద్రతతోవ్యవహరించడంతో తిరుమల పోలీసులు రౌడీషీట్ నమోదు చేశారు. అతనిని తిరుపతినుండి నగరబహిష్కరణ చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు వెల్లడించారు. తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతకు, ప్రశాంతతకు నిదర్శనం, అలాంటిది గురువారం సాయంత్రం గోగుల శ్రీనివాస్(20)డిఎంబి రోడ్డులో తనకు తానుగా చేయికోసుకుని నానా రచ్చచేశాడు. తిరుమలలో భక్తుల పవిత్రతకు భంగం కలిగించేలా వ్యవహరించాడు. దీనిపై తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. అతనిని చికిత్సకు అశ్వినీకి తరలించారు. రౌడీషీట్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

12-12P◻g7exHMNWJQE.qxd:12-12P◻g7exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1





# సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

## - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగుతోందని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ గురువారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిరలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు డివిజన్లో 53, నందిగామ డివిజన్‌లో 46, విజయవాడ డివిజన్లో 37 రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 23,21,400 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 70,156 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని.. రైతులకు దాదాపు రూ. 146 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఎస్.ఇలక్కియ వెల్లడించారు.

# ఎస్‌పిడిసిఎల్‌లో 25మంది ఉద్యోగులపై వేటు

తిరుపతి, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: సంస్థ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 25మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలకు ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ పరిధిలోని వివిధ సర్కిళ్ళులో విధులు నిర్వహిస్తూ అవినీతి ఆరోపణలు, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, అనధికారికంగా పనులను చేపట్టడం, విధి నిర్వహణలో అలసత్వం,ఏసిబి కేసులు తదితర అంశాలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -1, డిఇఇ-ఐదుగురు, ఎఇఇలు 13మందిపై, జెఇ 1, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మ్యాన్ ఒక్కొక్కరు, ఎఎల్‌ఎం-2, ఎనర్జీ అసిస్టెంట్ ఒకరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. రెండు ఇంక్రిమెంట్లను కూడా నిలుపుదలచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కర్నూలు, కడప, నెల్లూరు సర్కిళ్ళలోని ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు.

# సమర్థ నాయకత్వంతోనే ఓట్లు

**● టిడిపి కార్యకర్తలకు సిఎం చంద్రబాబు కాఫీ కబుర్లు మార్గనిర్దేశనం ● పాత రోజుల్లో శిక్షణను గుర్తు చేసుకున్న అధినేత ● ప్రతి పోలింగ్ బూత్ బలోపేతంపై దృష్టి పెట్టాలని పిలుపు**



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు ఇచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. మన ప్రభుత్వం వాగ్దానాలతోనే సరిపెట్టుకోదు. వాటిని అమలు చేసి చూపిస్తుంద నడానికి ఈ 18నెలల కాలమే కొలమానం అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. క్రమశిక్షణ తో పనిచేసి పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో కాఫీ కబుర్లు పేరిట నిర్వహించిన వినూత్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ముఖాముఖిగా సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. వారితో కలిసి కాఫీ ఆస్వాదించారు. పార్టీలో ఇటీవల నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పాత రోజులను గుర్తు చేసు కున్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ హయాంలో తాము పడిన కష్టాలను నేతలతో పంచుకున్నారు. "నాడు చెట్ల కింద, ఎర్రటి ఎండలోనూ శిక్షణా కార్యక్రమాలు చేపట్టేవాళ్లం. ఎన్నో ఇబ్బందులున్నా పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడ్డాం. కానీ నేడు పరిస్థితులు మారాయి. ఇప్పుడు చల్లటి ఏసీ గదుల్లో శిక్షణ ఇస్తున్నాం. మారుతున్న కాలానికి, సాంకేతికతకు అనుగుణంగా నాయకులు కూడా తమ నాయకత్వ లక్షణాలను మెరుగుపరుచుకోవాలి. పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రతి కార్యకర్త తెలుసుకోవడం అత్యవసరం" అని ఆయన సూచించారు. నాయకత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ, "ఎక్కడ సమర్థవంతమైన నాయ కత్వం ఉంటుందో అక్కడ పార్టీకి ఎక్కువ ఓట్లు వస్తాయి. బలహీనమైన నియోజక వర్గానికి మంచి నేతను ఇస్తే, ఆ నియోజకవర్గాన్ని సైతం బలపరుస్తారు. అదే బలమైన నియోజకవర్గాన్ని బలహీన నేత చేతిలో పెడితే పార్టీని నిర్వీర్యం చేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి" అని చంద్ర బాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "అన్నదాత సుఖీభవ, దీపం2.0, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నాం. వీటి ద్వారా మహిళల ఓటు బ్యాంకు మెజారిటీ మనకే వచ్చేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలదే" అని అన్నారు. గత ఐదేళ్ల పాలనపై విమర్శలు చేస్తూ, "2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో విధ్వంసం జరిగి వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఇప్పుడు వాటన్నింటినీ సరిచేసి గాడిన పెడుతున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత పట్టుదలతో పనిచేశారో, ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు అంతకుమించిన స్థాయిలో పనిచేయాలి. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే ఇస్తున్నాం. కొందరు డబ్బుతోనే ఎన్నికలను గెలవగలమని భావిస్తారు, అది భ్రమ మాత్రమే. మనం చేసే మంచి పనులను ప్రజలకు నిత్యం వివరిస్తేనే నిజమైన విజయం సాధ్యమవుతుంది. పని చేయడం ఒక ఎత్తు అయితే, చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరో ఎత్తు" అని చంద్రబాబు ఉద్బోధించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో బలాబలాలు చూసుకుని, పార్టీని పటిష్టం చేయాలని నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీని నమ్ముకుని ఉన్నవారికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామన్నారు. పార్టీ ముఖ్యమని భావించిన వారెందరో పదవుల కోసం నన్ను అడగలేదు. ఏమీ ఆశించకుండానే నా వెంటనే నడిచారు. ,వారి త్యాగాలు మరచిపోలేనన్నారు.

# జిఎస్‌డిపి వృద్ధిపై ప్రభుత్వం లెక్కలన్నీ తప్పు

## - ఎక్స్‌లో మాజీ సిఎం వైఎస్ జగన్

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిపై ప్రభుత్వం విడుదల చేసిన అంచనా లెక్కలు ప్రజలను మోసం చేసేందుకేనని వైసిపి నేత జగప్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసే జీఎస్‌డీపీ అంచనా లెక్కలను వండివార్చవచ్చని, కానీ కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా) ఆడిట్ చేసే రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలను మార్చలేరని జగన్ అన్నారు. కాగ్ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగం లెక్కల ప్రకారం రాష్ట్ర ఆదాయంలో వృద్ధి చాలా తక్కువగా ఉందని, అప్పులు అపూర్వ స్థాయిలో పెరిగాయని, మూలధన వ్యయం దారుణంగా పడిపోయిందని జగన్ వివరించారు. ఆర్థిక వ్యవస్థలో వినియోగం, పెట్టుబడులు తక్కువగా ఉన్నాయని, రెవెన్యూ, ద్రవ్య లోటు ఆందోళనకర స్థాయిలో వున్నాయని పేర్కొన్నారు. విచ్చలవిడి అవినీతి కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ వాస్తవ పరిస్థితిని దాచిపెట్టి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు మూడు సూటి ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిజంగానే అభివృద్ధి చెందుతుంటే, ప్రభుత్వం ఎందుకింత ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది?, 2014-19 మధ్య మీ హయాంలో జీఎస్‌డీపీ వృద్ధి బాగుంటే, జాతీయ జీడీపీలో రాష్ట్ర వాటా 201924 మధ్య కాలంతో పోలిస్తే ఎందుకు తగ్గింది?, 201419 మధ్య మీ పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తే, తలసరి ఆదాయంలో రాష్ట్ర ర్యాంకు కనీసం ఒక్క స్థానం కూడా ఎందుకు మెరుగుపడలేదు? అని జగన్ ప్రశ్నించారు. ప్రజలందరినీ కొంతకాలం మోసం చేయొచ్చు గానీ, ఎల్లకాలం మోసం చేయలేరన్న అబ్రహం లింకన్ మాటలను చంద్రబాబుకు గుర్తు చేస్తున్నానని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ పెంపొందించేలా చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

## - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబరు 11 ప్రభాతవార్త: విద్యార్థులలో నైతికత, క్రమశిక్షణ, సమాజం పట్ల గౌరవం పెంపోదించే విధంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచానాలు ఎంతో ఉపయోగ పడతాయని, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆద్వర్యంలో స్థానిక కస్తురి భా కళా క్షేత్రంలో విలువల విద్యా సదస్సుపై ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావుచే ప్రవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మాలతోపాటు, తల్లిదండ్రులు, గురువుల పట్ల నైతిక విలువలు తెలియచేసి విద్యార్థులలో అవగాహన అవసరం అన్నారు. ప్రభుత్వ సలాహాదారునిగా ఆయన ఆలోచనలు, అనుభవాలు ఎంతో ఉపయోకరమని తెలిపారు. వారి ప్రవచనాలు జీవన మార్గ దర్శకమని, సమాజ మార్పునునకు ఉపయోగపడతాయని అన్నారు. జ్ఞానం మార్గాన్ని, విలువలు గమ్యానికి చేరుస్తాయని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యావేత్తలు విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. యస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనూ అందించడం కోసం వారిని ప్రభుత్వం సలహాదారునిగా నియమించినదని కొనియాడారు. అనంతరం చాగంటి కోటేశ్వర రావు విలువలు విద్యా సదస్సు పై సుమారుగా 45 నిముషాల పాటు పిల్లలను, ఉపాధ్యాయులను, పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రవచించించి అందరిని అలరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు పిల్లలకు అర్థమయ్యేలా వివరముగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలాకులు లింగేశ్వరరెడ్డి, విద్యాశాఖాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# ఎపి షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్ బ్రోచర్ ఆవిష్కరణ

గుంటూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ బ్రోచర్‌ను గురువారం సచివాలయంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులమీదుగా ఆవిష్కరణ జరిగినట్టు పోటీల కన్వీనర్, సినీదర్శకుడు దిలీప్ రాజా తెలియచేశారు. ప్రవేశ రుసుం లేకుండా జరుగుతున్న పోటీల్లోని విజేతలకు జనవరి 4న ప్రథమ బహుమతికి రూ.50 వేలు, ద్వితీయ రూ.30 వేలు, తృతీయ రూ.20 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు, పర్మినెంట్ షీల్డ్‌తో ఇస్తున్నట్లుగా చెప్పారు. తెనాలికి చెందిన సూపర్ స్టార్ కృష్ణ, మహానటి సావిత్రి, కొంగర జగ్గయ్యల పేరిట విజేతలకు స్మారక అవార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, రచయిత, దర్శకుడు, కెమెరామెన్, మేకప్ మెన్ తదితర వ్యక్తిగత బహుమతులను తెనాలికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు ఏవీ సుబ్బారావు, వల్లూరి వెంకట్రామయ్య చౌదరి, కన్నెగంటి నాసరయ్య, సభారంజని, కాంచనమాల, మక్కపాటి కృష్ణమోహన్ స్మారక బహుమతులు అందిస్తున్నట్లు సహాయ దర్శకుడు గాజులపల్లి రాముడు వివరించారు.

# పెద్దిరాజుకు మహానటి సావిత్రి కళా పురస్కారం



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: దేశ రక్షణలో సేవలందించిన ఎక్స్ సర్వీస్‌మెన్, సమాజ హితకర కార్యక్రమాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన సమాజ సేవి, సాహిత్య సేవలో నిరంతర ప్రస్థానం సాగిస్తూ పాఠక హృదయాలను గెలుచుకున్న సాహితీవేత్త, ప్రస్తుతం మచిలీపట్నం ఆర్‌టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న టీ పెద్దిరాజుకు ప్రతిష్టాత్మకమైన మహానటి సావిత్రి కళా పురస్కారం ప్రదానం చేశారు. మహానటి సావిత్రి 90వ జయంతి పురస్కరించుకొని రేపల్లె మండలం వడ్డీవారిపాలెం గ్రామంలోని మహానటి సావిత్రి స్వయంగా స్థాపించిన సావిత్రి గణేష్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మహానటి సావిత్రి కళాపీఠం, పాఠశాల యాజమాన్యం సంయుక్తంగా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ఇర్కన్ రైల్వేస్ (ఢిల్లీ) అడిషనల్ జీఎం మెండు చక్రపాణి చేతుల మీదుగా టీ పెద్దిరాజు ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. వేడుకలో కళాపీఠం నిర్వాహకులు బడే ప్రభాకర్, కొండవీటి ఈశ్వరరావు, డాక్టర్ రంగిశెట్టి రమేష్ బాబు, కోసూరు మాధవ్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరరావు, కోట సుబ్బారావు, అన్నం శివరామ కృష్ణ, కొట్టి కృష్ణ, వడ్డీవారిపాలెం గ్రామ సర్పంచ్ వడ్డి లక్ష్మీజీ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రారంభమైన భవానీ దీక్షల విరమణ

## జై దుర్గా నామస్మరణతో పులకించిన బెజవాడ దుర్గమ్మవారి ఆలయం

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 11 ప్రభాతవార్త: ... భవానీ దీక్షలు విరమణలు గురువారం వైభవంగా ప్రారంభమైనాయి. దీక్షధారులు భక్తిశ్రద్ధలతో ఇరుముడులను శిరస్సున ధరించి దుర్గమ్మవారి ఆలయానికి జై దుర్గా... జైజై దుర్గా నామస్మరణతో చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ఇరుముడులు భక్తితో సమర్పించుకున్నారు. దీక్షల ప్రారంభం సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూల అలంకరణ, మూలాలయం బెంగళూరు నుంచి తెప్పించిన వివిధ రకాల సుగంధ పుష్పాలతో ఆకర్షణీయంగా, ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 6:30 గంటలకు ఆలయ ప్రాధాన అర్చకులు, ఉపప్రధాన, ముఖ్య అర్చకుల బృందం, వైదిక కమిటీ సభ్యులు అగ్నికాగడ (దివిటీ)తో ప్రధాన ఆలయం నుంచి బయలుదేరి పాత మెట్ల మార్గం గుండా హోమగుండాల వద్దకు చేరుకున్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా హోమగుండాలను ఇఒ చైర్మన్, పాలకమండలితో కలిసి ప్రారంభించారు. హోమగుండాల పూజల అనంతరం, ఆలయ చైర్మన్, ఈవో, పాలకమండలి సభ్యులు ఇరుముడి పాయింట్ల వద్దకు వెళ్లి, మొదటి ఇరుముడిని సమర్పించి అధికారికంగా ప్రారంభించారు. గురుభవానీ శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భవానీలు పెద్ద ఎత్తున "జై భవానీ, జై భవానీ" అనే నినాదాలతో ఇరుముడులను సమర్పించారు. భవాని దీక్షలో తొలిరోజు గురువారం అమ్మవారి లడ్డు ప్రసాదాలు ప్రత్యేకంగా బాక్స్‌లో రూపొందించిన వాటిని కావలసినన్ని భక్తులు కొనుగోలు చేశారు.

### సౌకర్యాల పరిశీలన

చైర్మన్, ఈవో యాగశాల నుండి శివాలయం మెట్లమార్గంలో స్నాన ఘట్టాల వరకు భక్తులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, భవానీలతో మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. శ్రీ దుర్గమ్మవారి దర్శనం, ఆలయంలో పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, రుచి, ఉచిత అన్నప్రసాదం పంపిణీ, వైద్యసేవలు, వసతి ఏర్పాట్లు, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలు, తాగునీరు, వీల్‌చైర్లలో వృద్ధులు, వికలాంగులకు అందిస్తున్న సేవలు, ఇరుముడి పాయింట్లు, కేశఖండన శాలలు, ఆలయ పరిసరాలు మరియు స్నాన ఘట్టాల వద్ద పరిశుభ్రతలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. భక్తుల సంతృప్తి వ్యక్తం చేశారు.

### బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: భవాని దీక్షల విరమణ కార్యక్రమ ప్రారంభమైన నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్తు ఏర్పాట్లను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్‌లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్తు సిబ్బందికి తగు సూచనలు చేశారు. డ్రోన్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలను పర్యవేక్షి ంచారు. అనంతరం హోమగుండాలను, విరుముడి స్టాల్స్, ప్రసాదం కౌంటర్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులకు, సిబ్బందికి తగు సూచనలిస్తూ అప్రమత్తం చేశారు. నగర పోలీస్ కమీషనర్‌తోపాటు డిసిపిలు కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ డిసిపిలు షిరీన్ బేగం, జి.రామకృష్ణ, ఎసిపిలు కె.లతాకుమారి ఎన్.వి.దుర్గారావు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, పాల్గొన్నారు.




# యా అల్లా... సేవ్ కలువాయి

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 11 ప్రభాతవార్త: అన్ని విధాల రుణానుబంధంతో నెల్లూరు జిల్లాతో కలిసి ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపి ముంచకండి, మమ్మల్ని నెల్లూరులోని వుంచి బ్రతకనివ్వండి అంటు కలువాయి సేవ్ నినాదంతో రిలే నిరాహార్‌దీక్షలు పాల్గొన్న ముస్లీం మైనార్టీ నాయకులతోపాటు పలు వర్గాల నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లీం మైనార్టీ సోదరులు "యా అల్లా" సేవ్ కలువాయి అంటు అల్లాను ప్రార్ధించారు. కలువాయి బస్టాండ్ కూడలి నందు 3 వ రోజు గురువారం నిరసన కారులు పెద్దఎత్తున నినాదాలతో హోరెత్తించారు. తిరుపతి జిల్లా మాకు చాలాదూరం, జిల్లా స్థాయిలో ఏ కార్యాలయానికి వెళ్ళాలన్న కనీసం 150 కిలోమీటర్లు వెళ్ళాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా 100 సంవత్సరాలు వయస్సుపైగలిగిన సయ్యాద్ ముర్తుజా అనే వృద్ధుడు కూడా రిలేనిరాహార దీక్షలు పాల్గొని మద్దతు తెలిపారు.

సీతారామ పల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు కలువాయి సేవ్ ఉద్యమం కోసం కదలింది... కదిలింది... కలువాయి మండలం కలసి అడుగు వేస్తుంది ఈ జనసమోహం తిరుపతి వద్దంటు... నెల్లూరు ముద్దంటు..... కలిసి పోరాడదాం మన ఉనికిని కలువాయమ్మ దీవెనలు ఉంటే తప్పక విజయం మనదే... గొంతెత్తి అడగనిదే ఆ నిర్ణయాలు ఆగవు.... పలకండి, పలకండి సేవ్ కలువాయి, సేవ్ కలువాయి అనే పాటను సభ ప్రాంగణంలో విడుదల చేయగా ఈ సందర్భంగా ఉద్యమకారులు మహేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమాలలో తిరుమళ్ళపాడు, లలితానగర్, గోపవరం, దాసరి పల్లి నుండి నాయకులు ప్రజలు మద్దతు తెలిపారు.

# సేవ్ రాపూరు... నేడు కొవ్వొత్తుల ర్యాలీ

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 11 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వద్దు.. నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో సేవ్ రాపూరు అంటూ శుక్రవారం సాయంత్రం రాపూరులో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీకి రాపూరు జెఎసి పిలుపునిచ్చింది. రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలన్న ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం అన్ని వర్గాల వారితో సమావేశం నిర్వహించి రాపూరును నెల్లూరు జిల్లాలోనే ఉంచాలంటూ రిలే నిరాహార దీక్షలు చేయాలన్న అంశాన్ని చర్చించనున్నట్లు తెలిపారు.

# హస్తకళలకు మరింత ప్రోత్సాహం

**● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ● ఏపి హస్త కళాకారులకు 5 జాతీయ స్థాయి అవార్డుల రాకపై మంత్రి హర్షం ● కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతోనే అవార్డుల రాక ● 13న అవార్డు గ్రహీతలకు శ్రీకాళహస్తిలో సన్మానం**

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో హస్త కళలకు మరింత ప్రోత్సాహం అందివ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా రెండ్రోజుల కిందట ఢిల్లీలో భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి ప్రకటించిన అవార్డుల్లో ఏపీకి చెందిన అయిదుగురు హస్త కళాకారులు అవార్డులు అందుకోవడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఈ అవార్డులు ఏపీకి వరించాయన్నారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ హస్త కళల వారోత్సవాలు (డిసెంబర్ 8-14) సందర్భంగా భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ 2023, 2024కు సంవత్సరాలకు సంబంధించి అవార్డులు ప్రకటించిందన్నారు. ఏపీకి 2023 సంవత్సరానికి రెండు అవార్డులు, 2024 సంవత్సరానికి ఒక అవార్డుతో పాటు రెండు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు లభించాయన్నారు. 2023కు సంబంధించి, మహిళల విభాగంలో శ్రీ కృష్ణ చరిత తోలు బొమ్మల తయారీలో డి.శివమ్మకు శిల్ప గురు అవార్డు లభించిందన్నారు. కలంకారి హ్యాండ్ పెయింటింగ్‌లో విజయలక్ష్మి ్మకి జాతీయ హస్తకళ అవార్డు వరించిందన్నారు. 2024కు సంబంధించి ఏటికొప్పాక బొమ్మల తయారీలో గోర్సా సంతోష్‌కు జాతీయ అవార్డు, తోలు బొమ్మల తయారీలో కందాయ్ అంజన్నప్పకు, క్రాఫ్ట్ లో తోలుబొమ్మల తయారీ విభాగంలో ఖండే హరనాథ్‌కు ప్రత్యేక ప్రస్తావన అవార్డులు వరించాయన్నారు. అవార్డు గ్రహీతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారన్నారు. రాష్ట్రంలో హస్త కళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితంగానే అవార్డులు వరించాయన్నారు. కళాకారుల సంక్షేమంతో పాటు హస్తకళా రంగాన్ని కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. కళాకారులకు శిక్షణతో పాటు ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు. హస్త కళాకారులకు ఆర్థిక భరోసాతో కూడిన గౌరవ ప్రదమైన జీవనం అందించడమే లక్ష ్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. హస్త కళల రంగానికి విశేష ప్రోత్సాహమందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. అవార్డులు అందుకున్న కళాకారులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. జాతీయ అవార్డులు అందిన స్ఫూర్తితో హస్త కళలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా కృషి చేస్తామన్నారు.



### 13న అవార్డు గ్రహీతలకు సన్మానం

అవార్డు గ్రహీతలకు ఈ నెల 13న శ్రీకాళహస్తిలో సన్మానించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జాతీయ హస్త కళల వారోత్సవాల్లో భాగంగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇదే కార్యక్రమంలో వంద మంది హస్త కళాకారులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల విలువ చేసే టూల్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి సవిత వెల్లడించారు.

12-12pg10.qxd OK:12-12pg10.qxd 1/1/02 6:11 AM Page 1



ఆట

## ఐజిపిఎల్ ఇన్విటేషనల్..
# టైటిల్ సాధించిన కరణ్‌దీప్




**న్యూఢిల్లీ:** ఐజీపీఎల్ ఇన్విటేషనల్ యుఎఈ లో కరణ్‌దీప్ కొచ్చర్ చివరకు తన తొలి టైటిల్‌ను సాధించాడు. దుబాయ్‌లో తొలి సీజన్‌కు సంబంధించి గురువారం జరిగిన పదవ ఐజిపిఎల్ ఈవెంట్‌లో కొచ్చర్ తన ప్రత్యర్థులు యువ వీర్ గణపతి, పుఖ్‌రాజ్ సింగ్‌లనుఓడించాడు. ఇటీవల ఆసియా డెవలప్ మెంట్ టూర్ విజేత అయిన కొచ్చర్ వరుసగా మూడోసారి 3అండర్ 69తో మొత్తం 9అండర్ కొట్టాడు. అయితే అద్భుతమైన విజయాన్ని సాధిస్తున్న గణపతి వెనుక తొమ్మిది పాయింట్ల వద్ద పార్4 14వ హోల్‌పై ఖరీదైన ట్రిపుల్ బోగీతో ఉన్నాడు. అయితే అతను సమాన పార్ 72 స్కోర్ చేసి కొచ్చర్ కంటే ఒక షాట్ వెనుక ఉన్నాడు. అలాగే జంషెడ్‌పూర్ విజేత పుఖ్‌రాజ్ రెండవ స్థానంలో నిలిచాడు. అతను 2 అండర్ 70తో షాట్ చేశాడు. మరియు గణపతి లాగానే, 8అండర్ వద్ద మరియు విజేత కంటే ఒక అడుగు వెనుకబడి ఉన్నాడు. ఇక ఐజీపీఎల్ ముంబైలో చరిత్ర సృష్టించిన ప్రణవి ఉర్స్, నాల్గవ స్థానంలో నిలిచింది. ఆమె 54 హోల్స్‌కు 1 అండర్ 71 స్కోర్ చేసి మొత్తం 7అండర్ స్కోర్ చేసింది. ప్రణవి ఐజీపీఎల్‌లో మొదటి మహిళా విజేతగా మరియు పురుషులతో ఆడుతూ ప్రో ఈవెంట్‌ను గెలిచిన మొదటి మహిళగా నిలిచింది. గగన్‌జీత్ భుల్లార్ విజయాల పరంపర 71 రౌండ్ మరియు మొత్తం 6అండర్ తర్వాత ఐదవ స్థానంలో నిలిచింది. అతని మునుపటి రౌండ్లు 6772. భుల్లార్ గతంలో తన చివరి మూడు ఈవెంట్‌ల ప్రారంభంలో ఓడిపోయినా తదుపరి ప్రతిసారీ గెలిచాడు.

## ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్..
# ఫైనల్స్‌కు కార్ల్‌సెన్




**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్‌లో మాగ్నస్ కార్ల్‌సెన్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. అలాగే లెవాన్ అరోనియన్ మరో సెమీఫైనల్లో జర్మన్ గ్రాండ్ మాస్టర్ విన్సెంట్ కీమర్‌ను అధిగమించాడు. మాజీ ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన జావోఖిర్ సిందారోవ్‌ను ఓడించి ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్ టైటిల్ పోరుకు చేరుకున్నాడు. ఆట ప్రారంభంలో సిందరోవ్ తన ప్రత్యర్థి కార్ల్‌సెన్‌పై తీవ్రంగా ఒత్తిడి తెచ్చాడు. రెండవ రాపిడ్ గేమ్‌ను గెలిచి బ్లిట్జ్ టైబ్రేక్‌ను సైతం బలవంతం చేశాడు. ఇది ఇరువురి వ్యూహాల నడుమ తీవ్రమైన పెనుగులాటలకు దారితీసింది. నార్వేజియన్ ఆటగాడు మొదటి 5+2 గేమ్‌ను గెలిచాడు. మరియు రెండవ గేమ్‌ను డ్రాగా ముగించి తన పురోగతిని నిర్ధారించాడు. అక్కడ అతను అమెరికాకు చెందిన లెవాన్ అరోనియన్‌తో తలపడనున్నాడు. మరో సెమీఫైనల్లో, రెండు ప్రారంభ రాపిడ్ రౌండ్లలో డ్రా అయిన తర్వాత, బ్లిట్జ్ టైబ్రేక్‌లలో అరోనియన్ జర్మన్ గ్రాండ్ మాస్టర్ విన్సెంట్ కీమర్‌ను 2-0తో ఓడించాడు. ఇక దిగువ బ్రాకెట్‌లో, భారత గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి సెమీఫైనల్‌లో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ హాన్స్ నీమాన్‌ను ఓడించాడు. ఐదవ స్థానం కోసం ఎరిగైసి ఇప్పుడు అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు.

## వన్డే ర్యాంకింగ్స్‌లో
# రో.. కో.. హావా




**వరల్డ్ నం. 1, 2 బ్యాటర్లుగా రోహిత్, కోహ్లీ రికార్డు**

**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ రెండో స్థానానికి చేరుకోగా, రోహిత్ శర్మ నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజా ర్యాంకింగ్‌లో కోహ్లీ స్థానం మెరుగైంది. దక్షిణాఫ్రికాతో ఇటీవల జరిగిన ఓడీఐ సిరీస్‌లో 302 పరుగులు చేసిన కోహ్లీ రెండవ స్థానానికి ఎగబాకాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డేలలో ప్రపంచ నంబర్1 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్‌కు కూడా బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో కొన్ని స్థానాలు మెరుగయ్యాడు. కోహ్లీ దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లోని 3 మ్యాచ్‌లలో 2 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో సహా 302 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో రన్ మేషిన్ కోహ్లీ 4వ స్థానం నుండి 2వ స్థానానికి చేరుకున్నాడు. కోహ్లీ రేటింగ్ పాయింట్లు 773 కాగా, మొదటి స్థానంలో ఉన్న రోహిత్ శర్మ 781 రేటింగ్ పాయింట్లతో టాప్ లో ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ 146 పరుగులు చేశాడు. దాంతో మొదటి స్థానాన్ని నిలుపుకున్నాడు. ఇక దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్ ఆడకపోయినా రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 5వ స్థానం సురక్షితంగా ఉంది. అయితే అతనికి బాబర్ ఆజమ్‌కు మధ్య రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం ఒక్క పాయింట్ మాత్రమే కావడంతో నెక్స్ట్ సిరీస్ లో మెరుగ్గా ఆడితేనే టాప్ 5లో ఉంటాడు. టాప్10లో నాల్గవ భారత బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్, ఒక స్థానం పడి పోయి 10వ స్థానానికిచేరాడు. కేఎల్ రాహుల్‌కు 2 స్థానాలు మెరుగు పరుచుకుని 12వ స్థానానికి ఎగబా కాడు. ఇక బౌలర్లలో దక్షిణాఫ్రికాతో జరిగిన ఓడీఐ సిరీస్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ 9 వికెట్లు తీసి సిరీస్‌లో సక్సెస్ ఫుల్ బౌలర్‌గానిలిచాడు. ఈ ప్రదర్శన అతన్ని వన్డే బౌలింగ్ ర్యాంకింగ్‌లో 3వ స్థానానికి చేర్చింది. కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్ టాప్10 జాబితాలో ఉన్న ఏకైక భారత బౌలర్. మరోవైపు స్పిన్నర్ రవీంద్ర జడేజా 2 స్థానాలు కోల్పోయి 16వ స్థానానికి పడిపోయాడు. అయితే భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 29 స్థానాలు ఎగబాకి 66వ స్థానాన్ని సాధించాడు. మరో స్పిన్నర్ అక్షర్ పటేల్‌కు బౌలింగ్ ర్యాంకింగ్‌లో మరింత కిందకు వెళ్లాడు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్ ఫైనల్స్‌లో
# మనుష్-దియా ఓటమి

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటిటి) ఫైనల్స్ 2025లో భారత్ మిక్స్‌డ్ ద్వయం మనుష్ షా-దియా చిటాలే వరుసగా 10 పాయింట్లు కోల్పోయి మ్యాచ్‌ను వదులుకున్నారు. హాంకాంగ్‌లో ఫైనల్స్‌లో గురువారం జరిగిన గ్రూప్ 1 పోరులో భారత టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్-దియా వరుసగా రెండో ఓటమిని చవిచూశారు. వారు తమ సొంత ఫేవరెట్‌లు వాంగ్ చున్ టింగ్-దూ హోయ్ కెమ్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయారు. నిర్ణయాత్మక మ్యాచ్‌లో షా, చిటాలే 4-1 ఆధిక్యాన్ని పొందారు, తర్వాత వారి ప్రపంచ నంబర్ 5 ప్రత్యర్థులు వరుసగా పది పాయింట్లు గెలుచుకుని తమ విజయాన్ని సాధించారు. స్కోరు 4-1 నుండి 4-11కి చేరుకోవడంతో భారత జట్టు ఓటమిని చవిచూసింది. అంతకుముందు, ప్రపంచ 9వ ర్యాంక్ షా-చిటాలే తొలి రెండు గేమ్‌లను వరుసగా 7-11, 3-11 తేడాతో ఓడించారు. షా నుండి కొన్ని అసాధారణ బ్యాక్‌హ్యాండ్ ఆట, చిటాలే నుండి స్మార్ట్ సర్వీస్‌లతో తదుపరి రెండు గేమ్‌లను 11-4, 12-10 తేడాతో గెలిచారు. కాగా 2025 డబ్ల్యూటిటి ఫైనల్స్‌లో ఇప్పటివరకు తమ గ్రూప్1 మ్యాచ్‌లలో రెండు ఓడిపోయిన చిటాలే-షా ప్రస్తుతం నాలుగు జట్ల పట్టికలో అట్టడుగున ఉన్నారు. గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న రెండు జట్లు మాత్రమే సెమీఫైనల్‌కు చేరుకోనున్నాయి. దీంతో ఈ టోర్నీలో కొనసాగాలంటే చిటాలే-షా తదుపరి చైనాకు చెందిన లిన్ షిడాంగ్-కుయ్ మ్యాన్‌లతో జరిగే మూడవ, చివరి మ్యాచ్‌లో విధిగా గెలవాల్సి ఉంటుంది.



## స్క్వాష్ ప్రపంచ కప్..
# క్వార్టర్ ఫైనల్లోకి భారత్

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ప్రపంచ కప్-2025, క్వార్టర్ ఫైనల్లోకి భారత్ దూసుకెళ్లింది. చెన్నైలో గురువారం బ్రెజిల్‌పై 3-0 తేడాతో క్లినికల్ విజయంతో 2025 స్క్వాష్ ప్రపంచ కప్‌లో భారతదేశం తన స్థిరమైన పరుగును కొనసాగించింది. భారత్ జాతీయ ఛాంపియన్ వేలవన్ సెంథిల్‌కుమార్ పెడ్రో మొమెట్టోపై బలమైన



ప్రదర్శనతో ప్రారంభించాడు. బ్రెజిలియన్‌ను 3-0 (7-5, 7-2, 7-2)తో ఓడించాడు. ప్రపంచ 45వ ర్యాంకర్ డ్రాప్ షాట్‌ల కలయికతో భారత్‌కు బలమైన ఓపెనింగ్ ఇవ్వడానికి టెంపోను నిర్దేశించాడు. అలాగే టీనేజ్ సంచలనం అనాహత్ సింగ్ తన ప్రత్యర్థి లారా సిల్వాపై 3-0 (7-4, 7-0, 7-2) తేడాతో విజయం సాధించి ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. భారత్ అగ్రశ్రేణి మహిళ అనాహత్ ఈ టోర్నమెంట్‌లో అతి పిన్న వయస్కురాలైన స్క్వాష్ క్రీడాకారిణి. ఇక అభయ్ సింగ్ కూడా త్వరగా మ్యాచ్‌ను భారత్‌కు అనుకూలంగా మార్చాడు. ప్రపంచ 86వ ర్యాంకర్ డియెగో గొబ్బిపై 3-0 (7-3, 7-1, 7-1) తేడాతో విజయం సాధించాడు. శుక్రవారం దక్షిణాఫ్రికాతో క్వార్టర్‌ఫైనల్ పోరుకు భారత్ ప్లేయర్లు సిద్ధమయ్యారు.

# గ్లోబల్ పారిశ్రామిక పవర్‌హౌస్‌గా భారత్




## బోస్టన్, జడ్ 47 సంస్థల సంయుక్త సర్వే

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఉత్పత్తిరంగంలో భారత్ 2047 నాటికి ప్రపంచ పారిశ్రామిక పవర్‌హౌస్‌గా మారుతుందని, దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఉత్పత్తిరంగం వాటా 17శాతంనుంచి 25శాతానికి పెరుగుతుందని నివేదిక స్పష్టంచేసింది. బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్, జడ్47 సంస్థల సంయుక్త సర్వేలో ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధనం, ఫార్మారంగం వంటి ఐదు రంగాలు 2047 నాటికి జిడిపికి 25 లక్షలకోట్ల డాలర్ల వాటాను అందిస్తాయని అంచనావేసాయి. ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్స్ రంగాల్లో భారీ విస్తరణ చోటుచేసుకుంటుందని, భారత్‌లో సెమికండక్టర్ డిమాండ్ 33 బిలియన్ డాలర్లనుంచి 2030 నాటికి 117 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనావేసారు. ఆత్మనిర్భరత వ్యూహంతో ముందుకు వెళుతున్నదని తెల్పారు.

కేవలం అసెంబ్లింగ్ మాత్రమే కాకుండా డిజైనింగ్; ఇన్నొవేటింగ్; ఇంటిగ్రేటింగ్ వంటి వాటితో గ్లోబల్ విలువల బాటకు మరింత పటిష్టత తెస్తుందని బిసిజి ఎండి ఇషాంగ్ జావా వెల్లడించారు.

విద్యుత్ వాహనాల విక్రయాలు 50 వేలనుంచి 2024 నాటికి 20 లక్షలకు పెరిగాయని ప్రపంచ ఇవి స్టాక్‌లో 9శాతం వాటాతోఉన్నట్లు తేలింది. అంతే కాకుండా ఆటో విడిబాగాలపరంగా 100 బిలియన్ డాలర్ల ఎగుమతి అవకాశాలు కూడా పెరుగుతాయని బిసిజి వివరించింది. ఉత్పత్తిరంగంలో అనూహ్యంగా తన అంతర్జాతీయ స్థాయి హోదాను సుస్థిరం చేసుకుంటుందని బిసిజి భాగస్వామి నటరాజన్ శంకర్ వ్యాఖ్యానించారు. ఈవీలు, అడ్వాన్సు ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారత్ అన్నిరంగాలకంటే ముందుకు సాగుతోందన్నారు. శిలాజ ఇంధన సామర్థ్యంలో 50శాతం లక్ష్యాలు సాధించిందని, మరింతగా సాధిస్తుందన్నారు. ఆర్‌అండ్‌డి పటిష్టంచేయడం, డిజైన్ మెరుగుపరుచుకోవడం, ప్రతిభను మరింత శక్తివంతంచేయడం, బ్రెయిన్‌డ్రెయిన్‌ను సానపెట్టడం వంటివి అవసరం అవుతుం దన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనకు ఈరంగాలే భారత్ ఉత్పత్తి రంగాన్ని టాప్‌లో నిలుపుతాయని జడ్47 ఎండి సుదీప్తో సన్నిగ్రాహి తెలిపారు. అమెరికాలోని భారతీయ నిపుణులు, పిహెచ్‌డి ప్రతిభావంతులను రాబట్టుకోవాలని, నిర్దేశిత పాలసీల్లో రెవెన్యూ వృద్ధికి డీప్‌టెక్ స్టార్టప్‌లను పెంచాలని సూచించారు.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, డిసెంబరు 11:** భారతీయ స్టాక్‌మార్కెట్లు మూడురోజుల నష్టాల నుంచి రికవరీ కాగలిగాయి. అమెరికా ఫెడ్ రిజర్వు 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆప్రభావం సెన్సెక్స్ నిఫ్టీలపై చూపించింది. ట్రేడింగ్ ముగిసే నాటికి సెన్సెక్స్ 426.86 పాయింట్లు పెరిగి 84,818.13 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 140.55 పాయింట్లు పెరిగి 25,898.55 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. మేజర్ స్టాక్స్ రికవరీ బాటలో నడిచాయి. టాటాస్టీల్, ఎటర్నల్, కోటక్ మహీంద్రబ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్; మారుతిసుజుకి, ఇండియా, సన్‌ఫార్మా, టెక్ మహీంద్ర, టిఎంపివిలు సెన్సెక్స్‌లో టాప్ పనితీరుచూపించాయి. ఇవన్నీ కూడా 2.5శాతం వరకూ పెరిగాయి. అలాగే ఏసియన్ పెయింట్స్, బజాజ్‌ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ సంస్థలు కొంతమేర నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచీ 0.97శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.81శాతం పెరిగాయి. సెక్టార్ల వారీగాచూస్తే నిఫ్టీ మీడియా సూచి ఎక్కువ నష్టపోయింది. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ కూడా స్వల్పంగా తగ్గి 0.03వద్దనిలిచింది. ఇక సానుకూలంగా చూస్తే మెటల్, ఆటోరంగాలషేర్లు పటిష్టంగా ట్రేడ్ అయ్యాయి. బయ్యర్లలో ఆసక్తిని పెంచాయి. నిఫ్టీ మెటల్, నిఫ్టీ ఆటోసూచీలు 1.06శాతం, 1.11శాతం చొప్పున పెరిగాయి. ఫార్మా కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు కూడా ఒకటి శాతం చొప్పున పెరిగాయి. దేశీయ మార్కెట్లు ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్ల రేట్‌కట్‌తో పాటు అమెరికా అధికద్రవ్యోల్బణం వల్లననేని తేలింది. అమెరికా పదేళ్లబాండ్ల రాబడులు స్వల్పంగా మెరుగుపడినా భవిష్యత్తులో విదేశీ ఇన్వెస్టర్లు విత్‌డ్రాలకు సంకేతాలిచ్చాయి.

ఇక డాలరుతో రూపాయిమారకం విలువలు 39 పైసలు క్షీణించి 90.33వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదవ తేదీనాటివి 0.94శాతంపెరిగి 1.31 లక్షల పదిరూపాయలకు చేరింది. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు జనవరినెల సెటిల్‌మెంట్లు 88 సెంట్లు తగ్గి 61.33 డాలర్లకు ట్రేడ్ అయింది. గ్లోబల్ మార్కెట్లపరంగా యూరోపియన్ మార్కెట్లు కొంతమేర పెరిగాయి. స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంకు తన ఎంపిసి నిర్ణయాలను ప్రకటించింది. వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించింది. ఆసియా మార్కెట్లుమాత్రం దిగువ స్థాయిలోనే ముగిసాయి. రాత్రికి రాత్రే అమెరికా మార్కెట్లలో డౌజోన్స్ పారిశ్రా మిక సగటు 1.1శాతంగా ఉంది. ఎస్‌అండ్‌పి 500 0.7శాతంపెరిగితే నాస్‌డాక్ కాంపోజిట్ 0.3శాతం పెరిగింది. ఫెడ్‌రిజర్వు తన వడ్డీరేట్ల సమీక్షలో 25 బేసిస్‌పాయింట్లు తగ్గించి 3.75శాతంనుంచి 3.50శాతానికి తీసుకువచ్చింది. సంస్థ ఛైర్మన్ జెరోమ్‌పావెల్ మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకు చర్యలు మార్కెట్లలో నగదు లభ్యతను పెంచుతుందన్నారు. అలాగే ఫెడ్ రిజర్వు 40 బిలియన్ డాలర్ల ట్రెజరీ బిల్స్ కొనుగోలుచేయాలనినిర్ణయించింది.



## అమెరికా బాటలోనే
# మెక్సికో..
### దిగుమతులపై 50% సుంకాలు

**మెక్సికోసిటీ, డిసెంబరు 11:** భారత్‌పై అమెరికా భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ట్రంప్‌నిర్ణయంతో భారత్ అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇక ఇప్పుడు తాజాగా అమెరికా బాటలోనే మరో దేశంకూడా ఇండియాకి షాకిచ్చింది. భారత్ సహా పలు దక్షిణాసియా దేశాలపై సుంకాలు విధించేందుకు మెక్సికో సిద్ధమైంది. భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కనీసం 5శాతం నుంచి 50శాతం వరకు దిగుమతి సుంకాల్ని పెంచేబిల్లుకు మెక్సికో సెనెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు 76 మంది అనుకూలంగా, 5 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. కొత్త సుంకాలు వచ్చే ఏడాది నుంచే అమల్లోకి రానున్నాయి. దుస్తులు, లోహాలు, ఆటోమొబైల్ విడి భాగాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఉక్కు సహా అనేక ఉత్పత్తులపై వీటి ప్రభావం పడనుంది. ఈ నిర్ణయంతో దక్షిణాసియా దేశాలపై మెక్సికో వాణిజ్య యుద్ధం ప్రకటించినట్లైంది.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు రెడీ




## ఎలాన్‌మస్క్ ట్వీట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించనున్నది. ఈ మేరకు ఎలాన్ మస్క్ చేసిన ట్వీట్ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. కొద్దిరోజుల్లోనే సేవలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన సంకేతాలను పంపారు. సోషల్ మీడియా వేదికగా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా చేసిన ట్వీట్‌కు స్పందిస్తూ స్టార్‌లింక్‌తో భారత్‌కు సేవ చేసేందుకు ఎదురుచూస్తున్నాను అని స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో స్టార్‌లింక్ బృందం చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్నది.

స్టార్‌లింక్‌కు చివరి దశ అనుమతి రావాల్సి ఉన్నది. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో స్టార్‌లింక్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఇటీవల ఢిల్లీలో భేటీ అయ్యారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు శాటిలైట్ ఆధారిత కనెక్టివిటీని విస్తరించడం ప్రయత్నంలో భాగంగా చర్చలు జరిపినట్లుగా సింధియా చెప్పారు. సంప్రదాయ నెట్‌వర్క్ అందుబాటులో లేని చోట్ల శాటిలైట్ ఇంటర్నెట్ కీలకం కానుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని లారెన్ డ్రేయర్ తెలిపారు. అయితే, గ్రామీణ ప్రాంతాలకే స్టార్‌లింక్ సేవలు పరిమితమవుతాయని మస్క్ స్పష్టం చేశారు. కనెక్టివి లేని, ఖరీదైన, నమ్మకం లేని బ్రాడ్‌బ్యాండ్ ఉన్న ప్రాంతాల్లోని వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందించినట్లు పేర్కొన్నారు. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలు వెబ్‌సైట్‌లో వైరల్ అయ్యాయి. రెసిడెన్షియల్ యూజర్స్‌కు నెలకు రూ.8600, హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34 వేలు చెల్లించాల్సి ఉంటుందని ఈ ప్యాకేజీలో శాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మౌంటింగ్ స్టాండ్, పవర్ అడాప్టర్, కేబుల్స్‌తో కూడిన ప్లగ్ అండ్ ప్లే కిట్‌ను కస్టమర్లకు ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే, ఈ ధరలపై స్టార్‌లింక్ స్పందిస్తూ సాంకేతిక లోపం వల్లే అలా జరిగిందని ఆ ధరలు వాస్తవమైనవి కావని కంపెనీ స్పష్టం చేసింది. స్టార్‌లింక్ ఇండియా వెబ్‌సైట్ ఇంకా అధికారికంగా లాంచ్ చేయలేదని.. కస్టమర్ల నుంచి ఆర్డర్లు తీసుకోవడం లేదని తెలిపింది.

## అన్నిరంగాలకంటే పసిడి
# పెట్టుబడుల్లోనే 15% రిటర్నులు
### ఫండ్స్ ఇండియా విశ్లేషణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెట్టుబడుల పరంగా ఇపుడు అన్నింటికంటే బంగారం సురక్షితంగా కనిపిస్తున్నది. దీర్ఘకాలిక రిటర్నుల్లో కూడా బంగారం రిటర్నులు భారీగా ఉంటున్నాయి. వార్షిక సమిష్టిరిటర్నులు 15శాతంగా ఉంటున్నట్లు నిపుణుల అంచనా. రానున్న 20యేళ్లపాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉంది. భారతీయ ఈక్విటీ మార్కెట్లలో అయితే 13.5శాతం, నిఫ్టీ 50 సూచీలోనూ ఇదే తీరు ఉంటే రూపాయి విలువల్లో పసిడి రిటర్నుటలు సాలీనా 15శాతంవరకూ ఉంటాయని ఫండ్స్ ఇండియా నివేదిక స్పష్టంచేసింది. ఇక రియల్‌ఎస్టేట్ 7.8శాతం రిటర్నులు ఇస్తే డెట్‌రంగం 7.6శాతం రిటర్నులు ఇస్తుందని, భారత ఈక్విటీలు 20 ఏళ్లకాలానికి రిటర్నులు 14.8శాతంగాను ఉంటాయని అంచనావేసింది. స్వల్పకాలానికిగాను ఐదేళ్ల కాలపరిమితితో పసిడి పనితీరుపటిష్టంగా ఉంది. ఐదేళ్లకాలానికిగాను సమిష్టి వార్షిక వృద్ధిపరంగా 23.2శాతంగాఉంటుంది. అదే భారతీయ ఈక్విటీలు 16.5 శాతం, అమెరికా ఈక్విటీలు 19.6శాతం మాత్రమే రిటర్నులు ఇస్తాయని తేలింది. ఇక మిడ్ స్మాల్‌క్యాప్ స్టాక్స్ 20 ఏళ్లకాలానికిగాను నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 సూచీ 16.5 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ250 సూచీ 14.3శాతం మాత్రమే రిటర్నులు రాబట్ట గలవని అంచనావేసింది. మిడ్, స్మాల్‌క్యాప్‌స్టాక్స్ ఎక్కువ అనిశ్చితిని పెంచుతుందని తేలింది. 22 ఏళ్లకాలానికి దీర్ఘ ప్రణాళికప్రకారంచూస్తే 19.6శాతం మాత్రమే రిటర్ను లుంటాయని అంచనావేసింది. ఇక డెట్‌మార్కెట్లు మాత్రం దీర్ఘకాలిక రిటర్నుల పరంగా 7నుంచి 8శాతం వరకూ ఉంటాయని ఫండ్స్ ఇండియా విశ్లేషించింది. విధాన నిర్ణయాలకు తోడు వినియోగం పునరుద్ధరణ జరిగితే భారత ఈక్విటీ మార్కెట్లలో రెండంకెల వృద్ధిని సాధించగలమని హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి అంచనావేసింది.




# నెలవారీగా తగ్గుతున్న 'సిప్' ఫండ్స్

**ముంబయి, డిసెంబరు 11:** పెట్టుబడులపరంగా సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) పెట్టుబడులు నవంబరునెలలో రూ.29,445కోట్లుగా ఉన్నట్లు తేలింది. అంతకుముందు అక్టోబరునెలలో 29,529 కోట్లుతో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. మ్యూచవల్‌ఫండ్ అసోసియేషన్ ఇండియా ఆంఫీ గురువారం గణాంకాలను విడుదలచేసింది. స్వల్ప తగ్గుదలతోపాటు మొత్తంగా ఇన్వెస్టర్లు మాత్రం నవంబరులో భారీ సంఖ్యలోనే పెట్టుబడులకు ముందుకువచ్చారు. నికర ఈక్విటీ పెట్టుబడులు 29,894 కోట్లుగా ఉన్నాయి. మొత్తం నిర్వహణ ఆస్తులు ఆంఫీ పరంగాచూస్తే రూ.80.80 లక్షలకోట్లుగా ఉన్నాయి. అంతకుముందు నెలలో రూ.79.87 లక్షలకోట్ల నుంచి గణనీయంగా వృద్ధినినమోదుచేసింది. లార్జ్‌క్యాప్ ఫండ్స్ రూ.1640 కోట్లు పెట్టుబడులు ఆకర్షిస్తే మిడ్‌క్యాప్‌ఫండ్స్‌లో 4487 కోట్లవరకూ పెట్టుబడులు వచ్చాయి. ఇక స్మాల్‌క్యాప్‌ఫండ్స్‌పరంగా 4407 కోట్లు పెట్టుబడులు నవంబరులో ఉన్నట్లు తేలింది. ఇక గోల్డ్ ఇటిఎఫ్‌లపరంగా కొంతమేర క్షీణత కనిపించింది. రూ.7743 కోట్లనుంచి 3742కోట్లకు తగ్గాయి. ఇక ఇతర ఇటిఎఫ్‌లు స్వల్పంగాపెరిగాయి. 6182 కోట్లనుంచి రూ.9721 కోట్లవరకూ ఉన్నట్లు ఆంఫీ వెల్లడించింది. ఎంపికచేసిన ప్రనత్యేక విభాగాల్లో ఫండ్స్ 1865 కోట్లకు పెట్టుబడులుపెరిగాయి. ఇక ఫండ్స్ విత్‌డ్రాలపరంగా నవంబరులో రూ.14,050 కోట్లుగా ఉన్నాయి. అదే అక్టోబరులో రూ.89.375 కోట్లతోపోలిస్తే మెరుగుపడినట్లు తెలుస్తోంది. డివిడెండ్లు ఇచ్చే ఫండ్స్ కూడా ఎక్కువ విత్‌డ్రా అయ్యాయి. రూ.179 కోట్లనుంచి రూ.278 కోట్లకు పెరిగినట్లు ఆంఫీ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# విశాఖకు నేడు సీఎం చంద్రబాబు

**కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపన -విశాఖ ఎకనామిక్ రీజియన్ సమావేశానికి హాజరు కానున్న సీఎం**

విశాఖపట్నం, డిసెంబరు 11, ప్రభాతవార్త:

విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పర్యటించనున్నారు. విశాఖలోని కాపులుప్పాడ సమీపంలోని ఐటీ హిల్స్ వద్ద అంతర్జాతీయ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ కంపెనీ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన, కార్యకలాపాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. శుక్రవారం ఉదయం ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి ఐటీ జోన్ కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సొల్యూషన్స్ సంస్థ కార్యకలాపాలను సీఎం లాంఛనంగా

### మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా..

# సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌కు నేడు శంకుస్థాపన

**రూ.1,500 కోట్ల పెట్టుబడి, 25వేల మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు**

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

దేశంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్, కన్సల్టింగ్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో విశాఖ మధురవాడలోని హిల్-4లో నూతనంగా నిర్మించనున్న సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ వేడుకకు పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు హాజరుకానున్నారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పరోక్షంగా 40వేల నుంచి 50వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖపట్నం టెక్నాలజీ, ఇన్నోవేషన్ గ్లోబల్ ఎంటర్ ప్రైజ్ సెంటర్‌గా రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో సత్వా గ్రూప్ పెట్టుబడులు మరింత బలాన్ని చేకూర్చనున్నాయి. రూ.1,500 కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకుంటున్న సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్‌లో గ్లోబల్ ప్రమాణాల గ్రేడ్-ఎ కార్యాలయాలు, ప్రీమియం నివాసాలు, ఇంటిగ్రేటెడ్ రిటైల్, హాస్పిటాలిటీ సౌకర్యాలు, స్మార్ట్ మొబిలిటీ, పునరుత్పత్తి శక్తి సమీకరణ, పట్టణ జీవన విధానానికి అనుగుణంగా ఈఎస్‌జి ఆధారిత మౌలిక వసతులు కల్పించనున్నారు. సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్ ఏపీ తీర ప్రాంతంలోని అతిపెద్ద భవిష్యత్ ఉపాధి కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. 1986లో సత్వా గ్రూప్ ను నెలకొల్పారు. దేశ ఆధునిక రియల్ ఎస్టేట్, టెక్నాలజీ మౌలిక సదుపాయాల రూపకల్పనలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్ ముంబై నగరాల్లో ఇప్పటి వరకు 78 మిలియన్ చదరపు అడుగుల నిర్మాణాలను పూర్తి చేసింది. మరో 71 మిలియన్ చదరపు అడుగుల నిర్మాణాలు అభివృద్ధి దశలో ఉన్నాయి. విశాఖలో మొదటి మూడేళ్లలో ఒక మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను 10వ పేజీలో

# విశాఖలో మరో 7 ఐటీ సంస్థలకు నేడు శంకుస్థాపన

**ఐటీ సంస్థలకు శంకుస్థాపన, శిలా ఫలకాలను ఆవిష్కరించనున్న మంత్రి లోకేష్**



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థ కాగ్నిజెంట్, రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్‌తో పాటు విశాఖపట్నంలో మరో 7 ఐటీ సంస్థల క్యాంపస్‌ల నిర్మాణాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు భూమిపూజతో పాటు భూమిపూజ శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. విశాఖ మధురవాడలో టెక్ తమ్మిన (శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్), నాన్ రెల్ టెక్నాలజీస్, ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థలు, కాపులుప్పాడలో ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు శంకుస్థాపనతో పాటు శిలాఫలకాలను ఆవిష్కరించనున్నారు. టెక్ తమ్మిన (శ్రీ తమ్మిన సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్) విశాఖ మధురవాడలోని ఎస్పీఎల్-4, హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న టెక్ తమ్మిన సంస్థ రూ.62 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 500 మందిగి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం అమెరికాలో ఉంది. నెదర్లాండ్స్, దుబాయ్, ఇండియాలో తన సేవలను అందిస్తోంది.

**నాన్ రెల్ టెక్నాలజీస్**

విశాఖ నాన్ ఐటీ సెజ్, 10వ పేజీలో

# జనసేనను బలపరిస్తే దేశాన్ని బలపరచినట్లే..

**జనసేన క్రియాశీలక సభ్యత్వంతో గౌరవం, గుర్తింపు, నాయకత్వంతో పాటు భరోసా కూడా..: జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు**





10లో

# రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్‌గా విశాఖ

**కాగ్నిజెంట్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన భీమిలి ఎమ్మెల్యే గంటా**



విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

ఐటీ గమ్యస్థానమైన విశాఖ రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ కానుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కాపులుప్పాడలో ఏర్పాటు కానున్న కాగ్నిజెంట్ కంపెనీ శంకుస్థాపన ఏర్పాట్లను సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ లకు ధీటుగా విశాఖను అంతర్జాతీయ ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు శుక్రవారం కాగ్నిజెంట్ భవన శంకుస్థాపన చేస్తారని.. సత్వా, టెక్ తమ్మిన, ఇమేజనేటివ్, ఫ్లూయంట్ గ్రిడ్ కంపెనీలకు లోకేష్ భూమి పూజ చేస్తారని తెలిపారు. గత నెలలో రహేజా, వరల్డ్ ట్రేడ్ సెంటర్ తదితర 5 కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ గేమ్ చేంజర్ కాగా.. మార్చిలో భూమి పూజ చేయనున్న గూగుల్ డేటా సెంటర్ విశాఖకు ఐటీ గేమ్ చేంజర్ కానుందని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కావడం.. గూగుల్ సి.ఈ.ఓ. సుందర్ పిచ్చయ్ సొంత రాష్ట్రం తమిళనాడులో.. ఐటీ హెడ్ క్వార్టర్స్ గా భావించే కర్ణాటకలో.. రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందన్నారు. రెండు రోజుల విశాఖ సమ్మిట్ లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకు వచ్చామన్నారు. గత వైసీపీ హయంలో ఆంధ్రా అంటే భయపడిన పారిశ్రామికవేత్తలు గుజరాత్, మహారాష్ట్ర, బెంగళూరు, తెలంగాణ తదితర రాష్ట్రాలకు తరలి వెళ్లారని.. చంద్రబాబు సమర్ధమైన నాయకత్వంతో దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర, అమరావతి, రాయలసీమ ప్రాంతాలను సమతూకంలో అభివృద్ధి చేయడానికి ముగ్గురు సీనియర్ ఐ.ఎ.ఎస్.లను నియమించామని చెప్పారు. ఏ- 1 గ్రాండ్ లో సీఎం శుక్రవారం సమీక్షించే విశాఖ రీజియన్ ఎకనామిక్ జోన్ సమావేశ ఏర్పాట్లను కూడా గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పి.వి. నరసింహం, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గుర్నాథ్, బి.ఆర్.కె.రాజు, చెట్టిపల్లి సన్యాసిరావు, బోయి రమాదేవి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్‌తోనే అభివృద్ధి

**ఇన్‌ఫ్రా పెంచేందుకు వీఎంఆర్డీఏ, జీవీఎంసీ వద్ద తగిన నిధులు లేవు : పారిశ్రామిక వేత్త ఓ.నరేష్‌కుమార్**



విశాఖపట్నం, డిసెంబర్11 ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్ విశాఖపై మరెంత దృష్టిసారిస్తేనే అభివృద్ధి చెందుతుందని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఓ.నరేష్‌కుమార్ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఎన్‌టీపీసీ,గూగుల్, టీసీఎస్ తోపాటు మరికొన్ని కంపెనీలు అన్ని తమఅభివృద్ధి అన్ని ప్రైవేట్ వైపు జరిగిపోతున్నాయని చెప్పారు. ప్రభుత్వ ఇన్‌ఫ్రా వీటితో పాటు పోటీపడవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలు, బస్సుడిపోస్, బస్‌స్టేషన్, రిజర్వేయర్ తదితర ఇఫ్రా పై చర్యలు లేకుండాపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వీటికోసం ప్లానింగ్ చేస్తున్నారు గాని ఆచరనలోకి రావడంలో ఎందుకో ఆలస్యం జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ విజన్‌తో ఇప్పటికే సుమారు 20లక్షల కోట్లులలో సుమారు 8లక్షల కోట్లు వరకూ తీసుకువచ్చారని తెలిపారు. గత 10వ పేజీలో

# పోస్కో చట్టంపై గీతం ఎన్ఎస్ఎస్ అవగాహన కార్యక్రమం



10లో

# పోర్ట్ స్టేడియంలో ఘనంగా రోటరీ క్రీడోత్సవం.. బహుమతి ప్రదానం



విశాఖపట్నం డిసెంబర్ 11 ప్రభాతవార్త

రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ మెట్రో, కైట్స్ జూనియర్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల దినోత్సవ పోటీల బహుమతి ప్రదాన కార్యక్రమం గురువారం పోర్ట్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణు కుమార్ రాజ్ హాజరై 10వ పేజీలో

# కైలాసగిరిపై మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు!





10లో

**వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో పీపీపీ ప్రాతిపదికన ఏర్పాటు -1.99 ఎకరాల్లో రూ.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం -ప్రధాన ఆకర్షణగా మారనున్న 'ఎకో హైట్స్ కాటేజీలు, 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్- డైన్ రెస్టారెంట్, బే వ్యూ కేఫ్‌ల అభివృద్ధి' ప్రాజెక్టు**

### 'గ్రేటర్'లో 8.35 కి.మీ. రహదారుల అభివృద్ధికి

# పురపాలక శాఖ ఆమోదం

**యాన్యుటీ మోడల్ రోడ్ల అభివృద్ధికి రెండవ జోన్‌లో కార్యాచరణను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్**



10లో



# రెండో విడత చందన దీక్షలు ప్రారంభం

గోపాలపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి రెండువ విడత చందన దీక్ష వైభవంగా ప్రారం భమయ్యాయి. వందలాది మంది భక్తులుకు చం దన మాలాధారణ చేశారు.? దీక్షా స్వాములకు చందన దీక్షా మాలలను దేవస్థానం ఈవో ఎన్. సుజాత ఆదేశాల మేరకు. ఆలయ స్థానాచార్యుల పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసా చార్యులు, సీతారామాచార్యులు ఆధ్వర్యంలో, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారా ధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి స్థానాచార్యులు డా.టిపి, రాజగోపాల్ సహాయ కార్య నిర్వహణాధికారి కె తిరు మలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కంచిమూర్తి, ప్రధానార్చకులు, 10వ పేజీలో





## 26న రంగనాడు బహిరంగ సభ

విశాఖపట్నం, డిసెంబర్ 10 (ప్రభాతవార్త)

రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఆర్కే బీచ్ వద్ద రంగనాడు బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ తెలిపారు. హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. గత కొన్ని ఏళ్లుగా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రంగనాడు సభను ఏ రాజకీయ పార్టీకి, కుల, మతాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వంగవీటి మోహన్ రంగ మృతి చెంది ఏళ్లు గడిచిన ఆయన అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల తో పాటు దేశ విదేశాల్లో ఉండి కూడా వస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సుధాకర్ నాయుడు, గుడివాడ ప్రభాకర్, శ్రీనివాసరావు, కె.వి పివిస్ భాస్కర్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వరుని దర్శించుకున్న అవంతి

విశాఖపట్నం, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)



మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. గత కొద్దిరోజులుగా అయ్యప్ప దీక్షలో ఉన్నాయన దీక్ష అనంతరం ఆలయాల దర్శనాలు చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## 28న కళింగ ఆత్మీయ కలయిక

విశాఖపట్నం, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)

రాష్ట్ర కళింగ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఆది వారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చౌదరి సత్య నారాయణ తోటలో కళింగ ఆత్మీయ కలయిక (వనభోజనం) నిర్వహించబడు తుంది. ఈ సందర్భాన్ని కళింగుల్లోకి తీసుకెళ్ళే విధంగా పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం కె.వి. రమణ ఆధ్వర్యంలో ఈరోజు మాధవధారలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ ఆత్మీయులు కలయిక ద్వారా మన సంస్కృతి మన తర్వాత తరాలకు తెలియజేసేందుకు, మన ఐక్యతకు ఉపయోగపడుతుందని అన్నారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ సనపల వరప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సభను విజయవంతం చేయడం ద్వారా కళింగుల ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని, ఇది రాజకీయాలకు అతీతమైన కలయిక అని అన్నారు. జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు కంచరాన సూర్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజా, ప్రముఖ న్యాయవాది సనపల నరసింహ స్వామి, యస్. దిలీప్,శ్రీమతి పప్పల సునీత, దవళ కుమారి, సీపాన రాము, సనపల రామకృష్ణ, కూన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించిన గంటా

ఆనందపురం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):



ఆనందపురంలో రూ.38.52 లక్షలతో ఖర్చుతో నిర్మించిన పశు వైద్యశాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను సీఎస్ఆర్ ద్వారా సమకూర్చిన దివీస్ ల్యాబ్స్ యాజమాన్యాన్ని గంటా అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో పశువులను కూడా కుటుంబంలో ఒక భాగంగా చూస్తారన్నారు. ఆస్పత్రిలో సౌకర్యాలను పరిశీలించారు. ఆవులు, గేదెల పెంపకం ద్వారా లభించే వచ్చే ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగరానికి వెళ్లి నేరుగా పాలు అందిస్తే ఎక్కువ డబ్బు వస్తుందని.. డెయిరీలకు ఇవ్వడం వల్ల పాలలో ఫ్యాట్ ను ఆధారం చేసుకుని ధర నిర్ధారిస్తారని పాడి రైతులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. కార్యక్రమంలో దివీస్ జీఎం కోటేశ్వరరావు, డీజీఎం సుధాకర్, మేనేజర్ సురేష్, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, ఎం.పి.డి.ఓ. జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, కర్రి శ్రీనివాసరావు, పాండ్రంగి అప్పలరాజు, బమ్మిడి ఉమాదేవి, కాకర రమణ, మహంతి శివాజీ, గండ్రెడ్డి సోమినాయుడు, రౌతు నాగరాజు, లొడగల వెంకట రమణ, డాక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

## పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించిన యుటిఎఫ్..

పద్మనాభం,డిసెంబరు 11, ప్రభాతవార్త



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబందించి స్టడీ మెటీరియల్ ను గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎంవివిఎస్ రెడ్డి ఆవిష్కరించారు. పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించిడానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో రూపొందించి నట్లు రెడ్డి అన్నారు. వీటిని త్వరలో పలు పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. చిన్నారావు, సన్యాసరావు,వెంకటేశ్వరరావు, బాస్కరరావు, రమణ, ఝాన్సీ, ప్రభావతి పాల్గొన్నారు.

## 21 మంది యాచకులను రెస్క్యూ చేసి షెల్టర్‌కి తరలించిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో యాచకులకు ఆశ్రయం కల్పించే మిషన్ జ్యోతిర్గమయ కార్యక్రమంలో భాగంగా ఏయూటిడి, పోలీసుల రెస్క్యూ టీం సంయుక్తంగా ఇద్దరు మహిళలతో పాటు మొత్తం 21 మందిని రెస్క్యూ చేశారు. వారిలో మొదట భీంనగర్ షెల్టరుకు కృష్ణ (20), బాబు (45), అనురాగ కపూర్ (30), సంజయ్ (60), బషీర్ (50) ముంబై, సుశాంత్ (36) బంగ్లాదేశ్, మంగులు (40), రాము (45), సైలేష్ (30), లక్ష్మణరావు (50). అలాగే టి.యస్.ఆర్ కాంప్లెక్స్ షెల్టరుకు తరలించిన వారిలో 9 మంది మానసిక రోగులు కూడా ఉన్నారు.ఇంకా రెస్క్యూ చేసిన వారిలో ఇద్దరు మహిళలు అల్లు నారాయణమ్మ (70), అంకిత (60), లు ఉన్నారు. వీరందరికీ అన్ని సదుపాయాలతో ఆశ్రయం కల్పించారు. ఈ రెస్క్యూలో కంట్రోల్ రూం ఎస్.ఐ ప్రసాద్, హెచ్.సి శ్రీనివాస్, కానిస్టేబుల్ ప్రతాప్ మరియు ఏయూటిడి నుంచి భాస్కరరావు, రాజేష్ పాల్గొన్నారు.



## డిజైర్ సొసైటీకి ఆర్థిక సహాయం

గాజువాక ,డిసెంబర్ 11,ప్రభాతవార్త

పాతకర్నవానిపాలెంకి చెందిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు కుమారుడు చిరు జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. శ్రీనగర్‌లో ఉన్న డిజైర్ సొసైటీ పిల్లల మధ్య కేక్ కట్ చేసి చిరుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాత్రి భోజనంకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జ్యోతి, సాహితి, డిజైర్ సొసైటీ ప్రతినిధి లక్ష్మణ, నాయకులు గూటూరు శంకరరావు,నాగేశ్వరరావు,ఈగలపాటి యువశ్రీ,ఒమ్మి రంగనాయకులు, చేబ్రోలు అశోక్,బొత్స జగదీష్, మనోహర్,రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందాల లావణ్యను పరామర్శించిన పత్నిరావు

గాజువాక,డిసెంబర్ 11,ప్రభాతవార్త



మింది గ్రామంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ నేతృత్వంలో మంగళవారం జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో గాయపడిన 58వ వార్డు కార్పొరేటర్ గులిగిందాల లావణ్య తో పాటు ఆయన తండ్రి కృష్ణని బుధవారం షీలా నగర్ కిమ్స్ ఆసుపత్రిలో 60 వార్డుకు చెందిన శ్రీ గౌరీ సేవా సంఘం మాజీ అధ్యక్షులు సరగడం పత్ని రావు పరామర్శించి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాఖపట్నం, డిసెంబర్ 11,ప్రభాతవార్త



ఇటీవలే జరిగిన వన సమరాధనా, జనరల్ బాడీ మీటింగులో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వాకర్స్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఎన్ని ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వీరిలో అధ్యక్షులు ఎస్. ప్రసాదరావు, ఉపాధ్య క్షులు: డి.పి.దొరా, కార్యదర్శి: జి.పి.ఆర్. విట్టల్, జాయింట్ కార్యదర్శి: బి.దుర్గాప్రసాద్, కోశాధికారి: ఆర్.కృష్ణారావు, ఈ సభ్యుల పదవీకాలం రెండు సంవత్సరాలు, ఇది 01-01-2026 నుండి ప్రారంభమై 31-12-2027 వరకు కొనసాగుతుంది.

## హిట్ అండ్ రన్ కేసులో మృతుని కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల పరిహారం అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హిట్ అండ్ రన్ కేసులో మృతుని కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల పరిహారం అందజేశారు. విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేస్తున్న సంగతి తెలిసిందే.. ఈ సహాయక కేంద్రం తీసు కున్న చర్యల ఫలితంగా, గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో హిట్ అండ్ కేసులో పెద్దింటి.లక్ష్మీనారాయణ భార్య అయిన పెద్దింటి రంగమ్మకి రూ.2 లక్షలు ఆమె బ్యాంకు ఖాతా కు నేరుగా జమ చేశారు. ఇంతవరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హిట్ అండ్ కేసులో యాక్సిడెంట్ కేసుల్లో 101 మంది బాధితులకు మొత్తం రూ.82 లక్షలు పరిహారం అందజేసారు. హిట్ అండ్ రన్ కేసుల్లో , పరిహారం కోసం, ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం, నందు గాని , లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరు.

## రెండో విడత చందన దీక్షలు ప్రారంభం

9వ పేజీ తరువాయి ..

అర్చక బృందము, వేద పండితులు, నాదస్వర బృందము మరియు ఇతర సిబ్బందితో కలిసి స్వామి వారి సన్నిధి నుండి మాడ వీధులలో ఊరేగింపుగా ప్రదక్షిణ నిర్వహించారు. చందన మాలాధారణ అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

## జనసేనను బలపరిస్తే దేశాన్ని బలపరచినట్లే..

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా గౌరవం, గుర్తింపు, నాయకత్వంతో పాటుగా భరోసా లభిస్తోందని ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు వివరించారు. జనసేన పార్టీని బలపరిస్తే మనల్ని, మన కుటుంబాన్ని తద్వారా మన దేశాన్ని బలపరచినట్లేనని ఆయన స్పష్టం చేశారు. జనసేన నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం సాయంత్రం జగదాంబ జంక్షన్‌లో వున్న అంబికాబాగ్ కళ్యాణమండపంలో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. జనసేన నాయకులకి ఈ రోజు దక్కిన పదవులు జన సైనికులు, వీర మహిళల తెగింపు వల్లనే వచ్చాయని, నాయకులు అను నిత్యం ప్రతీ కార్యకర్తకు తోడుగా, భరోసాగా నిలవాలన్నారు. ఇక నుంచి ఉత్తరాంధ్రలోని ఎచ్చెర్ల నియోజకవర్గం నుండే రాజకీయ కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. సమాజంలో ఒంటరిగా ఎదుర్కొనలేని కొన్ని సమస్యలను జట్టుగా సాధించవచ్చని, సభ్యత్వ నమోదు ద్వారా సంఖ్యా బలం పెరిగి సమస్యల పరిష్కారం సులభతరమవుతుందన్నారు. ఎటువంటి పదవులు లేకుండానే 14 ఏళ్లగా వ్యవస్థలతో పోరాడిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ రోజు ప్రజలు ఇచ్చిన పదవులు, బాధ్యతలను జవాబుదారీతనంతో పని చేసి చూపిస్తున్నారని చెప్పారు. జనసేన కోసం పని చేసే కార్యకర్తలను నాయకులు గుర్తించలేకపోయినా, కొంచం ఆలస్యమైనా పవన్ కళ్యాణ్ తప్పనిసరిగా గుర్తిస్తారన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయి, కార్పొరేషన్ ఎన్నికలు రానున్నాయని, కూటమిలో భాగస్వామ్యంగా ఉండడంతో అవకాశాలు హెచ్చుతగ్గుగా ఉండవచ్చునని వివరించారు. ప్రతి కార్యకర్త రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన నగర అధ్యక్షులు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతం గా నిర్వహించి జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణం జరపాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు ఎంత బలంగా ఉంటే మన పార్టీ అంత బలంగా ఉంటుందని, ఏపార్టీలో అయినా నాయకులు మారుతున్నారని, కార్యకర్తలు మారరని వివరించారు. కొన్ని పార్టీలు బలంగా ఉన్నాయంటే పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు బలంగా ఉండటమే ప్రధాన కారణమన్నారు. ప్రతి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త చాలా ముఖ్యమైన వారన్నారు. రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల రానున్నాయని, జనంలో బలంగా ఉన్నప్పుడు మాత్రమే మనకు గెలిచే అవకాశం ఉందన్నారు. మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేడు నేషనల్ పొలిటికల్ స్టార్ అయ్యారని, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఆయన్ని ప్రచారానికి రమ్మని ఆహ్వానిస్తున్నారన్నారని, ఇది గొప్ప విషయమన్నారు. వేద పండితులు శ్రీకృష్ణదేవరాయలతో పవన్ కళ్యాణ్‌ని పోల్చారని, అభినవ శ్రీకృష్ణదేవరాయల వారు అనే బిరుదు ఇచ్చారన్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైతే గెలిచామో రానున్న రోజుల్లో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఎన్ని సీట్లు జనసేనకు ఇస్తే.. అన్ని సీట్లు గెలిచే బాధ్యత మనందరిపై వుందన్నారు. పోటీ చేయాలనుకునేవారు క్షేత్ర స్థాయిలో పార్టీ కోసం పనిచేయాలన్నారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. పార్టీ నిర్మాణంలో, క్రియాశీల సభ్యత్వంలో ప్రతీ కార్యకర్త పాలు పంచుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ డి.గోవిందరాజులు, జనసేన నాయకులు శివప్రసాద్, కందుల నాగరాజు, వసంతలక్ష్మీ, లక్ష్మి, కొల్లి సింహాచలం, సాదిక్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## 'గ్రేటర్'లో 8.35 కి.మీ. రహదారుల అభివృద్ధికి..

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

యాన్యుటి మోడల్ రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి (ఎంఎ అండ్ యూడి) శాఖ ఉత్తరవులను జారీ చేసిందని, ఆ దిశగా కార్యాచరణను వెంటనే ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. గురువారం ఆయన ఆన్యూటీ మోడల్ రోడ్ల అభివృద్ధి కార్యాచరణలో భాగంగా రెండవ జోన్ పరిధిలో కార్ షెడ్ నుండి పీఎం పాలెం రోడ్డును జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు, జోనర్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఇతర ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో 88.35 కి.మీ. నగర రహదారుల అభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఆమోద ఉత్తర్వులను బుధవారం జారీ చేశారన్నారు. ఈ ప్రాజెక్టు పీపీపీ - హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఎ ఎం) కింద, మొత్తం ?306.95 కోట్ల వ్యయంతో, పూర్తిగా జీవీఎంసీ అంతర్గత ఆదాయ వనరుల ద్వారా అమలు చేయబడనుందని, ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ గ్రాంట్ అవసరం ఉండదనికమిషనర్ తెలిపారు. 88.35 కి.మీ. రహదారుల అభివృద్ధి పనులను పీపీపీ - హెచ్ఎఎం మోడల్‌లో అమలు ప్రాజెక్ట్‌కు ఏపీయూఐఎఎంఎల్‌ను ట్రాన్సాక్షన్ అడ్వైజర్ అండ్ స్వతంత్ర ఇంజనీర్ కన్సల్టెంట్ గా నియమించడానికి అనుమతించిందని, ప్రాజెక్ట్ చెల్లింపుల కోసం ఆస్తిపన్ను ఆదాయాన్ని ప్రత్యేక ఎస్క్రో ఖాతాకు మళ్లించడం. ఆర్ ఎఫ్ పీ అండ్ కన్సెషన్ అగ్రిమెంట్ డ్రాఫ్ట్ బిడ్ పత్రాలకు అనుమతి కలదని, బిడ్‌ను విడుదల చేసి, ఫలితాలను జీవీఎంసీ కౌన్సిల్/ప్రభుత్వ ఆమోదం కోసం సమర్పించడానికి అనుమతి కలిగిందని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ సూచనలు మేరకు ప్రాజెక్టు సాధ్యత అధ్యయనం, నాణ్యత పరిరక్షణ, రిస్క్ షేరింగ్, ప్రాజెక్టు మానిటరింగ్ వంటి అన్ని అంశాలను కచ్చితంగా అనుసరించి, నగర రహదారి మౌలిక వసతులను ఆధునిక ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా జీవీఎంసీ వేగంగా చర్యలు ప్రారంభిస్తుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ఉన్నత ప్రమాణాల రహదారి సదుపాయాలు అందించడానికి జీవీఎంసీ కట్టుబడి ఉందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో అవసరమగు కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీరు శాంతిరాజ్, డిసిపి హరిదాస్, ఏసిపి శాస్త్రి, ఏపీ యుఐఎంఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మూడవ లక్ష్మీవారం

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త



బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది.21-12-2025న ప్రారంభించబడిన మార్గ శిరమాసోత్సవములలో నేడు మూడవ లక్ష్మీవారం అగుటచే ప్రారంభంగా బుదవారం అర్ధరాత్రి గం..12.01ని..లకు వేదమంత్రముల నడుమ, నాదస్వర సుస్వరములతో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తేది. 10-12-2025 రాత్రి తెల్లవారితే లక్ష్మీవారం గం.. 12.01ని..లకు మొదటి పూజలో స్థానిక శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్, పెందుర్తి శాసన సభ్యులు పందాకర్ల రమేష్ బాబు, ఆలయ ఉపకమీషనరు కార్యనిర్వాహణాధికారిణి కె.శోభారాణి పాల్గొన్నారు మరియు పూజ అనంతరము భక్తులకు అమ్మవారి దర్శనాలు కల్పించుట జరిగినది. నేటి శ్రీ అమ్మవారి పంచామృతాభిషేకంలో 19 మంది ఉదయదాతలు పాల్గొన్నారు. ఈ మార్గశిరమాసోత్సవములు సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేలాది మంది భక్తులకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పరేషన్ వారి సహకారముతో మంచినీరు సరఫరా చేయుట జరిగినది. ఎభక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగినది, భక్తులకు సౌకర్యార్థం క్యూలైన్సు నందు మజ్జిగ ప్యాకెట్లు మరియు బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేయుట జరిగినది. భక్తులు శ్రీ అమ్మవార్ని త్వరితంగా దర్శించుకొన్నందుకు ఎటువంటి యిబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయుట జరిగినది.

### ఉచిత వైద్య శిబిరం..

డి.ఏం. అండ్ హెచ్.ఓ. వారి ఆదేశములతో నగరంలో గల ప్రాధిమిక ఆరోగ్య కేంద్రంల నుండి నియమిం పబడిన సిబ్బందిచే భక్తులకు ఉచిత వైద్య శిభిరాలు ద్వారా వైద్య సేవలు అందించుట జరిగినది.

## జీవీఎంసీ వెబ్ పోర్టల్ ద్వారా ఆస్తి పన్నులను సులభంగా చెల్లించొచ్చు :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్


విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటిపన్ను, ఖాళీస్థల ముల పన్ను సులభతరంగా చెల్లింపు చేయుటకు, ప్రజల సౌకర్యార్థం జి.వి.యం.సి వెబ్ పోర్టల్ (%స్త్రజఎఓ.స్త్రశీజ.ఱఅ%) నందు ఆస్తిపన్నుచెల్లింపు చేయుటకు క్రెడిట్/డెబిట్ కార్డులు/ నెట్ బ్యాంకింగ్ / యు.పి.ఐ లేదా యు.పి.ఐ. క్యూఆర్. కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటియం మరియు క్రెడ్ పే) మొదలగు చెల్లింపు మాధ్యమాల ద్వారా ఆస్తిపన్ను చెల్లింపుచేయు సదుపాయం కల్పించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. నగరములోని గృహ యజమానులు / ఆస్తిపన్ను చెల్లింపు దారులు ఈ సౌకర్యమును ఉపయోగించుకొని ఎటువంటి భౌతిక ఇబ్బందులు లేకుండా, వారి విలువైన సమయం వృధా కాకుండా, నేరుగా, సులభముగా జీవీఎంసీ కి చెల్లించ వలసిన ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులు చెల్లింపు చేయవచ్చు అన్నారు. కావున నగర పరిధిలోని గృహ యజమానులు/ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటారని కమిషనర్ తెలిపారు.

## 28న కళింగ ఆత్మీయ కలయిక

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:



రాష్ట్ర కళింగ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చౌదరి సత్యనారాయణ తోటలో కళింగ ఆత్మీయ కలయిక (వనభోజనం) నిర్వహించబడుతుంది. ఈ సందర్భాన్ని కళింగుల్లోకి తీసుకెళ్ళే విధంగా పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం కె.వి.రమణ ఆధ్వర్యంలో ఈరోజు మాధవదారలో జరిగింది. ఈ కార్యక్రమంలో పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ ఆత్మీయులు కలయిక ద్వారా మన సంస్కృతి మన తర్వాత తరాలకు తెలియజేసేందుకు, మన ఐక్యతకు ఉపయోగపడుతుందని అన్నారు. కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సభను విజయవంతం చేయడం ద్వారా కళింగుల ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని, ఇది రాజకీయాలకు అతీతమైన కలయిక అని అన్నారు.జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు కంచరాన సూర్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజా, ప్రముఖ న్యాయవాది సనపల నరసింహ స్వామి, యస్. దిలీప్, పప్పల సునీత, దవళ కుమారి, సీపాన రాము, సనపల రామకృష్ణ, కూన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## పోస్కో చట్టంపై గీతం ఎన్‌ఎస్‌ఎస్ అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

లైంగిక వేధింపుల నుంచి బాలలను సంరక్షించే ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోస్కో) చట్టంపై నగరంలోని పాఠశాలల విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్), గీతం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుషికొండ సమీపంలోని వాడపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి న్యాయ కళాశాల డైరక్టర్ డాక్టర్ సి.హెచ్.లక్ష్మణరావు, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతిమ హాజరై పోస్కో చట్టం బాలలను లైంగింక వేదింపుల నుంచి ఎలా సంరక్షిస్తుందో వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను ఎలా గుర్తించాలో వివరించారు. గీతం న్యాయ సలహ కేంద్రం సభ్యులు బాలలకు పలు ఆత్మ రక్షణ విధానాలను తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల నుంచే కాక బాగా పరిచయం ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెల్లాలని సూచించారు. గీతం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి.రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లలిత, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోర్ట్ స్టేడియంలో ఘనంగా రోటరీ క్రీడోత్సవం.. బహుమతి ప్రదానం

విశాఖపట్నం, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

విజేతలను అభినందించారు. ఈ క్రీడోత్సవంలో విశాఖపట్నంలోని 175 పాఠశాలల నుండి సుమారు 2,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ ఇండోర్ మరియు అవుట్‌డోర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 470 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ భారీ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజాగ్ మెట్రో అధ్యక్షులు కె. రవికిరణ్ ప్రసాద్, సెక్రటరీ పి బి ఎస్ ఎన్. రెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ (2027-28) శోభన్ ప్రకాష్ కంటిపూడివెంకటేశ్వరరావు , అలాగే డిస్ట్రిక్ట్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ చైర్స్ సునీత లావణ్య, సుష్మా, ప్రశాంతి, వల్లిక తమ సక్రమ సహకారం, ప్రోత్సాహం అందించారు. ముఖ్య అతిథి విష్ణు కుమార్ రాజ్ విజేతలను అభినందిస్తూ, పిల్లల ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

## విశాఖలో మరో 7 ఐటీ సంస్థలకు నేడు శంకుస్థాపన

9వ పేజీ తరువాయి ..

హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న నాన్ రెల్ టెక్నాలజీస్ సంస్థ రూ.50.60 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 567 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

### ఏసీఎన్ ఇన్ఫోటెక్

విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం-2లో ఏర్పాటుకానున్న ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్ సీఎం సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.30 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏసీఎన్ ఇన్ఫోటెక్ సంస్థ 12 నెలల్లో తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించనుంది.

### ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్

విశాఖ భీమిలిలోని కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ రూ.140 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2,600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

### ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్

విశాఖ భీమిలి మండలం కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ సంస్థ రూ.150 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

### మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్

విశాఖపట్నం కాపులుప్పాడ ఫేజ్-1 ఐటీ పార్క్‌లో ఏర్పాటుకానున్న మదర్సన్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ రూ.109.73 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,775 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

### క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్

విశాఖ కాపులుప్పాడలో ఏర్పాటుకానున్న క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.115 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా..

9వ పేజీ తరువాయి ..

సత్వా సంస్థ అభివృద్ధి చేయనుంది. అదేవిధంగా వచ్చే ఐదేళ్లలో 4 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్ ను విశాఖలో అభివృద్ధి చేయనుంది. ప్రతిభ సమృద్ధి, ఆర్థిక వేగం, పురోగామి పాలన కలిగిన అధిక వృద్ధి సామర్థ్య మార్కెట్లలో ఈ గ్రూప్ వ్యూహాత్మకంగా తన విస్తరణను కొనసాగిస్తోంది.

## కైలాసగిరిపై మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు!

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

'మహా' విశాఖలో మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది. వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) ప్రాతిపదికన ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కైలాసగిరిపై 'ఎకో హైట్స్ కాటేజీలు, 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్- డైన్ రెస్టారెంట్, బే వ్యూ కేఫ్‌ల అభివృద్ధి' ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్టు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్, వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌లు ఒక సంయుక్త ప్రకటనలో స్పష్టంచేశారు. గత నెల 29న జరిగిన అథారిటీ సమావేశంలో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఒక నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. కైలాసగిరిపై 1.99 ఎకరాల స్థలంలో సుమారు రూ.20 కోట్ల అంచనా వ్యయంతో పీపీపీ ప్రాతిపదికన 'ఎకో హైట్స్ కాటేజీలు, 360 డిగ్రీల రివాల్వింగ్ ఫైన్- డైన్ రెస్టారెంట్, బే వ్యూ కేఫ్‌ల అభివృద్ధి' ప్రాజెక్టు రూపుదిద్దుకోనుందని వివరించారు. 18 నెలల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలనే కాలపరిమితి ఇచ్చినట్టు తెలిపారు. తదనుగుణంగా మెట్రోపాలిటన్ కమిషనర్ చేతులమీదుగా మెస్సర్స్ ట్రెంజెట్ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కు అంగీకార పత్రం అందించారు. ఈ ప్రాజెక్టు విశాఖ వాసులతో పాటు పర్యాటకులకు కూడా ఓ ప్రధాన ఆకర్షణగా మారనుంది.

## చంద్రబాబు, లోకేష్‌తోనే అభివృద్ధి

9వ పేజీ తరువాయి ..

కొన్ని ఏళ్ళగా ఇన్ఫ్రా పెరగకపోవడం వలన ఒక కారణం కూడా అవుతుంది. ఇప్పుడు తక్షణమే ఇన్ఫ్రాపెరగా లంటే విఎంఆర్‌డిఏ, జీవిఎంసీ వద్ద తగిన నిధులు కూడా లేకపోవడం , మంత్రులు అమరావతిలో బిజీగా ఉండటం కారణం అవుతుంది. నిధులు తేగలసింది చంద్రబాబు, లోకేష్ మాత్రమే వీరు గట్టిగా ప్రయత్నించి నిధులు తేగలిగితే విశాఖపట్నం మెగాసిటీ ఆఫ్ ఇండియా అవుతుందని అయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కి ప్రధానమంత్రి కూడా సహకరిస్తే తప్పకుండాజరుగుతుందని అయన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి మరెంత దృష్టిసాగిస్తు నే జరుగుతుందన్నారు.

## విశాఖకు నేడు సీఎం చంద్రబాబు

9వ పేజీ తరువాయి ..

ప్రారంభించనున్నారు. మరోవైపు ఇదే సమయంలో మంత్రి లోకేష్ ఐటీ హిల్స్ లో మరో 8 సంస్థలకు కేటాయించిన స్థలాల్లో ఒకేసారి నూతన కార్యాలయాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు విశాఖలో కార్యకలాపాలు త్వరలో ప్రారంభించనున్నాయి. కాగ్నిజెంట్ సహా ఈ సంస్థలు రూ.3,740 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి. 41,700 మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్షిం చనున్నారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకూ 9 జిల్లాల సమగ్ర అభివృద్ధి రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించనున్నారు. 9 జిల్లాల అధికారులు, మంత్రులు ప్రజాప్రతినిధులు, నిపుణులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.

## లారీ డ్రైవర్‌కు జైలు జరిమానా

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

లారీని అజాగ్రత్తగా నడిపి ఇద్దరు వ్యక్తుల మరణానికి కారణమైన లారీ డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష 6 వేల రూపాయల జరిమానా విధిస్తూ నగరంలోని చీఫ్ మెట్రోపాలిటన్ మ్యాజిస్ట్రేట్ ఎం.ప్రదీప్ కుమార్ తీర్పు చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలా పల్లి ఆదినారాయణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా సాలూరు ప్రాంతానికి చెందిన మానె మణికంఠ ( 26 ) సంవత్సరాలు. ఇతను తన లారీని అజాగ్రత్తగా, హారన్ కొట్టకుండా గుడ్ల వాణి పాలెం నుంచి వస్తు విశాఖ వ్యాలీ జంక్షన్ వద్దఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని 2024 ఫిబ్రవరి 12న ఢీ కొట్టికొట్టగా ద్విచక్ర వాహనదారులైన కే. మీనా, జై లోకనాథం లు అక్కడికి కక్కడే చనిపోయారు. మీనా తండ్రి జామి చలపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు లారీ డ్రైవర్ పై 304 ఏ కేసు నమోదు చేశారు. నిందుతుడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం రుజువు కావడంతో లారీ డ్రైవర్ కు ఏడాది స్తూ జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధిత కుటుంబాలకు జిల్లా న్యాయ సహకార జిల్లా న్యాయ సేవా సంస్థ ఆర్థికంగా సాయం చేయాలంటూ న్యాయమూర్తి ప్రాంతీయ పేర్కొన్నారు తన తీర్పులో పేర్కొన్నారు దాని చేతిలో ఆదేశాలు జారీ చేశారు

FORN NO. 11 (RULE 15)
IN THE COURT OF THE
HON'BLE II ADDITIONAL
DISTRICT JUDGE -CUM-FAMILY
COURT JUDGE
MEDCHAL-MALKAJGIRI
DISTRICT, AT: MEDCHAL
F.C O.P. No. 377 of 2024

Between:
Sri Venkatesh Ponnada ...Petitioner
And
Smt. Monica Vayalapalli ...Respondent

To
Smt. Monica Vayalapalli W/o Venkatesh Ponnada, D/o. Dilli Rao R/o. Flat No.301, Sri Sai Residency, Beside M.K. Greens, Kommadi, Visakhapatnam, Andhra Pradesh

WHEREAS the Petitioner filed a petition against you under section 12 of Hindu Marriage Act nullity of marriage, and as you evading service of above FCOP notices in the above FCOP No.377 of 2024 addressed to you. Therefore, please take notice in FCOP No.377 of 2024 and it is now stands posted to 06/01/2026 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.

(By order OF THE COURT)
T. Shiva Kumar
Advocates
# Flat No.105, 2nd Floor,
Shiva Ganesh Nilayam,
Near Medchal Court Complex,
Medchal Municipality,
Medchal-Malkajgiri District-501401.
Phone: 9346444426, 9000218686




# నా 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నా కోరిక ఫలించింది..

- ఎంపీపీ రాజాన శేషు..

**ఎలమంచిలి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎంపీపీ అధ్యక్ష ఎన్నికల్లో నూతన ఎంపీపీగా రాజాన శేషు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజాన శేషు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను 30 ఏళ్ల నుండి రాజకీయాల్లో ఉన్నానని నా కోరిక ఎంపీపీగా బాధ్యతలను నిర్వహించాలని అనుకునేవాడిని నా కోరిక ఎలా తీరిందని దీనికి ప్రధాన కారణం నా గురువు అయిన బద్ది నారాయణరావు, గుడివాడ గురునాధరావు, నివాళులర్పిస్తూ, మరొక గురువు అయిన పుల్లా వెంకటరమణ మాస్టారికి నమస్కారాలు తెలియజేస్తూ ఎంపీపీగా ఎన్నికైన నాకు పూర్తి సహాయ సహకారాలు అందించిన నా తోటి ఎంపీటీసీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి రావడానికి ప్రధాన కారణం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్



సుందరపు వెంకట సతీష్ కుమార్ ప్రధాన కారణమని వారు నన్ను ప్రోత్సహించిన విధంగా మండలాన్ని కూడా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తానని అన్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నాకు పదవి పొందడం గొప్ప కాదని పదవిలో ఉండగా అందరికీ అందుబాటులో ఉంటూ మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలని పార్టీలకు సంబంధం లేకుండా ఎవరు వచ్చినా వారికి నీ పరిధిలో ఉన్న ఏ సహాయాన్ని అన్న చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గం అభివృద్ధి బాటలోకి వెళ్తుందని ఈ సందర్భంగా ఎంపీపీ రాజాన శేషు తెలిపారు. నాకు పదవీకాలం తక్కువ సమయం ఉన్న ఈ సమయాన్ని మంచి అవకాశంగా తీసుకొని మండలంలోని సర్పంచులతో కలిసి ముందుకు వెళ్తానని అన్నారు. వైసిపి పార్టీకి చెందిన సర్పంచులు అయినా గ్రామాల అభివృద్ధికి నాతో ముందుకు నడవాలని సూచించారు. త్వరలోనే మండలంలోని సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విధి విధానాలను రూపొందిస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు,జిరాజు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారి కళశాలతో భారీ ఊరేగింపు...

**ఎలమంచిలి డిసెంబర్ 11, ప్రభాతవార్త**

పట్టణములోని కృష్ణ భవాని అమ్మవారి పీఠం ఆధ్వర్యంలో భవాని మాల ధరించిన మహిళలు చే కళశాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద నుండి పట్టణంలోని పలు వీధుల్లో మెయిన్ రోడ్డు మీదుగా ఈ ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో భవానిమాల ధరించిన భక్తులు అమ్మవారి శ్లోకాలతో ఊరేగింపుగా వెళ్లడాన్ని పలువురు ఆసక్తిగా తొలగించారు.



## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన అందుకూరి ప్రసాద్

**ఎలమంచిలి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

నియోజకవర్గం రాంబిల్లి మండలం మూలజంప గ్రామ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యాభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతి స్టడీ మెటీరియల్ అందజేసిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ అందుకూరి ప్రసాద్. ఈ సందర్భంగా అందుకూరి ప్రసాద్ మాట్లాడుతూ మూలజంప గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకుని మంచి మార్కులు సాధించే దిశగా చదువుకోవాలని ఉద్దేశంతో వారికి పరీక్షలు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ అందజేశానని మీరందరూ ఉపాధ్యాయుల సహాయంతో బాగా చదువుకుని ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ అందజేసిన అందుకూరి ప్రసాద ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల భారతి, సహకార ఉపాధ్యాయులు అభినందించారు.



## బాల్యవివాహాలు అరికట్టడమే ప్రభుత్వ ధ్యేయం సూపర్వైజర్ శాంతిప్రియ

**చోడవరం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

బాల్యవివాహాలు అరికట్టాలని పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలన్నది మన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ శాంతిప్రియ పిలుపునిచ్చారు లక్ష్మివారం ఉదయం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వలన వాటి వలన కలిగే అనర్థాలను శారీరక, మానసిక సమస్యల గురించి వివరించారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగిన వెంటనే అంగన్వాడి, పోలీసు వారికి, అధికారులకు తెలియజేయాలని అలాగే హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి తెలియపరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే ప్రిన్సిపాల్ రాజిత, అంగన్వాడీ వర్కర్లు కృష్ణవేణి, ఈశ్వరమ్మ, అమ్మాజీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కనకమహాలక్ష్మీ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ఎస్.రాయవరం,ప్రభాతవార్త**

మండలం లోని కర్రివానిపాలెం గ్రామంలోని కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశివ మాసం మూడో గురువారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.రాయవరం గౌరీపరమేశ్వరుల ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## ఈ శ్రమకార్డుల కోసం కార్మికులు దరఖాస్తు చేసుకోండి

- సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ

**చోడవరం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

చోడవరం పరిధిలోగల చీడికాడ, దేవరపల్లి, ఏ కోటపాడు, వి మాడుగుల, రావికమతం, బుచ్చయ్యపేట మండలాలలో గల భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, అన్ని రంగాలలో గల అసంఘటిత కార్మికులు అందరికీ ఈ శ్రమ కార్డులను పొందేందుకు మీ సేవలో గాని, నమోదు చేయించుకోవాలని వాటికి ఎటువంటి రుసుము చెల్లించిన అక్కర్లేదని సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ తెలియజేశారు. కార్మికుడు ప్రమాదంలో మరణించడం గాని పూర్తి అంగవైకల్యం గానీ అయినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుంది ఈ అవకాశాన్ని కార్మికుల ఉపయోగించుకొనవలసినదిగా ఈ సందర్భంగా గుర్తు చేశారు లక్ష్మీవారం ఉదయం ఉప్పల వెంకటేశ్వర్లు కిరణా షాపులో పనిచేస్తున్న కార్మికులకు ఈ శ్రమ కార్డులు అందజేయడం జరిగిందని తెలిపారు.




## ఓపెన్ డ్రంక్ అండ్ డ్రైవ్ కోసం డ్రోన్ సర్వే

**చోడవరం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఎస్పీ పింసిన్హ ఉత్తర్వుల మేరకు చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు ఓపెన్ డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రోన్ సహాయంతో పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు ఈ మేరకు ఎస్సై నాగ కార్తీక్, సిబ్బందిని అప్రమత్తం చేశారు ఇందుకు ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేశారు చోడవరం శివారు ప్రాంతాల్లో తనిఖీలు ప్రారంభించారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**

మండలంలో ముఖ్య వ్యాపారం కేంద్రమైన అడ్డురోడ్డులో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అడ్డురోడ్డు శాఖ ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సంస్థ అధ్యక్షుడు కృష్ణంరాజు, గాజువాక సంస్థ అధ్యక్షుడు సుబ్బరాజు, స్థానిక శాఖ ప్రతినిధులు రాజన్ రాజు, రాముడు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## గోవిందమ్మ కాలనీలో వైద్య శిబిరం

**చోడవరం, డిసెంబర్ 11, ప్రభాతవార్త**





చోడవరం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా డాక్టర్ లక్కరాజు హరిబాబు మెడికల్ టీమ్ ఆధ్వర్యంలో ఏ ఎన్ ఎమ్ కే. అప్పల నరసమ్మ, ఆశా వర్కర్ రామలక్ష్మీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. పిచ్చమ్మ గోవిందమ్మ కాలనీ లో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామంలో గల అనేకమంది రోగులను పరీక్షించి వారికి అవసరమైన ఉచిత పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా అగ్రికల్చరల్ అసిస్టెంట్ వంశీ ప్రియా హాజరయ్యారు. ముగింపు సమావేశం నకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, అప్పల నాయుడు,మాల్యాద్రి, రత్న భారతి చక్కగా మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. పిచ్చమ్మ ని వాలంటీర్ లను అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలకు సహకరించిన ప్రెసిడెంట్ పరమేశ్వరి కి, మాజీ ప్రెసిడెంట్కి, సహకరించిన గ్రామస్తులకు ప్రోగ్రామ్ ఆఫీసరు బి. పిచ్చమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ కోసం నిలబడిన మీకు పార్టీ అండగా ఉంటుంది: జగన్మోహన్ రెడ్డి

**ఎలమంచిలి, డిసెంబర్ 11,ప్రభాతవార్త**

తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకపోయినా మున్సిపాలిటీలో 11 మంది కౌన్సిలర్లు పార్టీయే ముఖ్య మంటూ పార్టీ కోసం పదవులు కూడా లెక్క చేయకుండా ఉన్న మీకు పార్టీ అండగా ఉంటుందని రానున్న రోజుల్లో పార్టీలోనే సముచిత స్థానం కల్పిస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలోని పార్టీని మరింత ముందుగా తీసుకువెళ్లి ప్రభుత్వం చెప్పుడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు.



## సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**నర్సీపట్నం,డిసెంబర్ 11,ప్రభాతవార్త**

టెట్ పరీక్షను సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయించాలని యుటిఎఫ్ నాయకులు నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో వి.వి. రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకుడు చిట్టియ్య మాట్లాడుతూ సర్వీస్(టెట్) అనేది 2010వ సంవత్సరంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి కావున 2010 తర్వాత ప్రకటించబడిన అన్ని డీఎస్సీలలో టెట్ పరీక్షలు కూడా కలిపి నిర్వహిం చారని, కానీ 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రాసుకునే అవకాశం 2010కి ముందు లేదన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అవ్వాలి లేదా ఉద్యోగాలు వదులుకోవాలని వ్యాఖ్యానించిన ఫలితంగా దేశవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం పార్లమెంటుకు లెటర్ రాసి పార్లమెంట్లో చట్ట సవరణ చేసే దిశగా చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగభూషణం, సంతోష్, రాజబాబు, సాంబమూర్తి, ప్రసాద్ పాల్గొన్నారు.



## పేట టిడిపి నేత శివకు రూ.20 వేల ఆర్థిక సహాయం

**పాయకరావుపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

అనారోగ్యంతో బాధపడుతున్న పాయకరావుపేట పట్టణ టిడిపి నాయకులు భజంత్రీల శివకు వైద్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు సహా ఆ పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో పట్టణంలోని నలుగురు కూరగాయల వ్యాపారులు రూ. 20 వేలు ఆర్థిక సహాయంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. పట్టణంలోని కూరగాయల వ్యాపారులు జూరెడ్డి చిరంజీవి, కోరుబిల్లి సత్తిబాబు,కోలా శ్రీను, కొరుప్రోలు ఆనంద్ తదితరులు టిడిపి సీనియర్ నాయకులు యాళ్ల వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు, గొర్ల రాజబాబు,జూరెడ్డి ప్రసాద్ ల ఆధ్వర్యంలో గురువారం అనారోగ్యంతో చికిత్స పొందుతున్న శివ స్వగృహానికి వెళ్లి ఈ మేరకు ఆర్థిక సహాయం అందజేసారు. టిడిపి నేత భజంత్రీలు శివ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అనివార్య పరిస్థితుల్లో ఆయనకు మోకాలు వరకు కాలు తొలగించిన విషయం తెలిసిందే.అనారోగ్య బారిన పడి నశివ వైద్యం కోసం అతని కుటుంబ సభ్యులు ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగానే ఉన్న టిడిపి నాయకుడు శివకు ఈ మేరకు కూరగాయలు వ్యాపారులు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు హెటిరో స్టడీ మెటీరియల్.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెటిరో సంస్థ వారి సౌజన్యంతో ఉచితంగా అందించిన 10 వ తరగతి విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ ను గురువారం తల్లిదండ్రుల సమావేశం సందర్భంగా ఈ స్టడీ మెటీరియల్ యొక్క ఆవశ్యకత ను తల్లిదండ్రులు కు వివరించి పాఠశాల చైర్మన్ అడ్డూరి శ్రీనివాసరావు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయ, ఉపాధ్యాయులు టి. వి. రమణ, డి. శ్రీనివాస్, మాధవిలత, శ్యామల మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు టి. అప్పారావు, కె. మంగ తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడుగా సూర్య చంద్ర శేషగిరిరావు ఏకగ్రీవ ఎన్నిక..

**ఎలమంచిలి డిసెంబర్ 11, ప్రభాతవార్త**

పట్టణంలోనే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్ష ఎన్నికను ఆర్ఓ ప్రసాద్ నిర్వహించారు. గత నెలలో ఎంపీపీ బోదుపు గోవిందుపై అవిశ్వాస తీర్మానం నిర్వహించగా బోదుపు గోవింద్ అవిశ్వాస తీర్మానంలో తన పదవి కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఖాళీగా ఉన్న ఎంపీపీ పదవులను ఎన్నికల సంఘం ఇటీవలే ఎన్నికల నిర్వహించాలని అవిశ్వాస తీర్మానంలో ఖాళీ అయిన ఎంపీపీ స్థానాలను భర్తీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో పట్టణంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరో ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్ణీత సమయానికి నలుగురు ఎంపీటీసీలే హాజరయ్యారు వారిలో శిలపరశెట్టి ఉమా, ఎంపీపీగా సూర్యచంద్ర శేషగిరిరావును ప్రతిపాదించగా నగిరెడ్డి అమ్మాజీ బర్రె శివలక్ష్మి ఆమోదం తెలపడంతో ఆర్ ఓ అధికారి రాజాన శేషు ను ఏకగ్రీవంగా ప్రకటించారు. మొత్తం ఆరుగురు ఎంపీపీలకు గాను నలుగురు మాత్రమే ఈ సమావేశానికి హాజరయ్యారు దీంతో కోరం సరిపోవడంతో ఎన్నికలు నిర్వహించినట్లు అధికారి తెలిపారు. ఈ సందర్భంగా రాజాన సూర్యచంద్ర శేషగిరిరావు అధికారి ప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎంపీపీని సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్వో అధికారి ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఎంపీపీని అభినందిస్తూ మండలాన్ని అభివృద్ధి తీసిన తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్ల విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలి

- టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ

**ముంచంగిపుట్టు, ప్రభాతవార్త**

అంగన్వాడీ టీచర్లు విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలకు చిన్నారులకు సకాలంలో పూర్తి స్థాయిలో అదే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అంగన్వాడి టీచర్లకు సూచించారు. ముంచంగిపుట్టు మండలం లో ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లకు గతం లో ప్రజా ప్రతినిధుల పోరాటం ప్రభుత్వం గుర్తించి, కూటమి ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్ లకు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా ముంచంగిపుట్టు మండలంలో 31 మందికి పైగా పదోనతులు కల్పించింది. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో గల వెలుగు కార్యాలయం లో పలు పంచాయతీల మినీ అంగన్వాడీ టీచర్ల కు పదోనతుకు వచ్చిన వారికి అభినందనలు అభినందనలు తెలియజేస్తూ ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ అంగన్వాడీ టీచర్లకు పదోన్నతి పత్రాలను,స్మార్ట్ ఫోన్లు అందజేశారు, ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కు బాధ్యత పెరిగిందని, కార్యక్రమలో లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో ధర్మారవు మండల విద్యాశాఖ అధికారి కె. కృష్ణమూర్తి , సిడిపిఓ విమల కుమారి, సూపర్వైజర్లు, సిపిఎం నాయకులు ఎం ఎం శ్రీను,శంకర్,టీడీపీ మండల సంయుక్త కార్యదర్శి కె లోకిరం. బూత్ ఇంచార్జ్ చెట్టి నవీన్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ కె సింహాంచలం, బూత్ ఇంచార్జ్ జగన్, పంచాయతీ ఐటీడీపి అధ్యక్షుడు మండి మనోజ్, సచివాలయం మహిళాపోలీస్ లు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## భూములను పరిశీలించిన వైకాపా, సిపిఎం నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కు, రెండో విడత కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ఆ గ్రామంలో పర్యటించిన వైకాపా, సిపిఎం నాయకులు ఎదుట నెల్లి పూడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ చెప్పారు. గురువారం నక్కపల్లి మండలం నెల్లి పూడి లోవ చెరువు ప్రాంతంలో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు రైతు లతో కలిసి భూములు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మినీ కొనసీమ గా పేరు గాంచిన ఈప్రాంతంలో ఇంతటి సారవంతమైన భూములు స్టీల్ ప్లాంట్ రెండో విడత కు, టౌన్ షిఫ్ కు ఏవిధంగా సేకరిస్తారని ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా లోనే ఉద్యానవనం పంటలు పండించడం లో మొదటి స్థానంలో నక్కపల్లి మండలం ఉందని తెలిపారు. అభివృద్ధి అంటే పరిశ్రమలు ఏర్పాటు ఒక్కటే కాదని, వ్యవసాయ రంగంను కూడా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూ సేకరణ కు 2024 నవంబర్ 26 న ఇచ్చిన జీవో నెంబర్ 76 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.గోవిందరావు,ఎం.రాజేష్, ఎ.రమేష్ రాజు, టి.జోగిరాజు, టి.వెంకటరాజు,ె ఽ.నానీ, టి.అప్పలరాజు, బి.రాము, బి.గోవింద్, ఎస్.సాగర్, టి.పేర్రాజు, బి.తాతారావు, కె.రమణ, పి.కన్నంరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షులుగా దెందుకూరి

**నక్కపల్లి,ప్రభాతవార్త**

నక్కపల్లి, ఎస్. రాయవరం, పాయకరావుపేట మండలం పంచాయతీరాజ్ మినిస్ట్రీ రియల్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు ఎస్. సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి డి. సీతారామరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరంమండల పరిషత్ ,జిల్లా పరిషత్ హై స్కూల్ మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా అసోసియేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి వై. రామకృష్ణ బాధ్యతలు నిర్వహించి ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలు పూర్తిగా ఏకగ్రీవంగా ముగిసినట్లు వై. రామకృష్ణ ప్రకటించారు.ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఇంకెందుకూరి సీతారామరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఉపాధ్యక్షులు కె. సూరిబాబు, కార్యదర్శి గా డివిఎస్ రాజకుమానందం రాజు, సహాయ కార్యదర్శిగా కె. సుజాత,కోశాధికారిగా సత్య నూకరత్నం,జిల్లా కౌన్సిలర్ సభ్యులుగా బి. లక్ష్మణ రాజు, జిల్లా కౌన్సిలర్ 2 ఎం ఎన్ మూర్తి లు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ ఎంపీడీవో చైతన్య లను కలిశారు.



## 164 మంది వర్కర్స్, సూపర్వైజర్స్‌కు 172 మొబైల్ ఫోన్లు పంపిణీ

**కొయ్యూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండలంలో ఉన్న 164 సెంటర్లకి (శామ్సంగ్) మొబైల్ ఫోన్లు రావటంతో వీటిని గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి దేవమణి, బిపిసిశేఖర్ ఆధ్వర్యంలో మండలాధ్యక్షులు బడుగు రమేష్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మాజీ జిసిసి ఛైర్మెన్ ఎంవీవీ ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ లు కిషోర్ వర్మ, శంకరరావులతో 164 మంది వర్కర్స్, 7గురు సూపర్వైజర్స్, 1 బీపీసిలకు వీరి చేతుల మీదుగా మొబైల్స్‌ను పంపిణీ చేశారు.



# స్త్రీల కేన్సర్ చికిత్స కోసం



దశాబ్దాలుగా వేలమంది మహిళలకు చికిత్స నందించారు ఒడిశాకు చెందిన డా. లక్ష్మీ ృబాయి. తన జీవిత కాలమంతా నిరుపేద రోగుల సంరక్షణకోసమే పనిచేశారామె. పదవీ విరమణ తర్వాత ఆమె ఆలోచనలన్నీ వారికోసమే. తాజాగా తన 100వ పుట్టినరోజు సందర్భంగా ఈ వృద్ధ డాక్టరమ్మ మహిళల క్యాన్సర్ చికిత్స కోసం రూ.3.40 కోట్లను ఎయిమ్స్ భువనేశ్వర్‌కు విరాళం ప్రకటించారు. తన జీవిత కాలంలో సంపాదించిన ఈ సమాజానికి తిరిగి ఇవ్వడం తనకు సంతృప్తి ఉంటుందంటారామె. ఒడిశా తొలి మహిళా గైనకాలజిస్టుల్లో ఈమె ఒకరు. లక్ష్మీ ృబాయిది బ్రహ్మపుర. మద్రాస్ మెడికల్ కాలేజీలో ఎండీ పూర్తి చేశారు. ఆపై సుందర్గఢ్ జిల్లా ఆసుపత్రిలో వైద్యవృత్తిని ఆరంభించారు. 1986లో ఎంకేసీజీ మెడికల్ కాలేజీ నుంచి పదవీ విరమణ చేసే వరకు వేల మంది మహిళలకు, ముఖ్యంగా పేదలకు ఉచిత చికిత్స అందించిన దేశంలోనే తొలి మహిళా వైద్యురాలిగా యూకేలో ల్యాప్రోస్కోపీ శిక్షణ తీసుకున్న ఆమె... కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో కృషికి అప్పటి ప్రధాని పండిట్ జవహర్ నెహ్రూ చేతుల మీదుగా సత్కారమూ అందుకున్నారు. ఆ తర్వాత ఆమె చేసిన వందలాది ల్యాప్రోస్కోపీ శస్త్రచికిత్సలు ఆ కాలంలోనే వైద్యరంగంలో విప్లవాత్మక మార్పుగా నిలిచాయి. ఇప్పటికే లక్ష్మీ ృ భారత్ జ్యోతి, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. వీటన్నింటిలోనూ ఈ విరాళమే... తనకు తాను ఇచ్చుకున్న అతి పెద్ద బహుమతి అంటారామె. సంపాదనకోసం పరుగులు పెట్టే ఈ తరానికి ఈ డాక్టరమ్మ ఇస్తోన్న స్ఫూర్తి ఆదర్శనీయం.


# ముఖం కడుక్కునేటప్పుడు..

చలి కాలం లో అందాన్ని సంరక్షి ంచుకోవడమంటే సవాలే! ఎన్ని జాగ్రత్తలు ఆహార నియమాలు పాటించినా.. చర్మం పొడిబారి పోవడంతో పాటు ఇతర చర్మ సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే వీటన్నిటికీ మనకు తెలియకుండా ఉండడం కారణం అంటు న్నారు సౌందర్య నిపుణులు. ముఖ్యంగా ముఖాన్ని శుభ్రంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు.

**'నురగ'కు బదులు అవి!** ముఖాన్ని, శరీరాన్ని శుభ్రం చేయడానికి ప్రస్తుతం వివిధ రకాల ఫేస్‌వాష్ అందుబాటులో ఉన్నాయి. ఫోమ్ (నురగ) ఆధారిత వాష్లు లభిస్తున్నాయి చలికాలంలో ఉపయోగించడం వల్ల చర్మం మరింత పొడిబారిపోతుందని అందుకే ఫోమికి బదులు జెంటిల్, క్రీమ్ తరహా క్లెన్సర్లు.. ఏర్పాటు ఉపయో మృదువుగా ఉంచుకో అని చెబుతున్నారు.



**'డబుల్ క్లెన్సింగ్' వద్దే వద్దు!** కాల మేదైనా చాలామందికి పదే పదే ముఖం కడుక్కోవడం అలవాటు. ఈ అవసరంనే 'డబుల్ క్లెన్సింగ్' పద్ధతిని పాటిస్తారు. అంటే. రెండు సార్లు ముఖం శుభ్రం చేసుకోవ దమన్న మాట! ఇందులో భాగంగా మొదట చర్మంపై ఉన్న జిడ్డును తొలగించుకోవడానికి ఆయిల్ ఆధారిత క్లెన్సర్తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో ముఖం కడుక్కోవడం, ఆపై నీటి ఆధారిత క్లెన్సర్‌తో చర్మంపై ఉండే చెమట, ఇతర మలినాల్ని తొలగించడం. నిజానికి దీనివల్ల చర్మం మరింతగా పొడిబారిపోతుం దంటున్నారు నిపుణులు. అయితే తమ చర్మతత్వాన్ని బట్టి సరైన ఫేస్‌వాష్‌ని ఎంచుకొని.. నిపుణుల సలహా మేరకు నిర్ణీత వ్యవధుల్లో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం అని సూచిస్తున్నారు.



**'అతి' అనర్థమే!** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకునే 'ఎక్స్ ఫోలియేషన్' ప్రక్రియను పాటించడం మనకు తెలిసిందే! అయితే ముఖం మరింత మృదువుగా మారాలన్న పద్ధతిని ఎక్కువసార్లు పాటించినా చర్మ ఆరోగ్యం దెబ్బ తింటుందంటున్నారు నిపుణులు ముఖ్యంగా చలికాలంలో ఈ ప్రక్రియ మితిమీరితే మృతకణాలు తొలగిపోవడం మాటేమో గాన చర్మం మరింతగా పొడిబారిపోతుందట.

# పిల్లలతో బాధ పంచుకోండి !



సమయానికి పని పూర్తికాకపోవడం, అనుకున్న ఫలితాలు దక్కక పోవడం, ఇంట్లో అందరూ మహిళల రోజువారీ జీవితంలో భాగమే. వీటన్నింటి ఫలితమే ఒత్తిడి, ఆమె వీటితో సతమతం అవుతూ... మరుసటి రోజున ఉత్తేజంగా ఎలా ప్రారంభించగలిగితే ఎప్పటికైనా ఒత్తిడిని దూరం చేసుకోవాలని నిపుణులు. ఒత్తిడీ, యాంగ్జయిటీని నియంత్రించే కోపింగ్ టెక్నిక్స్ లో ఇదీ దీనిద్వారా 30-40 శాతం ఉపశమనం పొందొచ్చట. అమ్ములూ ఈరోజు ఏమైందో తెలుసా? అమ్మని వాళ్ల బాస్ తిట్టారు. అమ్మ సరిగా పనిచేయడం లేదని అంటూ మొదలు పెట్టి రోజంతా జరిగిన విషయాలన్నీ వాళ్లకు కథ, తేలికైన పదాలతో చెప్పి చూడండి. మీ సంభాషణ పూర్తయ్యే లోపు ఒత్తిడి నుంచి బయట పడతారు అంటున్నారు నిపుణులు.

**ఎందుకంటే...** చాలాసార్లు విషయాలు చిన్నవే అయినా, చెప్పుకోవడానికి ఎవరూ లేరనే ఆలోచనతోనే బాధ పెరిగిపోతూ ఉంటుంది. దీన్ని దూరం చేసుకోవాలంటే పిల్లలకు చెప్పడమే సరైన పద్ధతట. మెదడులో గుమిగూడే భావాలు బయటికి వస్తే ఒత్తిడి ఆటోమేటిక్‌గా తగ్గుతుంది. పైగా మనసులో మాట ఎవరికైనా చెబుదామంటే.. జడ్జ్ చేస్తారని ఆగిపోయే సందర్భాలు చాలానే. పిల్లలైతే అలా చేయరు సరికదా, మనం బాధపడుతున్న వాళ్లకి అనిపిస్తే.. ఆ చిన్ని చేతులు ఊరుకుంటాయా? ఎన్ని ఓదార్పు మాటలు చెబుతాయో. ఆ వచ్చీ రాని మాటలు, చేష్టలకు మనసు స్థిమిత పడుతుంది.

# తన 'పవర్'తో పతకాల పంట



అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ లో స్వర్ణపతకం సాధించిన తొలి తెలుగు నటి 'ప్రగతి'!పట్టుదలతో సాధించలేనిదేదీ ఉండదని ఉంటే అసాధ్యం కానిది టాలీవుడ్ నటి ప్రగతి మహావాది నిరూపించారు. క్యారెక్టర్ యాక్ట్రెస్‌గా గుర్తింపు పొందిన ప్రగతి సరదాగా జిమ్ ప్రారంభించి వెయిట్ లిఫ్టింగ్ వైపు అడుగులు వేసి కేవలం రెండేళ్ల సాధనలోనే రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లారు. ఇప్పుడు ఏకంగా ఆసియా గేమ్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఒక స్వర్ణం, రెండు కాంశ్య పతకాలను గెలుచుకుని భారతీయ జెండా రెపరెపలాడించారు. మొదటి నుంచి ప్రగతి భిన్నమైన మనస్తత్వంతో ప్రత్యేకత చాటుకుంటూనే ఉన్నారు. సినిమాలో తనకిచ్చిన పాత్రలో సహజంగా నటించి మంచి నటి అని పేరు తెచ్చుకున్నారు. తను ఉండే గేటెడ్ కమ్యూనిటీ ప్రాంతంలో సైతం బుల్లెట్ పై తిరుగుతూ బుల్లెట్ యాక్ట్రెస్ అని గుర్తింపు పొందారు.

**ఫిట్‌నెస్ ఫ్రీక్ ..** నటనతో పాటు ఫిట్‌నెస్‌కూ అధిక ప్రాధాన్యమిస్తుంటారు ప్రగతి. ఈ క్రమంలోనే జిమ్‌లో కసరత్తులు చేస్తూ.. ఆ ఫొటోలు, వీడియోల్ని తరచూ ఇన్‌స్టాలో పంచుకుంటుంటారు. తద్వారా అందరిలో ఫిటినెస్ పట్ల అవగాహన పెంచుతూ వాళ్లలో స్ఫూర్తి నింపుతుంటారు. అయితే అక్కడితో ఆగిపోవలనుకోలేదామె. క్రమంగా పవర్ లిఫ్టింగ్‌పైనా దృష్టి సాధించి ఇందులో పూర్తి నైపుణ్యాలు నేర్చుకున్నారు. తొలుత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం కోసం ఈ తరహా ఫిట్‌నెస్ వైపు మళ్లిన ఆమె. 2023 నుంచి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించారు. గత రెండేళ్ల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే 'హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్స్' తెలంగాణ స్టేట్ కాంపిటీషన్స్'తో పాటు కేరళ, బెంగళూర్లలో జరిగిన 'జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్' పోటీల్లో వరసగా బంగారు పతకాలు కొల్లగొట్టిన ప్రగతి. గతేడాది 'దక్షిణ భారత పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్'లో రజత పతకం కైవసం చేసుకున్నారు.

**'పవర్' ఫుల్ ఛాంపియన్ ! ...** ఇలా తన క్రీడా ప్రతిభను చాటుకుంటూ వరుస పతకాలు నెగ్గడంతో.. ప్రగతికి అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొనే అవకాశం వచ్చింది. ఇటీవలే టర్కీలో జరిగిన 'ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025'లో పోటీ పడ్డారామె. ఇందులో నాలుగు పతకాలు గెలుచుకున్నారు.



డెడ్‌లిఫ్టి విభాగంలో బంగారు పతకం, బెంచ్ ప్రెస్, స్క్వాట్ విభాగాల్లో రెండు రజతాలు, మొత్తంగా ఈ పోటీల్లో రజతం సొంతం చేసు కున్నారామె. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. 'కలలు కనండి. వాటిని సాకారం చేసుకునే దిశగా ప్రయత్నించండి. తప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటారు' అనే క్యాప్షన్ పెట్టారీ పవర్ లిఫ్టర్. ప్రస్తుతం ఈ వీడియో వైరలవుతోంది. చాలామంది సెలబ్రిటీలు, నెటిజన్లు స్పందిస్తూ ప్రగతికి అభినందనలు చెబుతున్నారు. 'స్ట్రాంగ్ ఉమన్.. ఇన్‌స్పిరేషన్..' అంటూ ఆమెను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇన్‌స్టాలో చురుగ్గా ఉంటూ తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలు తరచూ ఫ్యాన్స్‌తో పంచుకునే ఈ 'పవర్‌ఫుల్ నటిని.. ప్రస్తుతం 5.7 లక్షల మంది ఫాలో అవుతున్నారు.

# కప్ప శబ్దం పాము చేస్తే..

తన ప్రియపుత్రుడైన అభిమన్యుడి మరణంతో కదిలి పోయిన అర్జునుడు కదనరంగం చేస్తుంటాడు. అప్పుడు అర్జునుడిని నిలబెట్టడం ద్రోణుడి వల్ల కూడా కావడం లేదు దుర్యోధ నుడు అసహనంతో ద్రోణుణ్ణి నిందిస్తూ 'నిన్ను సులభంగా దాటుకుని, మిగు కిందా మీదా పడేలా చేస్తూ, ముందుకు సాగుతున్న అర్జునుణ్ణి కన్నెత్తి కూడా చూడా నువ్వు పాండవ పక్షపతివి. వారి సుఖాన్నే కాంక్షి స్తున్నావు. నీ వైఖరి చూస్తుంటే కప్ప గొంతుతో అరిచే పాము అంటారే.. అలా అంత 'రంగంలో ఒకటి. పైకి ప్రదర్శిం చేది ఒకటిగా ఉంది. యుద్ధం చేస్తాను గానీ అర్జును డికి ఎలాంటి హానీ తలపెట్టనని పాండవులలా ఇచ్చావా? అన్నాడు. ద్రోణాచార్యుణ్ణి అలా నిందించిన దుర్యోధనుడి మాటల్లో 'కప్ప పాము వైఖరి' అనే చక్కటి నానుడిని ఉపయోగించాడు తిక్కన. అంతరంగంలో కోరుకుంటూ వారి శ్రేయస్సు ను ఆశిస్తున్నట్టుగా ద్వంద్వ వైఖరిని ప్రదర్శి సూచిస్తుంది. ఈ లోకోక్తి ముద్దుపళని రచించిన 'రాధికాసాంత్వనం' లోనూ కనిపిస శబ్దాన్ని కప్పి అనుకుని భరోసాగా అడుగులు వేయగా, తీరా అది పామని కలిగే విభ్రమం, ఆశాభంగం, భయం, వేదన.. ఈ పోలికలో వ్యక్తమవుతున్నాయి. నేను వినిపించ లేదు కానీ.. కొంత దగ్గర పోలిక ఉన్న 'గోముఖ వ్యాఘ్రం', 'మేక వన్నె పులి' వంటివి ఉన్నాను.

# బజ్జీ బోండా పౌడర్ ఇలా !



అరటికాయ బజ్జీ లాంటివి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తాయి. అందుకోసం పి ద్ధంగా ఉందనుకోండి.. పని మరింత సులువవుతుంది. ఈ మిక్స్ కోసం శనగపిండి కప్పు, దెయ్యప్పిండి అర కప్పు, సోంపూ పొడి చెంచా, కశ్మీరీ రెడ్ చిల్లీ పౌడర్ 2 చెంచాలు, పసుపు, డ్రై జెంజర్ పౌడర్, బేకింగ్ సోడా అర చెంచా చొప్పున, ఇంగువ పావు చెంచా, రుచికి తగినంత తీసుకోవాలి. మిక్సింగ్ బౌల్లో శనగ పిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, సోంపు పొడి, పసుపు, డ్రై జింజర్ టె బేకింగ్ సోడా, ఇంగువ వేసి విస్క్ సాయంతో బాగా కలపాలి. ఈ పౌడర్ను తడిలేని సీసాలో వేసుకోవాలి. ఈ కొలతల ప్రకారం ఎక్కువ మోతాదులో కలపవచ్చు. రెండు మూడు వార లవుంటుంది. ఇంకా ఎక్కువ కాలం కావాలనుకుంటే ఫ్రిజ్లో ఉంచాలి. తగినన్ని నీళ్లతో మరీ గట్టిగా, మరీ జారుగా లేకుండా పిండి కలపాలి. ఇక బంగాళదుంప, వామాకు, తమలపాకు, అరటికాయ.. ఇలా వేటితోనైనా బజ్జీలు వేసుకోవచ్చు.

## ముగ్గులకు ఆహ్వానం

**సూచనలు :** గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు. ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు. మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి. ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి. ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి. మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా** ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80

Gmail: cheli@vaartha.com **కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' మెలోడీ సాంగ్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు. SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హాయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఈరోజు అద్దం ముందు లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ కలగలిపి పాటను మరింత మ్యాజికల్ మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టు గా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రించే పాట ఇది. అద్దం ముందు సాంగ్ హస్బెండ్-వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్‌గా అలరిస్తోంది. ఈ సాంగ్ లో విజువల్స్.. విజువల్ ఫీస్ట్ లా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ-డింపుల్ హాయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నుకపండగలా వుంది.


# 'అన్నగారు వస్తారు' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "అన్నగారు వస్తారు" ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమార స్వామి రూపొందిస్తున్నారు. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో కార్తి. నేను ఊపిరి లాంటి మూవీస్ ఈజీగా చేయగలను కానీ అన్నగారు వస్తారు ఒక ఛాలెంజింగ్ ఫిల్మ్. అయితే రైటర్స్ కు స్వేచ్ఛ ఇచ్చినప్పుడే కొత్త తరహా సినిమాలు వస్తాయి. హీరో, సాంగ్స్, విలన్, ఫైట్స్.. ఇలాంటి ఒక స్ట్రక్చర్ ఉన్న సినిమాలు మన దగ్గరే ఉన్నాయి. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి సినిమాలను చూడం. ఆ పర్ఫెక్ట్ మాస్ కమర్షియల్ మూవీస్ 80, 90 దశకాల్లోనే వచ్చాయి. సీరియస్‌గా కథ కథల పరంగా కొత్తగా సెలెక్ట్ చేసుకోవాలనే ప్రయత్నం నిత్యం చేస్తుంటాను. నటుడిగా నాకు ప్రత్యేకత తీసుకొచ్చేది నా స్క్రిప్ట్ సెలెక్షనే. ఎన్టీఆర్, ఎంజీఆర్ ఇద్దరి కెరీర్స్ లో అక్కడి సినిమాలు ఇక్కడ ఇక్కడి సినిమాలు అక్కడ రీమేక్స్ జరిగాయి. మీరు ట్రైలర్‌లో చూసి ఉంటారు. పారలల్ వరల్డ్ లో జరిగే సూపర్ హీరో సినిమా ఇది. పోలీస్ ఆఫీసర్‌గా సఫారీ డ్రెస్ వేసుకుంటాను. ఆ విషయం జడ్జితో చెబుతాను. దర్శకుడు నలన్ చూపించిన కొత్తదనం ఇది. నేను గతంలో సీరియస్, పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్స్ క్యారెక్టర్స్ చేశాను. హీరోయిన్ కృతిశెట్టి ఆకట్టుకునేలా నటించింది. స్పిరిట్ రీడర్ లా ఆమె కనిపిస్తుంది. ఈ పాత్ర కోసం రీసెర్చ్ చేసి, ప్రిపరేషన్‌తో పర్ ఫార్మ్ చేసింది. ఫస్ట్ సీన్ చూసి నేను ఎంత బాగా నటిస్తుంది అనుకున్నా. హీరోయిన్ అంటే కొన్నిసార్లు గ్లామర్ డాల్ లా ఉండాల్సి వస్తుంది. ఎవరు కొత్త తరహా సినిమా చేసినా కనీసం మన వంతు ప్రోత్సాహం అందించాలి. లేకుంటే కొత్తగా ప్రయత్నించే వారు ముందడుగు వేయలేరు. సత్యం సుందరం లాంటి సినిమాను ఒకవేళ ప్రేక్షకులు ఆదరించ కుంటే మరో సారి అలాంటి సినిమా చేసే ప్రయత్నమే ఎవరు చేయరు కదా. అఖండ 2 రిలీజ్ కన్ఫమ్ కావడం హ్యాపీగా ఉంది. ఆ సినిమా కోసం నేను కూడా వెయిట్ చేస్తున్నా. కె.విశ్వనాథ్ గారి సినిమాలంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాల్లోని భావోద్వే గాలు, పాత్రల చిత్రణ అద్భుతంగా ఉం టాయి. విశ్వనాథ్ గారి సినిమాలు ఎప్పుడు చూసినా మనల్ని ఎంగేజ్ చేస్తుంటాయి.

# 'గుర్రం పాపిరెడ్డి'తో ఎంజాయ్ చేస్తారు:

## డైరెక్టర్ మురళీ మనోహార్



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తు న్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. మా నేటివ్ ప్లేస్ హైదరాబాద్. చిన్నప్పుడు శివ, నాయకుడు లాంటి సినిమాలు చూసిన ప్రభావంతో సినిమా ఇండస్ట్రీ వైపు ఆకర్షితుడిని అయ్యాను. ఇక్కడ ఎంబీఏ పూర్తిచేశాక లండన్ వెళ్లాను. అక్కడి ఫిలిం ఇనిస్టిట్యూట్ లో కోర్స్ చేసి వార్నర్ బ్రదర్స్ సంస్థలో ఎనిమిదేళ్లు వర్క్ చేశాను. ఆ తర్వాత ఇండియాకు తిరిగి వచ్చి డైరెక్టర్ సంపత్‌నందితో వర్క్ చేయడం ప్రారంభిం చాను. ఆయన డైరెక్ట్ చేసిన చాలా మూవీస్ కు నేను వర్క్ చేశాను. 2010 నుంచి టాలీవుడ్ లో ఉన్నాను. సంపత్ నంది సపోర్ట్ తో సింబా మూవీ చేశాను. ఆ సినిమా నా ఫస్ట్ మూవీ. అయితే అది రిలీజ్ కావడంలో ఆలస్యమైంది. అప్పటికే గుర్రం పాపిరెడ్డి ప్రాజెక్ట్ కూడా ఫైనలైంది. సింబా రిలీజ్ ఆలస్యం వల్ల ప్రొడ్యూసర్స్ లో అనేక సందేహాలు ఉండేవి. ఫస్ట్ మూవీ ఎందుకు రిలీజ్ కాలేదు అని అనుకుంటారు కదా. కానీ చివరికి నా విజన్‌ను నమ్మి గుర్రం పాపిరెడ్డి సినిమా చేయడానికి ప్రొడ్యూసర్స్ డిసైడ్ అయ్యారు. ఈ సినిమాకు పూర్ణ కథ అందించారు. మిగతా రైటర్స్, నేను స్క్రిప్ట్ సైడ్ వర్క్ చేశాం. గుర్రం పాపిరెడ్డి సినిమాకు ఫస్ట్ మేము అనుకున్న టైటిల్ పరమపద సోపానం. ఆ తర్వాత ఆ టైటిల్ అంతగా రీచ్ కాదనే ఆలోచనతో గుర్రం పాపిరెడ్డి అని పెట్టాం. మూవీలో నరేష్ అగస్త్య క్యారెక్టర్ పేరు అది. తెలివైన వారు, తెలివితక్కువ వారి మధ్య జరిగిన వార్ ఈ మూవీ కాన్సెప్ట్. తెలివైనవారు తెలివితక్కువ పనిచేసినా, తెలివితక్కువ వారు తెలివైన పనిచేసినా వారి జీవితాలు ఎలా మారుతాయి అనేది హ్యూమరస్‌గా మా సినిమాలో తెరకెక్కించాం.

# 26న రిలీజ్ కు వస్తున్న 'వానర'



అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'వానర' ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'వానర' చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. ఈ రోజు 'వానర' సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ నెల 26న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటిం చారు. ఇప్పటికే విడుదల చేసిన 'వానర' సినిమా ఫస్ట్ లుక్, రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన టీజర్ ను హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో తెరకెక్కిన 'వానర' మూవీ ఇయర్ ఎండ్ హాలీడే సీజన్ లో ఒక డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు థియేటర్స్‌లోకి రాబోతోంది.

## తెర

# 'మోగ్లీ' 13న రిలీజ్



యంగ్ హీరో రోషన్ కనకాల రెండవ చిత్రం మోగ్లీ 2025 రిలీజ్ కు రెడీ అవుతోంది. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఇప్పటికే టీజర్, పాటలు, ట్రైలర్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రం డిసెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా, డిసెంబర్ 13కి వాయిదా వేశారు, అయితే ప్రీమియర్లు 12న ప్రారంభమవుతాయి. ప్రీమియర్ టాక్ సినిమాకు మరింత బెనిఫిట్ కానుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ ఛీర్ ఫుల్ గా కనిపించగా, బండి సరోజ్ కుమార్ ఇంటెన్స్ అవతార్ లో కనిపించారు. లీడ్ పెయిర్ మోడరన్ రాముడు- సీతల్లా చూపుతూ తమ ప్రేమకోసం పోరాటం చేసే జంటగా చిత్రీకరించారు. సరోజ్, రావణుడిని పోలిన ప్రతినాయకుడి పాత్ర. కథ ఈ మూడు పాత్రల మధ్య డైనమిక్ చుట్టూ తిరుగుతుంది. రోషన్ కనకాల ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. మనసు హత్తుకునే ప్రేమకథతో నిండిన ఇంటెన్స్ డ్రామాగా ఉంటుందని హామీ ఇచ్చే అద్భుతమైన యాక్షన్ స్టంట్స్ ఉండబో తున్నాయి. హర్ష చెముడు కీలక సహాయక పాత్రను పోషిస్తున్నాడు.

# 'జెట్లీ' రియా సింఘా ఫస్ట్ లుక్



టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. మేకర్స్ ముందుగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సత్య ఒక విమానం పైన కూర్చుని 'I am done with comedy' అని ప్రజెంట్ చేయడం హిలేరియస్ అనిపించింది. క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ) , హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. భారీ బ్యానర్లు చేతులు కలపడంతో ఇది స్కైలెవెల్ ఎంటర్టైనర్ రాబో తుందనే విషయం స్పష్టమవుతోంది. జెట్లీ తో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. రియా సింఘాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఈరోజు ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ఆమెను స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. విమానం లోపల మండుతున్న పేలుడు మధ్య, చేతిలో తుపాకీ పట్టుకొని కనిపించడం ఆకట్టుకుంది. రితేష్ రానా గత హిట్లకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ సినిమాకి వర్క్ చేస్తుంది. సంగీతం కాల భైరవ, సినిమాటోగ్రఫీ సురేష్ సరంగం, ఎడిటింగ్ కార్తిక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైన్ నార్ని శ్రీనివాస్.

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు



మెరకముడిదాం, డిసెంబర్11, ప్రభాతవార్త

మండలంలో సోమలింగాపురం సచివాలయంను డిపిఓ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయితీ రికార్డులను,హాజర పట్టికను తనిఖీచేయగా అసంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి రాము నాయుడు సచివాలయానికి హాజరు రాకపోవడంతో స్పెషల్ ఆఫీసర్ డిపిఓ మల్లికార్జునరావు సోకాజ్ నోటీస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది పనితీరు పై అసహనం వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న అన్ని సచివాలయాలు ఇకనుంచి సందర్శించడం జరుగుతుం దని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి చందక శ్రీరాములు, పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు...



చీపురుపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ శివార్లలో గల అగ్నిమాపక కేంద్రం వద్ద గురువారం ప్రజా పోలీస్‌గా గుర్తింపు పొందిన ఏ ఎస్ ఐ కామేశ్వర రావు, విద్యార్థి సంఘ నాయకుడు వెంకటేష్ లు సంయుక్తంగా పేద ప్రజలకు ఉచిత వైద్య సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఏ విదంగా అయినా సేవ చేయవచ్చునని నిరూపిస్తూ అందరకు ఆదర్శంగా సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంతో మంది పేద, అనాధ వృద్ధులకు,వికలాంగులకు , రోగులకు ఉచితముగా చీపురుపల్లి ఫైర్ స్టేషన్ వద్ద ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేశారు.బిపి, షుగర్ ,బరువను తనిఖీ చేసి అవసరమైనచో ఫోన్లో తెలిసిన డాక్టర్లను సంప్రదించి వారికి రోగులకు తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా పేద రోగులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఉచిత వైద్య సేవలు అందజేయుటకు అందుబాటులో ఉంటామన్నారు.

## 010 పద్దుపై కార్మికులకు నెల నెల జీతాలు.. ఎంపీడీవో సురేష్



చీపురుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారాధ్యములో నిర్వహించిన మాటా...మంతి కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై ఎంపీడీవో సురేష్ చర్చించారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల జీతాల సమస్యలను ఉపముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో గురువారం పారిశుద్ధ్య కార్మికులు ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు. 010 పద్దుపై ప్రతినెల జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలంటూ చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ సమావేశంలో చర్చించారు. విజయనగరం జిల్లా శాశ్వత పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు, వారికి ట్రెజరీ ద్వారా 010 పద్దుపై నెల నెల జీతాలు వచ్చే విధంగా చర్యలు కొరకు చెప్పడం జరిగింది. ఈ విషయమై శాశ్వత పారిశుధ్య కార్మికులు మండల అభివృద్ధి అధికారి ఐ.సురేష్‌ని పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. జూనియర్ అసిస్టెంట్ ఎన్ రామ్మోహన్రావు, ఈశ్వరరావు, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 60 మందికి ఉచిత నేత్ర పరీక్షలు



చీపురుపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం రావివలస గ్రామంలో సత్యరామ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ ఎస్ఎస్ శిబిరంలో నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం మనవీయత స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి సారథ్యంలో గ్రామ ప్రజలకు కంటికి సంబంధించిన పరీక్షలు సుమారు 60 మందికి జరిపారు. గ్రామంలో ముందుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి కంటి సంబంధిత సమస్యలు వున్నవారిని తీసుకువచ్చి దగ్గరుండి నిపుణులతో పరీక్షలు జరిపించారు. ఈ పరీక్షలలో సుమారు 25 మందికి సస్త్ర చికిత్సలు అవసర మైనట్లు వైద్యులు నిర్ధారించారు. పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ టి. ముకుందరావు, మానవీతా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు, హిస్పిటల్ సిబ్బంది పూజిత, లెనిన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆలిండియా వైశ్య ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుప్తా నియామకం

గరివిడి డిసెంబర్,11 ప్రభాతవార్త

ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ విజయనగరం జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా గరివిడికి చెందిన జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా నియామకం అయ్యారు. ఈ మేరకు ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఆరిశెట్టి సందీప్‌ల నుండి నియామకం ఆదేశాలు జారీఅయ్యాయి. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక విలువలు పరిరక్షిం చేందుకు ఏర్పడిన సంస్థలో తనకు పదవి అందించి బాగ్యస్వామ్యం చేయడం పట్ల గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. కాగా గుప్తాకు ఐవిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పదవి లభించడం పట్ల చీపురుపల్లి నియోజకవర్గ ఆర్య వైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితుడును ఆదుకున్న ఎమ్మెల్సీ..



శృంగవరపుకోట,డిసెంబర్11,ప్రభాతవార్త

మండలంలోని తిమిడి గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నిరుపేదలైన కారుకొండ రాముడు కుటుంబాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆదుకున్నారు. పదివేలు వేల రూపాయల ఆర్థిక సాయం అలాగే నిత్యావసర సామగ్రిని అందించారు. అలాగే వారి వారి కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి స్కీమ్ కూడా మంజూరు చెయ్యాలని స్థానిక రెవిన్యూ, సచివాలయం సెక్రటరీని ఆయన ఆదేశించారు. రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, ఎంపీపీ సండి సోమేశ్వరావు, సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, వబ్బిన సతీష్, ఎంపీటీసీ వాకాడ సింహాచలం, నాయకులు కారుకొండ వెంకటరావు, అప్పల రాజు, పోతయ్య, మజ్జి గంగరాజు, వాకాడ రమణ నీటి సంఘం అధ్యక్షులు వబ్బిన కాటమయ్య, పాల్గొన్నారు.



## మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్సీ..

శృంగవరపుకోట,డిసెంబర్11,ప్రభాతవార్త

మండలంలోని తిమిడి గ్రామ సర్పంచ్ త్రినాదమ్మ ఆధ్వర్యంలో హెల్త్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును సందర్ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు.ఈసందర్భంగా రఘు రాజు మాట్లాడుతూ ప్రజల్లో సీజనల్ డిసీస్‌పై అవగాహన పెంచాలని అలాగే ప్రజలు కూడా మారుతున్న వాతావరణం బట్టి మంచి ఆహారం నీళ్ళు తీసుకోవాలని సూచించారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి,బొద్దాం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యురాలు,సిబ్బంది,గ్రామ నాయకులు వబ్బిన సతీష్, కాటమయ్య, కారుకొండ వెంకటరావు, మజ్జి గంగరాజు, అప్పలరాజు,ఎంపీటీసీ వాకాడ సింహాచలం, రమణ, పోతయ్య, చిన్నయ్య , పిల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవోల ఎన్నికలు నామినేషన్ దరఖాస్తు చేయండి ..

బొబ్బిలి డిసెంబర్ 11 ప్రభాతవార్త

బొబ్బిలి అర్బన్ రూరల్ రాంబద్రపురం మండలంలో గల గైటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరూ ఎన్నిక నేడే దాఖలు చేయాలని అధ్యక్షు సూర్యనారాయణ కార్యదర్శి రామారావు తెలియజేశారు. విడివిడిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలని తెలియజేశారు ప్రెసిడెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైస్ ప్రెసిడెంట్ నాలుగు జాయింట్ సెక్రటరీలు నాలుగు విమెన్ వైస్ ప్రెసిడెంట్లు ఒక ఉమెన్ జాయింట్ సెక్రటరీ మొత్తం 15 కార్యవర్గ సభ్యులు నామినేషన్ 12 ఉదయం 10 గంటలకు నుండి ఎన్జీవో అసోసియేషన్ తాలూకు యూనిట్ బొబ్బిలి నందు దాఖలు చేయాలని తెలియజేశారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు మాస్టర్‌కి ఆహ్వానం



సాలూరు డిశంబర్ 11 ప్రభాతవార్త

గుంటూరులో నందమూరి తారకరామారావు వేదికపై జరగనున్న ప్రపంచ మహాసభలకు ఆహ్వానం అందిందని శ్రీ వెంకట విద్యాగిరి కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు.సాయి శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు. గురువారం ఆనంద వ్యక్తం చేస్తూ తనను మహాసభలకు హాజరు కావాలని కోరుతూ ఆంధ్రసరస్వతి పర్షిత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానపత్రికను పంపారన్నారు.అలాగే జనవరి 3 ఇంకా 4 తేదీలలో ఈ ప్రపంచ మహాసభలు జరుగుతాయని మాస్టర్ క్లారిటీ ఇచ్చారు.అంతే కాకుండా ప్రపంచ మహాసభలకు ఆహ్వానం రావడంపై ప్రముఖ డాక్టర్లు గణేశ్వరరావు, మోహనరావు,పారిశ్రామికవేత్త మండపల్లి వెంకటేశ్వరావు, కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కూనిశెట్టి భీమారావు హర్షం వ్యక్తం చేసారు.

## గరుగుబిల్లి మండలంలో కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవం



గరుగుబిల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన సమావేశంలో కొ-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికల్లో షేక్ యాసిన్ గారు ఏకగ్రీవంగా కొ-ఆప్టెడ్ సభ్యునిగా ఎంపికయ్యారు. తరువాత జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అండ్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొత్తగా ఎన్నికైన కొ-ఆప్టెడ్ సభ్యుడు షేక్ యాసిన్‌కి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. ప్రజా పరిషత్‌లో సమర్థవంతమైన నాయకత్వం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉరిటి రామారావు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, సింహాచలం, సుమన్, నాయకులు మరడాన తవిటినాయుడు, మర్రాపు పురుషోత్తం నాయుడు, అంబటి రాంబాబు, విజయాంకుశం, వెంకట్ నాయుడు, దివాకర్, జగదీష్, ఎంపీడీవో పైడితల్లి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌశల్ పోటీల్లో జిల్లాస్థాయి విజేతగా తనుశ్రీ



నెల్లిమర్ల, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ప్రతిభాన్వేషణ (కౌశల్-2025) జిల్లా స్థాయి పరీక్షల్లో నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని దాడి తనుశ్రీ పోస్టర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ నెల 27, 28 తేదీలలో తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి ప్రతిభాన్వేషణ పరీక్షకు ఆమె హాజరుకా నుంది. జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో జరిగిన కౌశల్ జిల్లా విజేతల బహుమతుల ప్రధానో త్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యంనాయుడు చేతుల మీదగా రూ.1500 నగదు బహుమతి, మెమొంటో, షీల్డ్, ప్రశంసాపత్రాన్ని తనుశ్రీకి అందజేశారు. ఆ విద్యార్థినిని పాఠశాల ప్రధానో పాధ్యాయిని సుసర్ల కామేశ్వరి, ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ విద్యార్థినికి తగిన శిక్షణ, మార్గనిర్దేశం అందించిన గణిత ఉపాధ్యాయులు శివుకు బంగారయ్య, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనులను అభినందించారు. విద్యార్థిని తనుశ్రీ రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి పాఠశాల ప్రతిష్టను మరింతగా పెంచాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ సాఫ్ట్బాల్ పోటీలకు శ్రావణి



బాడంగి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

జాతీయస్థాయిలో జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 సాఫ్ట్బాల్ పోటీలకు పిఎంశ్రీ పాఠశాల బాడంగిలో 10వ తరగతి చదువుతున్న మరడాన శ్రావణి ఎంపికయ్యింది.ఈమె 2026 జనవరిలో నాగపూర్‌లో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 సాఫ్ట్బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ టీం తరపున ఆడనుంది. ఈనెల 6నుంచి 8వరకు గుంటూరు జిల్లా మోదుకూరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్-19 పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందువలన జాతీయస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. ఇదే పాఠశాలకు చెందిన కోరాడ మణికంఠ అండర్ 19 సాఫ్ట్బాల్ పోటీలో స్టేట్ విన్నర్‌గా నిలిచిన విజయనగరం జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించి అందరిమన్ననలు పొందాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణిని, జిల్లా జట్టు విజయంలో కీలక భూమిక వహించిన మణికంఠను, శిక్షణ ఇచ్చిన పిడిలు రాము, రత్నాకర్, లోకేష్‌లను ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉపాధి పనులు కల్పించాలి.... బకాయి బిల్లులు చెల్లించాలి



కురుపాం, డిసెంబర్11ప్రభాతవార్త

గిరిజన గ్రామాలకు అన్నింటికీ ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, గుమ్మలక్ష్మీపురం లో ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గురువారం ఈ సందర్భంగా మాట్లాడుతూ గుమ్మ లక్ష్మీపురంలో లోవు ముఠా ప్రాంతంలో అనేక గ్రామాలకు ఉపాధి పనులు కల్పించడం లేదని వ్యవసాయంలో నూర్పు యంత్రాలు వచ్చిన తర్వాత వరి కోతలు 10 లేదా 15 రోజుల్లోనే పూర్తయ్యాయనిన్నారు. వరి కోతలు లేకపోవడంతో గిరిజనులు కూడా వలసలు వెళ్ళిపోతున్నారు అని కాబట్టి పనులు కల్పించని గిరిజన గ్రామాలకు అన్నింటికీ పనులు కల్పించాలనిన్నారు. 22న మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే గత రెండు నెలలుగా పనిచేసిన వారికి బిల్లులు బకాయిలు చెల్లించలేదని వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద మన్యం జిల్లాను ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ వెయ్యడానికి తీసుకున్నారని దీనివలన కూలీలకు పనులు దొరకడం కష్టమవుతుందని అన్నారు. ఇప్పటికే అనేకమందికి జాబ్ కార్డులు రద్దు చేశారని ఉపాది హామీ నీ ఎత్తి వేయడానికి కూలీలు విసిగిపోయేటట్టు చేసి ఉపాధి పథకాన్ని పూర్తిగా లేకుండా చేయడానికి చూస్తున్నారనిన్నారు. అందులో భాగమే రెండు పూటల పని విధానం, ఫేస్ యాప్, మేట్లుకు ప్రోత్సాహం ఇవ్వకపోవడం, పారలు, తట్టలు, గుణపాలకు మెయింటెనెన్స్ ఖర్చులు ఇవ్వకపోవడం టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వకపోవడం అన్ని రకాలుగా ఉపాధి కూలీలకు ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మండంగి రమణ, కోల్లక అవినాష్ కుమార్, పువ్వులతిరుపతిరావు, బిడ్డక శంకర్రావు, ఆడిట్ కె.గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లి పిహెచ్సి ఆకస్మిక తనిఖీ : జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి



గరుగుబిల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

గరుగుల్లి మండలంలో గరుగుబిల్లి కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఈరోజు అగస్మికంగా పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్లో రోగులను పరిశీలించి వారికి ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారో వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని గదులను పరిశీలించి ఖాళీగా ఉన్న గదులలో ఒక గదిని డ్రెస్సింగ్ రూమ్‌గా వాడుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య సేవలు గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నిర్మించిన భవనాలను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ పనితీరును పరిశీలించి సంతృప్తి చెందారు. వైద్యం చేస్తున్న తీరును, వారు నమోదు చేసిన రిజిస్టర్ పరిశీలించారు.

## పాంచాలిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన



పాచిపెంట, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పాంచాలి గ్రామంలో ఎరువులు పురుగుమందులు వినియోగించకుండా దేశీయ వరి రకాల క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. సిద్ధ సన్నాలు, పాలేకర్ సాంబ, ఢిల్లీ బాస్మతి వంటి రకాలను పూర్తి స్థాయి ప్రకృతి సేద్యం చేసినట్లువ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. పాలేకర్ సాంబరకంలో పంట కోత ప్రయోగం చేయగా ఎకరానికి 18 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. ఈ మూడు రకాలు దేసి వరి రకాలని వీటి దిగుబడిని ప్రస్తుత అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలతో పోల్చకూడదని తెలిపారు. ఈ దేశి పరిరకాలలో తక్కువ గ్లూకోస్ శాతం ఉండడం వలన మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారం అవుతుందని కొవ్వు, సోడియం తక్కువగా ఉండడం వలన గుండె జబ్బులు రాకుండా నివారిస్తుందని బాలింతలకు పిల్లలకు మంచి ఆహారం అవుతుందని వాతావరణంలో జీవ వైవిధ్యం పెరిగేటట్లు చేస్తుందని, వాతావరణ మార్పులను తట్టుకొని నిలబడుతుందని తెలిపారు. మార్కెట్లో వీటి బియ్యం ధర కిలో 200 రూపాయల వరకు పలుకుతుందని కాబట్టి రైతులు తప్పనిసరిగా ఇంటి అవసరాల కోసమైనా దేశీ వరి రకాలు పండించుకోవాలని కోరారు.

## పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాడం మీ బాధ్యత : ఎంపిడివో రత్నం



రామభద్రపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం తరపురం గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి రికార్డు తనిఖీ చేసి తరువాత సచివాలయం సందర్శించి మీ పని తీరు బాగుండాలి అని సూచించారు. ఎంపీడీవో రత్నం ఈరోజు తారాపురం గ్రామపంచాయతీలో జరిగినటువంటి ఉపాధి హామీ కంపోస్ట్ పిట్స్ పరిశీలించారు. తారాపురం సచివాలయం రిజిస్ట్రేషన్ తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రాన్ని రికార్డ్స్ పరిశీలించారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో స్టూడెంట్స్‌కు అవగాహన



సాలూరు డిశంబర్ 11 ప్రభాతవార్త

సాలూరు మండలం జీగిరాం గ్రామంలో పట్టణ డిగ్రీ కాలేజ్ ప్రోగ్రాం ఆఫీసర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనికి ముఖ్య అతిథిగా స్ఫూర్తి మహిళ మండలి డైరెక్టర్ బలగ రాధ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతు సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్స్ సినిమాలు సోషల్ మీడియా ఎక్కువగా ఫాలో చేస్తూ కొంతమంది విద్యార్థులు చదువుకుండా చెడు వ్యసనాల దారి పడుతున్నారన్నారు.అలాగే బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోకుండా ఉండాలని హితువు పలికారు. అంతేకాకుండా చదువుపై ధ్యాస పెట్టి తల్లిదండ్రులకు ఇంకా సమాజానికి అలాగే దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతు దేశ వెన్నుముక లాంటి యువత స్టూడెంట్స్ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు. స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## వెజెన్ బిల్డింగ్‌పై మూడవ రోజు శిక్షణ



కొత్తవలస, డిసెంబర్ 11, ప్రభాతవార్త

కొత్తవలస మండల వెలుగు కార్యాలయంలో ఏపిఎం ఎ.వెంకట రమణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు విజన్ బిల్డింగ్‌పై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం గురువరం జరిగింది. ఎపిఎం మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాలలో ప్రతీ సభ్యురాలు కళ, సంఘం, గ్రామ కలలను (గమ్యాలు) అంతర్గత ప్రణాళికలు తయారు చేయడానికి భాగంగా ఆటలు, పాటలు,పాటలు, చార్ట్లు, గ్రూపు ప్రెజెంటేషన్ ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కార్యక్రమాలు నిర్వహించాలి అని, నాయకత్వ బలోపేతం, మహిళా నాయకుల సామర్థ్యం, పెంపు మొదలగు విషయాలపై తలేయు చేయుచేసిరి. మండల సమాఖ్య అధ్యక్షులు చింతా లక్ష్మి ప్రసన్న, లీగల్ సిసి అబద్దం, సిసిలు అప్పలస్వామి, అప్పలనాయుడు, భారతి, పద్మావతి, వి ఓ ఎ లు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాలపై అవగాహన ర్యాలీ ఎన్ఎస్ఎస్ యూనిట్



బలిజిపేట ,డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండలం బలిజిపేట మండలం పలగర గ్రామంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తరచు జరుగుతున్నటువంటి సైబర్ నార్గాలు, నిరక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ గ్రామ వీధుల్లో ఫ్లాకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రాజెక్ట్ ఆఫీసర్ పి వాష్‌బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు ఇటీవల జరుగుతున్న సైబర్ నేరగాలు అధికం కావడంతో చాలా కుటుంబాలు రోడ్డులు పడ్డాయని భావించి ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామములో ప్రజలు విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బంధం పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పిటిజి స్కూల్‌లో నూతన భవనానికి శంకుస్థాపన : ప్రభుత్వ విప్.జగదీశ్వరి



కురుపాం,డిసెంబర్11ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల పిటిజి బాలికలకుపాఠశాలకు నూతన పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గురువారం చేశారు. ఏ.జుజియుఏ స్కీమ్ కింద రూ.167.50 లక్షల వ్యయంతో ప్రభుత్వం మంజూరు చేసిన నూతన భవనానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన భవనం పూర్తి అయితే విద్యార్థులకు మరింత అనుకూల వాతావరణం లభించి, చదువులో మరింత పురోగతి సాధిస్తారని తెలిపారు. ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదని, ఇలాంటి విద్యాసంస్థల అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కద్రక అప్పలస్వామి, రాష్ట్ర కార్యనిర్వాహణ మహిళా కార్యదర్శి బిడ్డిక పద్మావతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ్ రావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఏకగ్రీవం



మెరకముడిదాం, డిసెంబర్11ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి డివి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యునిగా మెరక ముడిదాం గ్రామానికి చెందిన షేక్ సుభాన్ పేరును మెరక ముడిదాం మండల ప్రాదేశిక సభ్యులు బోనెల గోపి ప్రతిపాదించగా, సోమలింగాపురం మండల ప్రాదేశిక సభ్యులు సిరిపూరి సీతారామ రాజు బలపరిచి నామినేషన్ దాఖలు చేశారు. నిర్ణీత సమయంలో ఒక్క నామినేషన్ మాత్రమే వేయడంతో స్క్రూట్నీ అనంతరం సమర్పించిన పత్రములు సరిగా ఉన్నవని నిర్ధారించి ఎన్నికైనట్లు ప్రకటించారు. షేక్ సుభాన్ చేత ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి డివి మల్లిఖార్జున రావు ప్రమాణస్వీకారం చేపించారు. మండల అధ్యక్షురాలు తాడ్డి కృష్ణవేణి, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, కందుల పార్వతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు, మండల ప్రాదేశిక సభ్యులు పాల్గొన్నారు.

## డీలర్ల సమస్యలపై తహశీల్దార్‌కి ఫిర్యాదు

బొబ్బిలి డిసెంబరు 11 ప్రభాతవార్త

డీలర్ల సమస్యలపై తాసిల్దార్ ఎం.శ్రీనుకు డీలర్ల సంఘం అధ్యక్షుడు గేదెల సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. కమిషన్ మూడు నెలల నుంచి వెయ్యలేదని డీలర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై వాటిని ప్రభుత్వం పరిరక్షణ తీసుకొని సత్వరమే పరిష్కారం చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు మీరు సమస్యలపై తాసిల్దార్ స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు కమిషన్ వెయ్యకపోవడంతో పంచదార సొంత డబ్బు పెట్టి అప్పులు తెచ్చుకొని డీడీలు కట్టవలసి వస్తుందని ప్రభుత్వం స్పందించి కమిషన్ విడుదల చేయాలని అన్నారు.

## ఆటో బోల్తా.. పలువురుకి గాయాలు



కురుపాం, డిసెంబర్11ప్రభాతవార్త.

ఆటో బోల్తా పడి పలువురికి తీవ్ర గాయాలు ఏర్పడ్డాయి. గురువారం డోనుబాయి నుండి సూర్యానగరం గృహప్రవేశం వెళున్న సందర్భంలో రాస్తా కుంటుబాయి గ్రామం కృషి విజ్ఞాన కేంద్రం మలుపు వద్ద ఆటో పడిపోయింది. ఇందులో సుమారుగా 12 నుండి 15 మంది ప్రయాణికులు ఉన్నారు. కొందరికి అక్కడక్కడ గాయాలు అవటం జరిగింది ప్రాణాపాయం మాత్రం జరగలేదు. ఈ ప్రమాదనికి కారణం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నారని ఈ మలుపు వద్ద అసమయానికి ఏ ఒక్క పెద్ద వాహనాలు రాకపోవటం భారీ ప్రాణ నష్టం జరగలేదు అని స్థానికులు ప్రయాణికులు సమాచారం తెలిపి ఉన్నారు. స్టానికి ప్రయాణికులు ఆటో వైపు వెళ్తున్నవారు 108 కి కాల్ చేసి మెరుగైన వైద్యం కోసం కురుపాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి బాధితులని తీసుకువెళ్ళటం జరిగింది.

## సమస్యల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ఫస్ట్ : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి





పార్వతీపురం, నవంబర్ 11, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన వినతులను పరిష్కారం చేయడంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. ఇందుకు కృషిచేసిన జిల్లా అధికారులను కలెక్టర్ అభినందించారు. గురువారం కలెక్టర్ కార్యాలయలో పిజిఆర్ఎస్ వినతులపై కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయిన తర్వాత మరలా పునఃప్రారంభం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల, జిల్లాస్థాయిలో జరిగే పీజీఆర్ఎస్లో వచ్చిన వినతులను నాణ్యతతో కూడిన పరిష్కారం ఉండాలని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారం పట్ల అర్జీదారులు సంతృప్తి చెందాలని సూచించారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించిందని, అలాగే వీటిని ఆడిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతీ అధికారి బాధ్యతగా వ్యవహరించి వినతులను పరిష్కరించాలని అన్నారు. అలాగే అర్జీల పరిష్కారం కొరకు నిర్దేశించిన పట్టిక ద్వారా వివరాలు తెలియజేయాలని స్పష్టం చేశారు. పరిష్కార విషయంలో సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకోవాలని, అంతేగాని కాలయాపన చేయరాదని అన్నారు. సంయుక్త కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



నెల్లిమర్ల, డిసెంబర్ 11, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేటలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి సంబంధించి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మండల సర్వేయర్ చల్లా వెంకటరావు, సర్వేయర్ తుమ్ము అశోక్‌లతో పాటు ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి పార్టీల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.ఎం.నాయుడు, కాళ్ల రాజశేఖర్, తుమ్ము వెంకటరమణ, బోని వెంకటరమణ పాల్గొన్నారు. గ్రామంలో గ్రంథాలయ భావన నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామ పెద్దలతో పాటు, గ్రంథాలయ భవన నిర్మాణం కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే లోకం నాగమాధవికి, తాసిల్దారు కే శ్రీకాంత్‌కు పలుసార్లు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నాగమాధవి ఆదేశాల మేరకు సర్వేయర్ గ్రామానికి చేరుకున్నారు. సర్వేనెంబర్ 105లో ఉన్న పాత యువజన సంఘం భవనాన్ని, సర్వేనెంబర్ 46లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. దీని నివేదికను తాసిల్దార్కు అందజేయనున్నట్లు మండల సర్వేయర్ వెంకట్రావు తెలిపారు.

## నగర పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : చైర్‌పర్సన్ సరోజిని, వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, డిసెంబర్ 11, ప్రభాతవార్త

నగర పంచాయతీలో అన్ని వార్డుల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజినీ, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. నగర పంచాయతీ జరజాపు పేటలో గల 20వ వార్డు సముద్రపు వీధిలో వీఎమ్ఆర్డిఏ నిధులు 9 లక్షల రూపాయల తో, 120 మీటర్లు సిసి రోడ్డుకు, సంతోషి నగర్ వీధిలో, 15వ ఆర్థిక సంఘం నిధులు రెండు లక్షల 50 వేల రూపాయలతో, సిసి రోడ్డు నిర్మాణము అభివృద్ధి పనులుకు వారు గురువారం లాంఛనంగా భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. బంగారు సరోజిని, సముద్రపు రామారావులు మాట్లాడుతూ నెల్లిమర్ల నగర పంచాయతీలో గల 20 వార్డులలో అభివృద్ధి పనులు చేయడానికి అత్యం ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. నగర పంచాయతీకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి ముంజూరైన నిధులతో ఎమ్మెల్యే సహకారం తో, కౌన్సిల్ సభ్యులు ఆమోదంతో, రాబోయే నాలుగు నెలల కాలంలో, మిగిలి ఉన్న సీసీ కాలువలు, సిసి రోడ్లు పనులు, పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ సత్యవతి, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కో ఆప్షన్ సభ్యులు మాత సంధ్య, మాజీ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, బంగారి శంకర్రావు, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, పోలుబోతు, నారాయణ మూర్తి, కనకాల హైమావతి, పలు రాజకీయ పక్షాల ప్రతినిధులు, ఇన్చార్జి కమిషనర్ టీ.జైరామ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


**టెండర్ ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం, పార్వతీపురం మన్యం జిల్లా

R.C.No. 48/2025 తే॥ 10-12-2025

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయమునకు అవసరమైన స్టేషనరీ మరియు ప్రింటింగ్ మెటీరియల్ 2025-26 సం॥నకు సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 12-12-2025 నుండి 20-12-2025 మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరించి అదే రోజు సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల లేదా వారి ప్రతినిధుల సమక్షములో Shield Tender లు తెరవబడును. గడువు తేది తరువాత వచ్చిన ధరఖాస్తులు స్వీకరించబడవు. తేదీ 20-12-2025 లోపు షెడ్యుల్సు కొరకు దరఖాస్తు చేయగోరు అర్జీదారులకు తేదీ 20-12-2025 మ॥ 12గం॥ల వరకు షెడ్యుల్సు సరఫరా చేయబడును. షెడ్యులు ఒక్కంటికి రూ. 50/- చొప్పున చెల్లించి షెడ్యులు పొందవలెను. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు.

సం/- కార్యదర్శి

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం

## ఈ నెల 18న శ్రీకాకుళం పట్టణ ఎన్జీజీఓ కార్యవర్గం ఎన్నిక

**శ్రీకాకుళం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

స్థానిక ఎన్జీజీఓ హోంలో ఈ నెల 18న శ్రీకాకుళం పట్టణ తాలుకా ఎన్జీజీఓ కార్యవర్గం ఎన్నికలు జరగనున్నట్లు జిల్లా ఏపీ ఎన్జీజీఓ అధ్యక్షులు హనుమంతు సాయిరాం, కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ ఈ నెల 12న నామినేషన్లతో మొదలవుతుందని, 13న నామినేషన్ల విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నెల 18న ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల అధికారిగా ఆర్.వేణుగోపాల్ (జిల్లా ఉపాధ్యక్షులు, ఏపీఎన్జీజీఓ (శ్రీకాకుళం), సహాయ ఎన్నికల అధికారిగా ఏజేఎం రాధాకృష్ణ (జిల్లా సంయుక్త కార్యదర్శి, ఏపీఎన్జీజీఓ (శ్రీకాకుళం) వ్యవహరించనున్నారని వెల్లడించారు. జిల్లాలో జరిగిన 12 తాలుకా ఎన్నికలు సజావుగా సాగాయని, ఐక్యతకు మారుపేరుగా నిలిచాయని, సంబంధిత కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తన తరఫున ఉద్యోగులకు కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇదే స్పూర్తి పట్టణ కార్యవర్గ ఎన్నికలలో చాటుదామని, ఇక్కడ కూడా ఏపీ ఎన్జీజీఓ సభ్యత్వం ఉన్న అన్ని శాఖల ఉద్యోగులూ పాల్గొని, సుహృద్భావ వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హనుమంతు సాయిరాం పిలుపు నిచ్చారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



**కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

విద్యార్థుల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి యాప్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టెక్కలి డివిజన్ ఇన్‌చార్జ్ ఎం.గిరిధర్ ద్రాక్షాయణి అన్నారు. అమె గురువారం మండలం కొత్తపల్లి శివం హైస్కూల్‌లో శక్తి 4 యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ నౌపడ రామారావు, డైరెక్టర్ దుబ్బ శివాజీ నాయులు, ప్రిన్సిపాల్ రామగోపాలరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి .. శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే జయకృష్ణ

**సీతంపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



సీతంపేట గ్రామానికి చెందిన ఎస్.చంద్రశేఖర్ (24) బుధవారం రాత్రి జరిగిన ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఐటీడీఏ నుంచి సీతంపేటలో ఎస్టీ వీధిలో ఉన్న తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపుతప్పి రహదారిపై పడిపోయాడు. తలకు బలమైన గాయాలు తగలడంతో అంబులెన్స్‌లో సీతంపేట ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా మెరుగైన వైద్యం నిమిత్తం శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం 4.20 గంటల సమయంలో మృతి చెందినట్లు ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. మృతుడు చురుకైన జనసేన కార్యకర్తగా పనిచేస్తుండడంతో ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్మశాన వాటిక వద్దకు వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు అభిమానులు తరలివచ్చారు.

## హమ్మయ్య... ఎట్టకేలకు కల్వర్టు బాగు చేశారు..



**వీరఘట్టం, డిసెంబరు 11 ప్రభాతవార్త**

హమ్మయ్య... ఎట్టకేలకు కల్వర్టును బాగు చేసి ప్రజల మార్గానికి సుగుమం చేశారు పంచాయతీ అధికారులు. వార్త దినపత్రికలో గత నెల 19న 'మరీ ఇంత నిర్లక్ష్యమా' అనే శీర్షికతో కథనం వెలువడింది. అయితే అప్పట్లోనే పంచాయతీ పాలకవర్గం, అధికారులు తీవ్రంగా స్పందించినప్పటికీ గుత్తేదారులు అందుబాటులో లేకపోవడంతో కొద్దిగా జాప్యం జరిగిందంటూ వారు చెబుతూ, గత మూడు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమై ఎట్టకేలకు కల్వర్టుపై పలకలు వేస్తూ రహదారి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వాటిని నిర్మించారు. హమ్మయ్య... వార్త పుణ్యమా అంటూ తమ ఇబ్బందులు తీరాయని లెంక వీధి, సెగడివీధి, పప్పల వీధి, సొండివీది, గౌడవీది తదితర వీధుల ప్రజలు ఈ సందర్భంగా వార్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇళ్ల పట్టాల కోసం స్థల పరిశీలన



**సంతబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు పంచాయితీ సుగ్గువానిపేట గ్రామంలో ఇళ్ల పట్టాలు మంజూరు కోసం ప్రభుత్వ స్థలాన్ని తహశీల్దార్ హేమ సుందరరావు గురువారం పరిశీలించారు. ఈ పంచాయతీ నుండి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని దరఖాస్తులు రావడంతో తహసిల్దార్ స్పందించారు. స్థలాన్ని పరిశీలించి సర్వే నెంబర్, ఎంత విస్తీర్ణం, ఏ పరిధిలో ఉందో వివరాలను సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు ఆర్ఐ చంద్రమౌళి, సిబ్బంది ఉన్నారు.

## కూటమి హయాంలో పల్లె గ్రామాలకు మహర్దశ

**కంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధితో పల్లె గ్రామాలకు మహర్దశ పట్టిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. గురువారం కంచిలి మండలం పోలేరు పంచాయతీ కొండ పోలేరు గ్రామంలో తారు రోడ్డు పనులను ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రహదారులు దారుణంగా తయారై ప్రజలు వాహన చోదకులు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు మాసాల్లోనే రాష్ట్రంలో రహదాలకు నిధులు మంజూరు చేసి రహదారులన్నీ మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయించారని ఆంధ్ర రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డ హరిబాబు, హరికృష్ణ, కేశవరావు, వాసు, బి.పూర్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## పంట వ్యర్థాలను కాల్చొద్దు

**రణస్థలం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



పంట వ్యర్థాలను కాల్చడం వలన నేలకు, అటు పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు అన్నారు. గురువారం మండలంలో వివిధ గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలించి ఖరీఫ్ సీజన్లో వరి పంట కోసి నూర్పిడి తర్వాత మిగిలే వ్యర్థాలు పంట పొలాల్లో కాల్చకూడదని దాని వలన పర్యావరణానికి హాని జరుగుతుందని, నేలలో కార్బన్ శాతం తగ్గుతుందని పంట అవశేషాలను కాల్చడం ద్వారా వచ్చే దూళి, పొగ వలన మానవాళికి శ్వాసకోస సమస్యలు వస్తాయి. నేల ఉపరితలం నుండి ఒక సెంటీమీటర్ లోపు వరకు ఉష్ణోగ్రత ఎనిమిది డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీరియా ఫంగస్ నాశనం అవుతుంది. కాల్చి వేయడం వలన వెలువడే కార్బన్ డయాక్సైడ్, మిథైన్, నైట్రస్ ఆక్సైడ్ వలన వాతావరణంలో వేడి అధికమవుతుంది. పంట వ్యర్థాలు కాల్చడం వలన నేల ఉపరితలంలో నత్రజని, భాస్వరం, పొటాష్, సేంద్రీయ కర్బనం నష్టపోతామని రైతులకు సూచించారు. నేలలో తేమను పరిరక్షించే దిశగా మల్చింగ్‌గా ఉపయోగపడుతుంది. అలాగే పంట అవశేషాల్లో విలువైన ఎన్.పి.కె తో పాటు సూక్ష్మ పోషకాలు ఉంటాయని డాక్టర్ రెడ్డీస్ పంట వ్యర్థాల నిర్వహణ సమన్వయకర్త బి.అరుణ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్త కె.శివకేష్, పి.రమణ, రైతులు పాల్గొన్నారు.

## పాతపట్నం ఎమ్మెల్యేకు గిరిజన సమస్యలపై మండల జనసేన నాయకులు వినతి




**మెళియాపుట్టి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

పాతపట్నం ఎమ్మెల్యే కార్యాలయంలో గిరిజన సేన నాయకులు లక్ష్మీపురం కిరణ్‌కుమార్ మండలంలో గల పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. అందులో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన డి.ఆర్. డిపో భవనాలు, నెలబొంతు నుండి గొట్టిపల్లి, నందవ నుండి భరణికోట రహదారుల మరియు తాగు నీటి సమస్యలు వివరించారు. సమస్యలపై సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి చరవాణి ద్వారా తీసుకుని వెళ్లి సత్వరమే పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకున్నారు.

## పర్యావరణ అవగాహనను పెంపొందించడమే సిక్కోలు హరిత మహోత్సవం

**జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు**

**ఆమదాలవలస, డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**




శ్రీకాకుళం పట్టణంలోని 18 ఫీట్ రోడ్డు వద్దనున్న బృందావన్ కళ్యాణ మండపంలో మూడు రోజులుగా జరుగుతున్న సిక్కోలు హరిత మహోత్సవం చాలా అద్భుతంగా ఉందని జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ బుడుమూరు సూర్యారావు అన్నారు. గురువారం శ్రీకాకుళం అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో మిల్లెట్ ఫుడ్, టెర్రస్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్స్, హ్యాండ్లూమ్స్, ఇంప్రెస్డ్ ఆయిల్స్, ఇత్తడి వస్తువులు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, హోం మేడ్ ఆర్గానిక్ ఫుడ్స్ వంటి విభిన్న విభాగాలు 51 పైగా స్టాల్స్ ప్రదర్శించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా పర్యావరణం, ఆరోగ్యం, సహజ జీవన విధానాలు ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంత అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నగర వైద్యులు, వక్తలు, ప్రముఖులు, అధికారులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానికులు పాల్గొన్నారు.



## రైల్వే స్టేషన్‌లో లైటింగ్ సొగసులు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త**

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో నూతన లైటింగ్ సొగసులు ఆకట్టుకుంటున్నాయి. 1వ నెంబర్ ప్లాట్ ఫారంపై ట్రైన్ ఎక్కే సమయంలో దిగే సమయంలో రాత్రి వేళల్లో ప్రయాణీకులు ఇబ్బందులు పడకుండా అండర్ లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. స్టేషన్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ పనులు కొత్త అందాలను తీసుకు వస్తున్నాయి.

## సంతకవిటి చేరుకున్న పోలీస్ అభ్యుదయ సైకిల్ యాత్ర



**సంతకవిటి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

పోలీస్ అభ్యుదయ సైకిల్ యాత్ర మన్యం జిల్లా పాలకొండ నుంచి విజనగరం జిల్లా రేగిడి ఆమదాలవలసలోకి ప్రవేశించినందుకు గాను చీపురుపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రాఘవులు, రాజాం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, రేగిడి ఆమదాలవలస ఎస్సై బాలకృష్ణ స్వాగతం పలికారు. అనంతరం ఉంగరాడ మెట్ట నుంచి మెయిన్‌రోడ్డు గుండా సంతకవిటిలోకి ప్రవేశించగా జిఎంఆర్ఐటి మెయిన్ గేట్ ఎదురుగా గల నాగావళి ఐటిఐ కాలేజ్ వద్దకు రాగా చీపురుపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రాఘవులు, రాజాం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, సంతకటి ఎస్సై గోపాలరావులు పాల్గొని ఈ సైకిల్ ర్యాలీ ఎప్పటి వరకు 850 కిలోమీటర్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్ఐ మధుసూదనరావు

**పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ మధుసూదనరావు సూచించారు. పాతపట్నం ప్రధాన రహదారిపై గురువారం ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలు పరిశీలించారు. అలాగే ప్రధాన రహదారిపై టూవీలర్ వాహనాలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ చేయాలని, రద్దీగా ఉండే ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదల చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలి : ఏపీటీఎఫ్



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

వివిధ రకాల యాప్స్ నిర్వహణ, 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ, విద్యాశక్తి వంటి వివిధ రకాల కార్యక్రమాలు వలన ఉపాధ్యాయులు ఒత్తిడికి గురౌతున్నారని, కావున ఉపాధ్యాయులకు ఒత్తిడి తగ్గించాలని ఎపీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి.అనంతాచార్యులు డిమాండ్ చేశారు. ఇచ్ఛాపురం మండలంలో ఉన్నత పాఠశాలలను ఎపిటిఎఫ్ బృందం సందర్శించింది. ఉపాధ్యాయల సమస్యలు పరిష్కారం గూర్చి ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాధంలకు వినతి పత్రం అందించారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలి. నాడు నేడులో అసంపూర్తిగా ఉన్న పాఠశాలల్లో నిర్మాణాలు పూర్తి చేయాలి. డీఎస్సీ 2025లో నియమించిన ఉపాధ్యాయల జీతాలు చెల్లింపునకు కృషి చేయాలి. మండపల్లి, కొళిగాం, భిర్లంగి, రత్తకన్న ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను నివారించుటకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్‌ను నియమించాలి. ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సత్యమయ్య, జి.ఉమాశంకర్‌లతో పాటు పి.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, వైకాపా సీనియర్ నాయకులు మామిడి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు గురువారం పాతపట్నం నవజీవన్ అనాధ ఆశ్రమంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారులతో కేక్ కట్ చేయించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

## శ్రీముఖలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.8,10,214లు



**జలుమూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

మండలంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి ధర్మ హుండీని గురువారం లెక్కించగా రూ.8,10,214ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో టి.ఏడుకొండలు పేర్కొన్నారు. ఈ ఆదాయం 74 రోజులకు గాను వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపు దేవాదాయ సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు పర్యవేక్షణకు మందస గ్రూపు దేవాలయం కార్యనిర్వహణాధికారి ఎస్.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు, సిబ్బంది, అర్చక సంఘం ప్రెసిడెంటు ఎస్వి చలం పాల్గొన్నారు.

## అగ్నివేర్‌లో ఎంపికైన కాళీ, జీవన్‌లకు సన్మానం

**కంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



భారత సైనిక దళంలో సైనికులు కోసం నిర్వహించిన ఎంపికలో (అగ్నివేర్) కంచిలి మండలం బూరగాం గ్రామంనకు చెందిన బర్రి కాళీ(జనరల్ డ్యూటీ), బర్రి జీవన్(టెక్నికల్) ఎంపికైన సందర్భంగా గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ ఆధ్వర్యంలో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన మాజీ సర్పంచ్ ప్రతినిధి మద్దు వెంకటేశ్వర రావు, బర్రి నాగేష్ మాట్లాడుతూ వీరిద్దరు దేశ రక్షణ, సమగ్రత తమ ధ్యేయంగా భావించి, ఎంతో ఓర్పు, పట్టుదల, కృషి మరియు సహనంతో పట్టు వదలని విక్రమార్కుడిలా కష్టాన్ని, ఇష్టంగా మార్చుకొని పోస్టు సాధించారని అన్నారు. గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంనకు చెందిన బర్రి జీవన్, బర్రి కాళీ యొక్క తల్లిదండ్రులు నిరక్షరాస్యులు, గొర్రెలు కాసుకుంటూ, వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని, వీరిద్దరిని గ్రామంలో యువత అంతా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. యాదవ కుల సంఘం కోనారి శ్రీ, దొక్కరి సూర్యనారాయణ, బర్రి ఢిల్లీరావు, గుర్రు తిరుపతి పాల్గొన్నారు.




## సీనియర్ పాత్రికేయులు నిరంజన్ పట్నాయక్ మృతి


**పాతపట్నం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

పాతపట్నం మండల సీనియర్ పాత్రికేయులు, విశేష ఆధ్యాత్మిక సేవకులుగా గుర్తింపు పొందిన తోణంగి నిరంజన్ పట్నాయక్ అనారోగ్య కారణంగా గురువారం మృతి చెందారు. ఆయన అకాల మరణం పట్ల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరంజన్ పట్నాయక్ పాత్రికేయ వృత్తిలో సుమారు రెండున్నర దశాబ్దాలకు పైగా పనిచేసారు. నిత్యం ప్రజాసమస్యలపై తన కలాన్ని ఝుళిపించారు. పాత్రికేయ వృత్తితో పాటు ఆధ్యాత్మిక సేవకు మారుపేరుగా నిలిచారు. ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నం ఇలవేల్పు శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి మాలధారణ దీక్షలను పాతపట్నంలో 2014 సంవత్సరంలో తొలిసారిగా ధరింపచేసి శాశ్వత సన్నిధానం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు ప్రతి యేటా మాలాధరణలు భక్తులతో కొనసాగిస్తూ వచ్చారు. స్థానిక ఇందిరమ్మ కాలనీ సమీపంలో నీలమణి దుర్గ అమ్మవారి ప్రశాంత మందిరాన్ని, పలు దేవతా ఆలయాల సమూహాన్ని నిర్మించి ప్రతి యేటా వారోత్సవాలు నిర్వహించేవారు. అలాగే ప్రహరాజపాలెంలోని స్వయంభూ శ్రీ మంజునాధేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలోనూ ఆయన విశేష కృషి చేశారు. నిరంజన్ పట్నాయక్ మృతితో పాతపట్నం మహోన్నత విలువలు కలిగిన పాత్రికేయుడిని, గొప్ప ఆధ్యాత్మిక సేవకుడిని కోల్పోయింది.

## సచివాలయ అధికారులు సమయపాలన పాటించాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త: సచివాలయ అధికారులు సమయపాలన పాటించి తమకు అప్పజెప్పిన బాధ్యత సక్రమంగా నిర్వహించాలని టెక్కలి డీఎల్‌పీవో అరివేలు మంగమ్మ అన్నారు. అమె గురువారం కోటబొమ్మాళి 1,2 సచివాలయాలను సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయ అధికారులు పనితీరు కొంత అసంతృప్తిగా ఉందని వెంటనే మెరుగుపర్చుకోవాలని లేకుంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆమె వివరించారు. పంచాయతీ కార్యదర్శి చింతాడ సన్యాసిరావు, వీఆర్వో రంగస్వామి పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు పరామర్శ

**కంచిలి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

కంచిలి మండలం బోగాబెణి పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు గుమ్మడి రామయ్య మాతృమూర్తి గుమ్మడి మహాలక్ష్మమ్మ (90) ఇటీవల అనారోగ్యంతో స్వర్గాప్రాప్తి పొందారు. గోకర్ణపురం పంచాయతీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు యారాడి ఆనందరావు మేనల్లుడు శీర సాయికుమార్ (27) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి, వారి కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన వారిలో కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ దుర్గాసి ధర్మారావు, జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, ప్రధానకార్యదర్శి మద్దు వెంకటరావు, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు పలికల జయరాం, మండల వైఎస్సార్‌సీపీ యువజన అధ్యక్షులు మద్దు అభి యాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి ప్రకాష్ చంద్ర పండా, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దుబ్బ లోకనాథం, డొక్కర మోహన్ రావు, మట్ట తెజేశ్వరరావు, సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ బొండాడ వైకుంఠరావు, వంకల జయరాం, వంకల దుర్యోధన, మాజీ ఎంపీటీసీ గుమ్మడి చంద్రయ్య, గుమ్మడి వెంకటరావు, గణప రామారావు, వంకల గణపతి, రమేష్ గౌడో, శ్రీకాంత్ గౌడో తదితర పెద్దలు, యువకులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలి

**రైతులకు మద్దతు ధర కల్పించాలి...రైతులకు ఆర్.ఎస్.కెలు మరింత సులభతరం కావాలి..**

**ఆకస్మిక తనిఖీల్లో స్పష్టం చేసిన జేసీ యశ్వంత్ కుమార్ రెడ్డి**



**వీరఘట్టం డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ధాన్యం రాకపోకలు, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బంది, మిల్లర్లపై ఉందని, ధాన్యం నాణ్యత ఆధారంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని అన్నారు గురువారం మండలంలోని నడిమికెల్లలో ఉన్న రైతు సేవా కేంద్రం (ఆర్.ఎస్.కె) మరియు ధాన్యం సేకరణ కేంద్రాలను (పీపీసీ) జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ధాన్యం కొనుగోలు పరిస్థితులు, రైతులకు అందుతున్న సేవలు, తూనిక యంత్రాల పనితీరు, ధాన్యం నాణ్యతా పరీక్ష ప్రక్రియ, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు మరింత సులభతరం కావాల్సిన అవసరాన్ని జేసీ స్పష్టం చేశారు. ధాన్యం రాకపోకలు, చెల్లింపుల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలని సంబంధిత విభాగ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ఈ నెల 15న ఐటీడీఏ ఎదుట ఉపాధ్యాయుల నిరసన

**సీతంపేట డిసెంబర్ 11 ప్రభాతవార్త**

ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రాత్రి బస చేయాలని ఐటీడీఏ పీవో ఒత్తిడి తీసుకురావడం నిరసిస్తూ ఈ నెల 15న యుటిఎఫ్ ఆధ్వర్యంలో సీతంపేట ఐటిడిఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి బస చేసిన ఉపాధ్యాయులు రాత్రి 9 గంటలకు 12 గంటలకు ఉదయం ఆరు గంటలకు ఫోటోలు పెట్టాలని ఐటీడీఏ పీవో ఆదేశించడం పట్ల ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. రాత్రి 11గంటల సమయంలో ఐటీడీఏ పీవో తనిఖీలు చేసి ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని దీన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.రమేష్ కె.భాస్కరరావు కె.కృష్ణ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## చొక్కాకుల బంధ తొలగించడంతో కక్ష సాధింపుతో అగ్నికి ఆహుతి అవుతున్న వరి కుప్పలు

**-గ్రామస్తులు, రైతులు ఆరోపణలు...?**

**ఆముదలవలస, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**



ఆమదాలవలస మున్సిపాలిటీ శ్రీకాకుళం రూరల్ మండలం ఆరో వార్డు సప్త పురాలు చింతాడ రెవెన్యూ పరిధి కె.మన్నయ్యపేట గ్రామంలో సువ్వారిస్వామి నాయుడు, కూన మోహనరావు, రాములు వీరిద్దరు రైతులువి సుమారు 90సెంట్లు వరి కుప్పలు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కక్ష సాధింపుతో రాత్రి వేళల్లో నిప్పు పెట్టడంతో వరి కుప్పలు అగ్నికి ఆహుతి అయ్యాయి. తెల్లవారుజామున స్థానికులు రైతు కుటుంబానికి తెలియపరచడంతో రైతులు వరి కుప్పలు కాలడం చూసి అక్కడకక్కడే కుప్పకూలిపోయారు. అలాగే రైతులు సమాచారం ఇవ్వడంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే స్పందించి వరి కుప్పల మంటలను ఫైర్ ఇంజిన్ సహాయముతో అదుపు చేశారు. అలాగే రైతులు ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై టి.శ్రీనివాసరావు దహనమైన వరికుప్పలను పరిశీలించి దర్యాప్తు చేస్తామని రైతులకు తెలియజేశారు. అలాగే ఎవరిమీదైనా అనుమానం ఉంటే ఫిర్యాదు ఇవ్వండని సూచించారు. గతంలో కూడా గురుగుబెల్లి రాజశేఖర్‌కు చెందిన దాదాపు 60 సెంట్లు వరి కుప్పలను కాల్చివేశారు. అప్పట్లో రైతు రాజశేఖర్ పలు అనుమానాలు మీద ఫిర్యాదు చేసినప్పటికీ ఇంతవరకు పోలీసుల చర్యలు చేపట్టలేదు. ఈ ఏడాది కూడా వరి కుప్పలు అగ్నికి ఆహుతి అవ్వడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు చొక్కాకుల బంద 290 సర్వే నెంబర్ గల ప్రభుత్వ స్థలం కబ్జా గురి కావడంతో మన్నయ్యపేట గ్రామస్తులు సంతకాలు సహకారంతో ఫిర్యాదు మేరకు అధికారుల సమక్షంలో కబ్జాను తొలగించారు. అప్పటినుండే గ్రామంలో ఇటువంటి సంఘటన జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీస్ యంత్రాంగం స్పందించి కబ్జాదారులపై సమగ్ర విచారణ చేపడితే నిందితులు దొరికే అవకాశాలు ఉన్నాయని రైతుల కోరుతున్నారు. ఎప్పటికైనా జిల్లా ఎస్పీ వీటిపై దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలని ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

## మాదకద్రవ్యాల వాడకాన్ని నిషేధిస్తూ పోలీసులు అభ్యుదయ సైకిల్ ర్యాలీ



**రాజాం, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

మాదకద్రవ్యాలు వాడుకాన్ని నిషేధిస్తూ సుమారు 900 కిలోమీటర్లు ప్రయాణించి రాజాం చేరుకున్న అభ్యుదయ సైకిల్ ర్యాలీ బృందానికి రాజాం పోలీసులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భం గా చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు గురి కాకుండా ఉండడం కోసం, వాటి వలన కలిగే రుగ్మతలు గురించి ఈ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే యువత డ్రగ్స్ బారినపడి నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు టౌన్ సిఐ అశోక్ కుమార్, రూరల్ సీఐ ఉపేందర్, పెద్దఎత్తున యువత పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్, జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**జలుమూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



జిల్లాస్థాయి గ్రిగ్స్ పోటీలకు ఏపీ మోడల్ స్కూల్ కరవంజి, జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు తెలిపారు. గురువారం మబగాంలో నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీలలో పిఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ కరవంజి జూనియర్ కబాడీ విభాగంలో ప్రథమ స్థానం, శ్రీముఖలింగం జూనియర్ విభాగంలో వాలీబాల్ ఆటలో ద్వితీయ స్థానం సాధించి శ్రీకాకుళంలో జరగబోవు జిల్లా స్థాయి గ్రిగ్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కరవంజి, శ్రీముఖలింగం పీడీలు వినోద్ కుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజ నిర్మాణమే జెండా రిసోర్స్ సెంటర్ లక్ష్యం



**కోటబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

లింగ వివక్షత లేని సమాజ నిర్మాణమే జెండా రిసోర్స్ సెంటర్ లక్ష్యమని, సమాజంలో స్త్రీ పురుష బేధం లేకుండా అందరూ సమానత్వంతో ఉండాలని రాష్ట్ర కళింగ కోమటి ఛైర్మన్ బోయిన గోవిందరాజు అన్నారు. గురువారం మండల సమైక్య కార్యాలయంలో జరిగిన జండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ వలన కుటుంబ తగాదాలు పరిష్కారంతోపాటు భార్యాభర్తల మధ్య వివాదాలకు కూడా కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించబడును. ఈ జెండర్ రిసోర్స్ సెంటర్‌లో మండల సమైక్యతో పాటు పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్, విద్య, ఆరోగ్యం మొదలైన డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని వినియోగించుకొని సమాజంలో మంచి జరగాలని గ్రామస్థాయిలో గ్రామ సంఘాలు పూర్తి బాధ్యత తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, పిఏసిఎస్ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, కర్రి అప్పారావు, సౌడాము ఎంపీటీసీ పి.సింహాచలం, జిల్లా సమైక్య అధ్యక్షులు పంగ భానుమతి, మండల సమైక్య అధ్యక్షులు మెండ సుశీలమ్మ, డిపిఎం నారాయణరావు, ఏపీఎం సూర్యనారాయణ, మండల స్థాయి నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వగ్రామానికి వస్తూ ట్రైన్‌లో మత్స్యకార యువకుడు మృతి ..గెద్దలపాడులో విషాద ఛాయలు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం లక్కివలస ఎంపీటీసీ చింతల రాజులు కుమారుడు చింతల సంతోష్(26) అనే మత్స్యకార యువకుడు స్వగ్రామానికి వస్తూ రైలులో వస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో గురువారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే పీజీ జియాలజిస్ట్ విభాగంలో హిమాచల్ ప్రదేశ్‌లో చదివాడు. కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడినుంచి స్వగ్రామం గెద్దలపాడు గ్రామానికి రావడానికి బుధవారం ట్రైన్‌లో బయలుదేరారు. మార్గమధ్యంలో గురువారం ఉదయం నాగపూర్ సమీపంలో వచ్చేసరికి రైల్లో గుండెపోటుతో రావడంతో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు మరణ వార్త తెలియడంతో తండ్రి చింతల రాజులు అతని భార్య ఆదిలక్ష్మి కన్నీరు మున్నీరుగా ఏడ్చారు. చేతికి అంది వచ్చిన కొడుకు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు రోధనలతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుతుందని స్థానికులు అంటున్నారు.

12-12Pg8exHMNWJQE.qxd:12-12Pg8exHMNWJQE.qxd 1/1/02 6:17 AM Page 1





# ధర్మవరంలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

● ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్, మంత్రి సత్యకుమార్ హాజరు ● విద్యార్థిని విద్యార్థులకు 1098 సైకిళ్లు పంపిణి

అనంతపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో: అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్రలో భాగంగా దేశంలోనే పట్టు చీరల ఉత్పత్తికి ప్రసిద్ధిగాంచిన శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మాజీ ప్రధానమంత్రి భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర బిజెపి, టిడిపి, జనసేన నాయకులు హాజరయ్యారు. ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సారధ్యంలో వాజ్‌పేయి శత జయంతోత్స వాలను పురస్కరించుకొని 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సుపరిపాలన యాత్రలు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టారు. అందులో భాగంగా ఈ బస్సు యాత్ర ధర్మవరం పట్టణ నుంచే ప్రారంభించడమే కాకుండా మొదటిసారిగా వాజ్‌పేయి విగ్రహాన్ని ధర్మవరంలోని కాలేజీ సర్కిల్‌లో గురువారం అట్టహాసంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆవిష్కరింపజేయడం విశేషం. అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మడకశిర టిడిపి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డితోపాటు పలువురు కూటమి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సందింటి శ్రీనివాసులు, చిరంజీవి రెడ్డి, లలిత్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కుమార్తె సంస్కృతి స్వచ్ఛంద సంస్థ పేరుతో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు 1098 సైకిళ్ళను ధర్మవరం హైస్కూల్ మైదానంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## గాయని చిన్నారి సాధ్యకు సిఎం అభినందనలు



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: అంతర్జాతీయ వేదికలపై చిన్నతనంలోనే శ్రావ్యంగా పాటలు పాడుతూ పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న గాయని సాధ్యను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. చిన్నారి సాధ్య, ఆమె తల్లిదండ్రులు స్వైరా, సిరి కృష్ణ సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. చిన్నారి గాయని సాధ్య వివిధ దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చి ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కించుకుందని ఆమె తల్లిదండ్రులు సీఎంకు వివరించారు.

సోలో ప్రదర్శనలలో సాధ్య విజయాలు సాధించిందని.. యార్క్ యూనివర్సిటీ, హార్వర్డ్ యూనివర్సిటీ, శాన్ ఫ్రాన్సిస్కో ఒపెరా హౌస్ వంటి పలు అంతర్జాతీయ వేదికలపై ఆమె ఏడు సార్లు ప్రథమ స్థానం, ఏడు సార్లు ద్వితీయ స్థానం, రెండు సార్లు తృతీయ స్థానాల్లో విజయం సాధించిందని ఆమె తల్లిదండ్రులు సీఎంకు తెలిపారు. వీటితో పాటు మూడు గౌరవప్రదమైన బహుమతులు, మూడు ప్రత్యేక బహుమతులు కూడా సొంతం చేసుకుందని చెప్పారు. ఇప్పటివరకు మొత్తం 22 ప్రదేశాల్లో 22 ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ పాటల పోటీల్లో పాల్గొందని... ప్రతిచోటా అవార్డులు సొంతం చేసుకుందని వివరించారు. అలాగే యూరో ఎలైట్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్, కెనడియన్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్, రాయల్ మాస్ ఇంటర్నేషనల్ మ్యూజిక్ కాంపిటీషన్ వంటి అగ్రశ్రేణి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని సాధ్య తన ప్రతిభను చాటుకుందని సీఎం దృష్టికి ఆమె తల్లిదండ్రులు తీసుకెళ్లారు. చిన్నారి సాధ్యను సంగీతంలో రాణించేలా ప్రొత్సహిస్తున్న ఆమె తల్లిదండ్రులను సీఎం అభినందించారు. కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన కాటూరు మెడికల్ కాలేజి, హాస్పటల్ అధినేత మనుమరాలైన సాధ్య మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షి ంచారు.



## రాయచోటిలో రోడ్లకు మహర్దశ

● 12 గ్రామాలు... 38.08 కిలోమీటర్లు... రూ.21.16 కోట్లు

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు రోడ్లను మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కి రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 38.08 కిమీ మేరకు 12 గ్రామీణ రహదారులకు రూ.21.16 కోట్లు పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేసింది. రహదారుల మంజూరుకు కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అమరావతిలో డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కల్యాణ్‌ని హోం మంత్రి అనితతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రోడ్ల నిర్మాణం ద్వారా రాయచోటిలో గ్రామీణ రవాణా సౌకర్యాలు, అభివృద్ధికి కొత్త ఊపు తీసుకురానుంది అని మంత్రి తెలిపారు.

## పారా వెటర్నరీ, అనుబంధ కౌన్సిల్ చట్టం 2023ను రద్దు చేయాలి

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: పారా-వెటర్నరీ,అనుబంధ కౌన్సిల్ చట్టం-2023ను పూర్తిగా రద్దు చేయాలని,దాని ఆధారంగా సాగుతున్న కార్యక్రమాలను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఏపీ వెటర్నరీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ చట్టం వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చట్టం-1984కు విరుద్ధంగా ఉందని, అందువల్ల దానిని రద్దు చేయాలని అభిప్రాయపడింది. విజయవాడలో ఏపీవీసీ అధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, అధికారుల సంఘం ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏపీవీసీ చైర్మన్ పీవీ లక్ష్మయ్య, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ జేవీ రమణ, డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.


# డిప్యూటీ సిఎం పవన్‌కు మంత్రుల ధన్యవాదాలు



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: తమ నియోజకవర్గ గ్రామాల్లోని రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలువురు మంత్రులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రోడ్లతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారని, ఆ రోడ్లు ఇప్పుడు బాగుపడతాయని, ప్రజల తరపున తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామని డిప్యూటీ సీఎంకు మంత్రులు చెప్పారు. పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపిన వారిలో పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, నారాయణ, నాదెండ్ల మనోహర్, సవిత, డివిబి స్వామి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, రాంప్రసాద్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ ఉన్నారు. మొదటి విడతగా పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణలకు నిధులు మంజూరు చేస్తూ ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ చేసింది. 157 నియోజకవర్గాల్లో 1299రోడ్ల పటిష్టత చేపట్టనున్న పంచా యతీ రాజ్ శాఖ రూ.2123 కోట్ల మేర సాస్కీ నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులిచ్చింది. 4007 కిలో మీటర్ల మేర రోడ్లను పటిష్టపరిచేలా మొదటి విడతలో కార్యాచరణ, పల్లె పండుగ 2.0 పేరిట చేపట్టే రహదారి నిర్మాణాలకు ఉప ముఖ్యమంత్రి ఇటీవలే శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.

# రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి

## సిఎం చంద్రబాబుకు ఒంటిమిట్ట నేతలు విజ్ఞప్తి



రాజంపేట, డిసెంబరు 11 ప్రభాతవార్త: పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట పై పాలకులు ఎందుకు వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదని, గత 20 ఏళ్లలో ఎంతో వెనుకబడిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ విచారం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్ర సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షా శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల పరిధిలో పార్లమెంట్ నియోజకవర్గం ఉన్నప్పటికీ నియోజకవర్గాల పునర్విభజన జరిగినా రాజంపేటను ఏమాత్రం మార్చలేదని గుర్తు చేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన రాజంపేటను అభివృద్ధి విషయంలో ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. రాజంపేట జిల్లా కేంద్రం కోసం జరుగుతున్న ఆందోళనకు తన వంతు మద్దతును ప్రకటించారు. బిజెపి పెద్దల దృష్టికి కూడా తీసుకుపోయి రాజంపేటకు న్యాయం జరిగేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ విషయంలో శాస్త్రీయమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరోవైపు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గురువారం రాజధానిలో కలిశారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో సిఎంను కలిసి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని వినతిపత్రం అందజేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని కోరారు. లేదంటే ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలను కడపలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఒంటిమిట్ట నుండి కడపకు వెళ్ళేందుకు 20 కిలోమీటర్లు మాత్రమే ఉందని, అదే రాయచోటికి వెళ్లాలంటే 102 కిలోమీటర్ల దూరం ఉందని బస్సు సౌకర్యం కూడా సరిగ్గా లేదని తమకు న్యాయం చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అన్ని విషయాలు విన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికీ ఆమోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డే వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య కో కన్వీనర్ కట్టా సుబ్బరాయుడు పాల్గొన్నారు. రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ2 రోజు జేఏసీ ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలోరాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, జేఏసీ నేతలు లక్ష్మీ నారాయణ, పూల భాస్కర్, ఎల్లటూరి శివరామరాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, డాక్టర్ దగ్గుబాటి నవీన్ కుమార్, ఇడిమడకల కుమార్, రాంనగర్ నరసింహా రేవూరి.కొల్లి రెడ్డయ్య నాయుడు, గుగ్గిళ్ళ చంద్రమోళి, మనుబోలు వెంకటేశ్వర్లు, ముమ్మడి చిన్నయ్య, గునకల చిన్నా, పసుపులేటి సుధా, ఎస్కే కరీం, అంజిబాబు ఆచారి, నన్నూరి నాగరాజు, తాళ్లపాక రాజేష్, తలిశెట్టి రమేష్, ఎన్టీఆర్ కేశవ, పీరు సాహెబ్, మహమ్మద్ అలీ, సూరి, దాసరాజు వాణి, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకోండి

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు వైస్సార్సీ ఎంపిల వినతి

విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని వైకాపా పార్లమెంటరీ పార్టీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసింది. ఆ పార్టీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, పీవీ మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, బాబూరావు, మద్దిల గురుమూర్తి, జి.తనూజారాణి, ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి, మేడా రఘునాథరెడ్డి ఆర్థిక మంత్రిని పార్లమెంటులో కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో ఇప్పటి వరకు కోటి మందికి పైగా సంతకాలు చేశారని, ఆ సంఖ్య ఇంకా పెరుగుతోందని చెప్పారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే వైద్యవిద్య అందరికీ అందుబాటులో ఉండదని, దాని వల్ల పేదలు వైద్యులు అయ్యే అవకాశాన్ని కోల్పోతారని పేర్కొన్నారు. అందువల్ల దేశంలో ఎక్కడా వైద్య కళాశాలలను ప్రైవేటీకరించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తే.. అది రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలను బలహీనపరుస్తుందని, సామాన్యులకు వైద్యం దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర ఆర్థిక మంత్రిగా ఈ అంశంలో జోక్యం చేసుకుని వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని వైసీపీ ఎంపీలు కోరారు.

## ప్రభుత్వం మాటలకు, చేతలకు పొంతన లేదు

- పిసిసి అధ్యక్షురాలు షర్మిల



విజయవాడ, డిసెంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. "చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి దొంగ పనులు" అన్నట్లుగా ప్రభుత్వ తీరు ఉందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం చేస్తోందంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) సుమారు రూ.15,651 కోట్ల మేర విద్యుత్ ఛార్జీలను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రకటన కూడా జారీ చేసిందని షర్మిల గుర్తుచేశారు. ఇంత జరుగుతున్నా, ప్రజలపై భారం పడదని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని పదేపదే చెప్పడం పాత చింతకాయ పచ్చడిలా ఉందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15 వేల కోట్లను ప్రజల నుంచి ట్రూఅప్ బిల్లుల రూపంలో వసూలు చేసి వారి జేబులకు చిల్లులు పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు మరోసారి టైమ్ ఆఫ్ ది డే పేరుతో ఇంకో రూ.15 వేల కోట్లను దోచుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని షర్మిల ఆరోపించారు. నమ్మి ఓటేసినందుకు ఏడాదికోసారి ప్రజలకు ఇలా హైటెన్షన్ షాక్ ఇస్తున్నారని, ఆర్థిక లోటు పేరుతో ప్రజల నడ్డి విరవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రికి కొన్ని డిమాండ్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. "మీకు నిజంగా ఛార్జీలు పెంచకూడదనే చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మీద నిలబడాలనుకుంటే, ఏపీఈఆర్సీ ప్రతిపాదనలపై తక్షణం స్పందించండి. ప్రతిపాదిత రూ.15 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని అధికారికంగా ప్రకటించండి. అలాగే, ఇప్పటివరకు ప్రజలపై మోపిన రూ.15 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలను కూడా వెంటనే రద్దు చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# వివాదాస్పద మైనింగ్ నివేదికపై ఉత్కంఠ

- ఎపి-కర్ణాటక సరిహద్దులోని మైనింగ్ లీజుల సరిహద్దులను పరిశీలించిన సుప్రీం కమిటీ



డి.హిరేహాళ్, డిసెంబరు 11 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు నియమించిన కమిటీ చైర్మన్ రిటైర్డ్ జడ్జి సుదాన్షు దులియా వివాదాస్పద మైనింగ్ లీజుల సరిహద్దులను బుధవారం కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇరు రాష్ట్రాలకు చెందిన ఇనుప గనుల లీజుల పరిధిలోని వివాదాస్పదమైన అంతర్ రాష్ట్ర సరిహద్దులను కమిటీ చైర్మన్ తనిఖీ చేశారు. అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలంలోని గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓఎంసీ 1, ఓఎంసీ 2, ఏఎంసి, మహబలేశ్వరప్పకు చెందిన వైఎం,ఎస్.కె. మోదీకి చెందిన బిఐఓపిఈ ఐదు మైనింగ్ లీజుల్లో సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివాదాస్పద మైనింగ్ లీజుల సరిహద్దుల సర్వే జరిగింది. ఈ సర్వేను సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్, గనులుభూగర్భశాఖ, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా గత నవంబర్ లో నిర్వహించిన మైనింగ్ లీజుల సరిహద్దుల బౌండరీలను ఆయన తనిఖీ చేశారు. మండల పరిధిలోని మలపనగుడి సర్వే నంబర్ వన్ లోని గాలి జనార్దన్ రెడ్డికి చెందిన అత్యంత వివాదాస్పదమైన అంతరగంగమ్మ మైనింగ్ లో 68.5 హెక్టార్లలోని ఆంధ్ర, కర్ణాటక లీజుల సరిహద్దులను సుప్రీంకోర్టు నియమించిన కమిటీ పరిశీలించకపోవడాన్ని కర్ణాటక మైనింగ్ లీజుల యజమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మూడు శాఖల సంయుక్తంగా నిర్వహించిన లైడర్ సర్వేతో 11 లీజు హద్దురాళ్ళను గుర్తించి సర్వే పూర్తిచేసి కమిటీ బృందం సభ్యులకు క్షేత్రస్థాయి సర్వే నివేదికను అందజేశారు. ఆ సర్వే నివేదికల మేరకు సుప్రీంకోర్టు నియమించిన కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులతో కలిసి గనుల సరిహద్దు లీజులను పరిశీలించి వెళ్లారు. ఓబులాపురం సర్వే నంబర్ వన్ లో గాలి జనార్దన్ రెడ్డి కి చెందిన మైనింగ్ లీజులు ఓఎంసీ 1, ఓఎంసీ 2, ఏఎంసీ, హెచ్.సిద్దాపురం సర్వే నంబర్ వన్‌లో వై.మహబలేశ్వరకు చెందిన వైఎం, ఎస్.కె.మోడీ కి చెందిన బిఐఓపి మైనింగ్ లీజుల్లో సరిహద్దు రాళ్లను కమిటీ సభ్యులు పరిశీలించారు. సర్వే బృందం వివాదాస్పదంగా మారిన ఈ ఐదు మైనింగ్ లీజుల్లోని 119.25 హెక్టార్లలో మొత్తం 41 సరిహద్దు బౌండరీలను గుర్తించి నివేదికలను తయారు చేశారు. పరిశీలించి గుర్తించేందుకు మూడు శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సరిహద్దుల ఏర్పాటుకు సర్వే బృందం సభ్యులు ఏడు బృందాలుగా విడిపోయి ఆయా మైనింగ్ లైజుల పరిధిలో సరిహద్దుల బౌండరీలను గుర్తించారు. మూడు శాఖలు సంయుక్తంగా డ్రోన్, లైడర్ సాంకేతిక పరికరాలతో ఈ వివాదాస్పద మైనింగ్ లీజు సర్వే పూర్తి చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటుచేసి వివాదానికి తెరదించాలన్న సంకల్పంతో సర్వే బృందం సర్వేను వేగవంతంగా పూర్తి చేశారు. నివేదికల తీర్పుపై ఇరు రాష్ట్రాల ప్రజల ఆసక్తి సుప్రీం కోర్టు కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులతో కలసి వివాదాస్పదమైన మైనింగ్ లీజులకు సంబంధించిన సర్వే నివేదికలను సుప్రీంకోర్టుకు ఈనెల 19న సమర్పించనున్నదున ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నివేదికలతో ఇనుప గనుల్లో ఆయా మైనింగ్ లీజుల యజమానులకు లీజుల మేరకు యథాతంగా కార్యక్రమాలు కొనసాగించేందుకు సుప్రీంకోర్టు ద్వారా అనుమతులు లభించేనా అని ఈ ప్రాంత ప్రజలు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. తిరిగి ఇనుపగనుల్లో తవ్వకాల కార్యకలాపాలు కొనసాగితే అటు కర్ణాటక, ఇటు ఆంధ్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయా అని అనేకమంది నిరుద్యోగులు, కార్మికులు నివేదికలు, సుప్రీంకోర్టు తీర్పుపై ఆశలు పెంచుకున్నారు. వివాదాస్పద మైనింగ్ లీజుల వ్యవహారంలో ఏం జరగనుందని ఆసక్తితో ఉన్నారు.



## సిఎంకి ప్రత్యేక ప్రతిభావంతుల కృతజ్ఞతలు

చంద్రగిరి, డిసెంబరు 11 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రతిభావంతులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పలువురు ప్రతిభావంతులు బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు ప్రజా ప్రతినిధిగా, ప్రతిపక్ష నాయకుడుగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా దూరదృష్టితో చంద్రబాబు తీసుకున్న అనేక నిర్ణయాలతో నేడు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాల నడుమ ఆస్వాదిస్తున్నారని పేర్కొన్నారు. 75 వయస్సులో ఆయన చేస్తున్న అవిరళ కృషి నేటితరానికి స్ఫూర్తిదా యకంగా, భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగానూ నిలుస్తున్నదన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగ్రామీగా తీర్చిదిద్దడంలో కృత నిశ్చయంతో ముందుకు వడివడిగా సాగుతున్నారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన జనసేనాని డిప్యూటీ సిఎం కొణెదెల పవన్ కళ్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించి రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న అనేక సంస్థాగత నిర్ణయాలు ప్రజారంజకంగా నిలుస్తున్నాయి. అదేవిధంగా తనయుడుగా కాకుండా మేధోసంపత్తి కలిగిన యువకుడుగా నారా లోకేష్‌కు పాలనలో ప్రాధాన్యత కల్పించి ఆ మేరకు ఫలితాలను సాధిస్తున్న వైనం ఔరా అనిపిస్తున్నాయని వివరిస్తూ పలువురు ప్రతిభావంతులు ఈ మేరకు బహిరంగ లేఖ రాసి, మీడియాకు విడుదల చేశారు.

# కళ్యాణదుర్గం మున్సిపాలిటీ టిడిపి కైవసం

● చైర్‌పర్సన్‌గా తలారి గౌతమి ఎన్నిక ● టిడిపి, వైసిపి కౌన్సిలర్ల ఓట్లు సమానం కాగా ఎక్స్ అఫీషియో ఓట్లతో విజయం



కళ్యాణదుర్గం, డిసెంబరు 11 ప్రభాతవార్త: కళ్యాణదుర్గం పురపాలక సంఘం నూతన చైర్మన్ ఎన్నిక ఉత్కంఠ మధ్య తెలుగుదేశం పార్టీ చైర్మన్ పదవిని సొంతం చేసుకుంది. తెలుగుదేశం పార్టీకి 11 మంది కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 మంది కౌన్సిలర్లు ఉండగా తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఎమ్మెల్యే ఎంపీల ఎక్స్ అఫీషియో ఓట్లు ఉండటంతో ఓట్ల బలం సమానంగా ఉంది. ఈ ఉత్కంఠ నేపథ్యంలో ఇద్దరు వైసిపి కౌన్సిలర్లు గైర్హాజరు కావడంతో తెలుగుదేశం పార్టీకి విజయం కలిసొచ్చింది. తెలుగుదేశం పార్టీ తరఫున 15వ వార్డు సభ్యురాలు తలారి గౌతమి, వైసీపీ తరఫున వాల్మీకి లక్ష్మన్న పోటీపడ్డారు. రెండువైపులా 11మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ టిడిపికి ఉన్న రెండు ఎక్స్ అఫీషియో ఓట్లతో టిడిపి అభ్యర్థి తలారి గౌతమి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డిఓ వసంత బాబు ప్రకటించి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఉత్కంఠ సాగిన చైర్మన్ ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధిని ఆకాంక్షించే కౌన్సిలర్లు తమ పార్టీకి మద్దతు తెలిపారని, కళ్యాణదుర్గం పట్టణాన్ని నూతన పాలకవర్గంతో కలసి ప్రజల ఆశీర్వాదంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి అజెండాతో కళ్యాణదుర్గం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వంలో కళ్యాణదుర్గం ప్రాంతం సమగ్ర అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీకి కంచుకోట ఆయన కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్గా గౌతమి సోమశేఖర్ పాలనలో ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. అనంతరం కార్యకర్తల నినాదాలతో ప్రత్యేక ప్రచార రథంపై పట్టణ పురవీధులలో ప్రదర్శన నిర్వహించి తమ వెంట నడిచిన ప్రజలకు కార్యకర్తలకు అభివాదం చేశారు. మార్గమధ్యంలో టిడిపి వ్యవస్థాపక అధినేత ఎన్టీ రామారావు కు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కు, జాతిపిత మహాత్మా గాంధీ, రామాయణ రచయిత వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా వేదికకు చేరుకోగా అక్కడ ఉత్కంఠాపూర్‌లో విజయం సాధించిన ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నూతన పురపాలక సంఘం చైర్మన్ తలారి గౌతమి లను కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## విద్యార్థినులు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు చేరాలి

కుప్పం, డిసెంబరు 11 ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ సూచించారు. గురువారం ఆయన విజలాపురంలోని పరమ సము ద్రం రెసిడెన్షియల్ పాఠశాల, డా॥ బిఆర్ అంబేద్కర్ గురుకులాలను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ వసతులు, విద్యార్థులకు ఉన్న వసతులు, పాఠశాల వసతులను పరిశీలించారు. గురుకులంలో నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశిం చారు. విద్యార్థినులు కష్టపడడంతో పాటు నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు.




# మినీ అంగన్వాడిలను ఆప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

## - ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్11, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మినీ అంగన్వాడి కార్యకర్తలకు పెద్ద సంతోషం లభించింది. జిల్లాలో పనిచేస్తున్న 528 మొత్తం మంది మినీ అంగన్వాడి కార్యకర్తలను మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గురువారం కలక్టరేట్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అప్డేడేషన్ ఉత్తర్వులను కార్యకర్తలకు కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అంగన్వాడి సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు, ప్రభుత్వం ఇటీవల కొత్త 5జి మొబైల్ ఫోన్లను



అంగన్వాడి కార్యకర్తలకు అందించింది. ఈ ఫోన్లను కూడా అదే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అంగన్వాడి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి సి.హెచ్ ఝాన్సీ బాయి హాజరై, అప్డేడేషన్తో పాటు సాంకేతిక సదుపాయాల పంపిణీ వల్ల ఫీల్డ్ స్థాయిలో సేవల సామర్థ్యం మరింత పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తీసుకున్న ఈ నిర్ణయం కార్యకర్తల్లో ఆనందాన్ని నింపిందన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

**రంపచోడవరం డిసెంబర్ 11 ప్రభాతవార్త**



రంపచోడవరం మండలం పెదగెద్దాడ గిరిజన సంక్షేమ బాలురు అశ్రమ పాఠశాలను రాష్ట్ర ఎస్టీ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటశాల, మరుగుదొడ్లను చూసి పరిశుభ్రతపై తగు జాగ్రత్తలను పాటించాలని సూచనలు చేశారు. తరగతుల గదులు, వసతిగృహంలో పరిశుభ్రత పనులు. ఎప్పటికప్పుడు చేయాలని తెలిపారు. విద్యార్థులకు పెట్టె మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని మెనూ ప్రకారం ఆహారం పెట్టాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల వసతి గృహాలు సందర్శించి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించడం కోసం సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, వార్డెన్లు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థుల్లో అవగాహన

**పాడేరు,డిసెంబర్11, ప్రభాతవార్త**




పాడేరు ఐసీడీఎస్ ఆధ్వర్యం లో ఏంపీడిఓ కార్యాలయంలో 100 రోజుల బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అలాగే పాడేరు ఎపిఆర్ జెసి పాఠశాలల్లో విద్యార్థుల్లో బాల్యవివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏంపీడిఓ తేజ రతన్,సిడిపీఓ శారద దేవి, డిప్యూటీ ఎంపీడీఓ రామ కృష్ణ, అల్లూరి జిల్లా కో అర్ది నేటర్ నాగమణి,మండలంలో ఉన్న అంగన్ వాడీలు, పంచాయితీ కార్యదర్శులు,మహిళా పోలీసులు,వెల్ఫర్ అసిస్టెంట్స్ పాల్గొని సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



జడ్డంగిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై ఏ. పి. ఎస్. పి. పోలీసులు గురువారం వాహన తనిఖీలను నిర్వహించారు. ఏ. పి. ఎస్. పి. రిజర్వ్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ ప్రతీ వాహనాన్ని పరిశీలించారు. వాహనదారుని వివరాలను నమోదు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ. కె. వై. సి పూర్తి చేయండి.. డిప్యూటీ ఎంపిడిఓ పైడిరాజు

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**




శరభవరం సచివాలయం పరిధిలో ఇ. కె. వై. సి అప్డేట్ పూర్తి చేయాలని గ్రామ సచివాలయ, వార్డు సచివాలయ డిప్యూటీ ఎం.పి.డి.ఓ పైడిరాజు సూచించారు. గురువారం సచివాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాట్సాప్ మనమిత్ర పై ప్రజలకు మరింత అవగాహన కల్పించి ఇంటి వద్ద నుండే ప్రభుత్వ సేవలను పొందేలా చూడాలన్నారు. సచివాలయం సేవలను ప్రజలకు అందించడానికి సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి శివ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బేబీ,డిజిటల్ అసిస్టెంట్ విజయలక్ష్మి, మహిళా పోలీస్ బేబీ,వ్యవసాయ సహాయకులు సంధ్య,పశు వైద్య సహాయకులు కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.

## జి.మాడుగుల పోలీస్స్టేషన్ను తనిఖీ చేసిన పాడేరు డిఎస్పీ


**పాడేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



పాడేరు సబ్డివిజనల్ పోలీసు అధికారి (డీఎస్పీ) షహబాజ్ అహ్మద్ జి.మాడుగుల పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాలను వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా డిఎస్పి స్టేషన్లోని వివిధ విభాగాలను సందర్శించి, సిబ్బంది పనితీరుపై స్టేషన్ పరిధిలో కేసుల పురోగతిపై క్షుణ్ణంగా అయన పరిశీలించారు. స్టేషన్లో నమోదు చేయబడిన అన్ని రకాల కేసులు దర్యాప్తు,పురోగతి పై సిబ్బంది తో మాట్లాడుతూ ఆరా తీసారు. పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని డీఎస్పీ ఆదేశించారు. స్టేషన్లో రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్ ఇన్చార్జి మరియు సిబ్బందితో విస్తృతంగా చర్చించి, ప్రజలకు వెంటనే న్యాయం అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎస్పీ షహబాజ్ అహ్మద్ సూచించారు. పోలీస్ పనితీరును మరింత మెరుగుపర్చడానికి అవసరమైన మార్గదర్శకాలను అయన జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో జి. మాడుగుల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు, ఎస్సై ఎస్.షణ్ముఖరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కైలాసభూమిలో పరిశుభ్రతతో అభివృద్ధి పనులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి కన్నయ్యమ్మపేట సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న కైలాస భూమి ( హిందూ స్మశాన వాటిక )లో గురువారం రాజవొమ్మంగి పంచాయితీ సర్పంచ్ గొల్లపూడి రమణి వారి ఆధ్వర్యంలో ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. చెత్తను తొలగించారు. విశాలంగా తయారు చేస్తున్నారు. గ్రామంలో వ్యాపారులు ఈప్రాంతంలో చెత్త, వ్యర్థ పదార్థాలను వేయవద్దని సర్పంచ్ రమణి తెలియజేస్తున్నారు. కైలాస భూమి వద్ద షెడ్ ఏర్పాటుకు దాతలు సహకారం అందించాలన్నారు. ఈ ప్రాంతంలో చేతి పంపు కూడా ఏర్పాటు, మొక్కలు పెంచనున్నామని సర్పంచ్ అన్నారు. మనిషి చివరి మజిలీకి స్థలం శుభ్రంగా ఉంచడం అందరి భాద్యత అని పెద్దిరాజు అన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకీరణ ర్యాలీకి తరలిరండి

### - ఎంపీపీ బడుగు రమేష్ బాబు పిలుపు

**కొయ్యూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా పాడేరు జిల్లా కేంద్రంలో ఈ నెల 15 న నిర్వహించనున్న భారీ ఎత్తున చేపట్టే ర్యాలీ లో పాల్గొనేందుకు వైసిపి మండల పార్టీ వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల నాయకులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులు అనుభంధ సంస్థలకు నియమింపబడిన కార్యకర్తలు ఈ కార్యక్రమం నకు హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు తెలిపారు. ఈ ప్రకటనలో తెలిపారు . ప్రభుత్వ ఆస్పత్రుల్లో చూది దూది లేకుండా చేయడమే కాక రోడ్లపై 104,108 అంబులెన్సు కనిపించకుండా కూటమి ప్రభుత్వ చేసిందని బకాయిలతో ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఆరోగ్య రంగం నాశనం చేశారని అన్నారు. కూటమి వైఫల్యానికి ఇంతకన్న వేరే సాక్ష్యం అవసరం లేదన్నారు. కోటి సంతకాల సేకరణ పూర్తి కావటంతో ఈ నెల 15 న వైసిపి పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన పాడేరు లో జరిపే ఈ భారీ ర్యాలీలో మండలం నుంచి వైసిపి శ్రేణులు, పార్టీ అన్నీ అనుభంద సంస్థల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ఎత్తున తరలి వచ్చి ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీపీ రమేష్ బాబు ఈ ప్రకటనలో కోరారు.

## పాడేరు ఐటిడిఎ క్యాంటీన్ నిర్వాహణకు స్వయం సహాయక సంఘం నుండి ధరఖాస్తులు ఆహ్వానం: పీఓ తిరుమణి శ్రీ పూజ

**పాడేరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఎ వారి కార్యాలయం పరిధిలో ఉన్న యస్.ఆర్.శం కరణ్ క్యాంటిన్ నిర్వహణ కొరకు స్వయం సహాయక సంఘం నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ఒక ప్రకటనలో తెలిపారు. నియమ నిబంధనలు 2 సంవత్సరాల కాలపరిమితికి నిర్వహణ కొరకు పాడేరు మండలంలో గల గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు దరఖాస్తు చేసుకోవచ్చు. మహిళా స్వయం సహాయక సంఘం ఏర్పడి 5 సంవత్సరలు అయి ఉండాలి.నిర్వహణ కొరకు స్థానిక గిరిజన యువతి యువకులతో మాత్రమే నిర్వహణ చేయాలి.నిర్వహణ కాలంలో క్యాంటిన్ నందు ఆహర పదార్థాలు అన్ని రుచికరంగా అలాగే ప్రాజెక్ట్ అధికారి వారి నిర్ణయించిన ధరకు మాత్రమే అమ్మకాలు చేయాలి. క్యాంటిన్ పరిసరాలు అంతా పరిశుభ్రతతో ఉంచాలి. ధరఖాస్తు స్వీకరణ ఈనెల 15వ తేదీ నుండి 29 వ తేదీ వరకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటిడిఎ పాడేరు వారి కార్యాలయంలో ధరఖాస్తు సమర్పించాలి.ఎంపిక కొరకు ఈ 30వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు లాటరి పద్దతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందనీ పీ ఓ తెలిపారు. ఒక స్వయం సహాయక సంఘం ఒక ధరఖాస్తు మాత్రమే పెట్టవలెను. ఈ అవకాశమును పాడేరు మండలంలో గల గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు వినియోగించుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ సూచించారు.

## మండల విద్యా వ్యవస్థను గాడిలో పెట్టండి

**గూడెం కొత్త వీధి డిసెంబర్ 11, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలోని విద్యా వ్యవస్థను సక్రమ మార్గంలో పెట్టాలని గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి అన్నారు. గురువారం గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి కొత్తగా నియమితులైన మండల విద్యాశాఖ అధికారి దేశగిరి గోవింద పడాలని ఆమె కలిసి మాట్లాడారు మండలంలోని చాలా ప్రాంతాలలో స్కూళ్లకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉండడం లేదని ఇటీవల జాయిన్ అయిన కొంతమంది ఉపాధ్యాయులు సక్రమంగా స్కూళ్లకు వెళ్లడం లేదని సమాచారం ఉందని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని విద్యా వ్యవస్థ సక్రమంగా అమలు జరిగితేనే ప్రాంతాలన్నీ అభివృద్ధి పదంలో ప్రయాణిస్తాయని ఆమె అన్నారు. గూడెం కొత్త వీధి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన గోవింద పడాల్ మండలంలోని తన పనితీరును మెరుగుపరిచే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని విద్యాశాఖ అధికారులు సక్రమంగా పనిచేస్తే మండలంలో విద్య అందరికీ అందుతుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గోవిందా పడాలను ఆమె స్వాగతించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**హుకుంపేట, డిసెంబర్ 11,ప్రభాతవార్త**



మండల కేంద్రనికి సమీపాన గురువారం ఉదయం అరకు పాడేరు ప్రధాన జాతీయ రహదారి రాళ్లగడ్డ వంతెన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు ప్రకారం వైజాగ్ గీతం కాలేజీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులుపాడేరు నుండి అరకు వెళుతుండగా హుకుంపేట రాళ్లగడ్డ వంతెన వద్ద పొగ మంచు ఎక్కువ ఉండడంతో రహదారి సమంగా కనిపించక కారు అదుపుతప్పి వంతెన ముందుభాగనికి ఢీకొంది.ఈసంఘటనలొ గీతం కాలేజీలో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న గుడివాడ రుద్ర సాయి(19) సంఘటన స్థలంలో మృతిచెందగా అదే కళాశాల బీటెక్ చదువుతున్ననారికంట్ల శ్రియన్ నిహర్, శ్రీవత్సవ అనే ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలంలో ఉన్న కొందరు యువకులు 108కి సమాచారం అందించారు. సంఘటన వార్త తెలుసుకున్న హుకుంపేట పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రాణాలు పోతున్నా హైవే అధికారులు పట్టించుకోరా?

### - వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

**పాడేరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త**



అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో హైవే పై అధిక సంఖ్యలో ప్రాణాలు పోతున్నా సరే కనీసం పట్టించుకోవడంలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రాళ్లగెడ్డ వద్ద బ్రిడ్జిని ఢీ కొట్టిన ప్రమాదంలో గీతం కాలేజీకి చెందిన విద్యార్థుల్లో ఒకరు అక్కడకక్కడే మృతి చెందారు. ఇంకొకరు మార్గ మధ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఎంతో భవిష్యత్తును చూడాల్సిన గీతం విద్యార్థులు ఇలా యాక్సిడెంట్లో ప్రాణాల కోల్పోయిన నేపథ్యంలో భాగ్యలక్ష్మి గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంతానికి పర్యాటకల తాకిడి విపరీతంగా పెరుగుతుందని ఈ నేపథ్యంలో హైవే అథారిటీ అధికారులు తీసుకోవాల్సిన కనీస జాగ్రతలు కూడా తీసుకోకపోవడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆక్సిడెంట్ జోన్లకు సంబంధించిన బోర్డులు క్రాసింగ్ ఏరియాస్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు గానీ అధికారులు తీసుకోలేదని అందువల్లనే ఈ ప్రాంతాల పట్ల అవగాహన లేని వారు వచ్చి ఇక్కడ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గతంలో చింతల వీధిలో బీభత్సకరమైనటువంటి పరిస్థితుల్లో జరిగిన ప్రమాదంపై భారీ స్థాయిలో నిరసన వ్యక్తమైనా ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. అరకు నుంచి చింతపల్లి వరకు హైవేలో ఎక్కడా కూడా ఒక అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయలేదని ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతున్న జాగ్రత్తలు తీసుకునే విషయంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాలపై పరిచయం లేని వ్యక్తులు ఎక్కడెక్కడ నుంచి ఇక్కడికి వస్తున్నారని వారికి కనీసం అవగాహన కోసమైనా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని ఆమె అన్నారు.

## పాడేరులో మెగా క్రికెట్ టోర్నమెంట్: చైర్మన్ కొట్టగుల్లి

**పాడేరు,డిసెంబర్11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏంసిసి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్, సంక్రాంతి 2026 సంధర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ను ఏంసిసి క్రికెట్ క్లబ్ చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు క్లబ్ మెంబర్స్ ఆధ్వర్యలో నిర్వహిస్తూ విన్నర్స్ ప్రైస్ మనీ 1,00,000/-, రన్నర్స్ ప్రైస్ మనీ 50,000/ రూపాయలుగా నిర్ణయించారు. ఈ టోర్నమెంట్కు ఎంట్రీ ఫీజు 3500 రూపాయలుగా తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో ఆసక్తి గల క్రీడాకారులు తమ యొక్క క్రికెట్ టీం పేర్లను 11/12/2025 నుండి18/12/2025 లోగా నమోదు చేసుకోవాల్సిందిగా కమిటీ వాళ్ళు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో నూతనంగా వైట్ లెదర్ బాల్తో నిర్వహిస్తున్నాము అని కమిటీ వారు తెలియజేస్తూ క్రీడాకారులందరూ క్రమశిక్షణగా చక్కటి యూనిఫామ్తో రావాలని తెలియజేసారు. మీరు సంప్రదించవలసినటువంటి ఫోన్ నెంబర్లు 9491913191, 8688154921, 9441944342, 9392681445, 9347797008 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజేషన్ కమిటీ కే నాగేంద్రబాబు, నానాజీ, కొండాజి, వి నాని, బాకూరు మహేష్, కే మహేష్ బాబు, ఎంపీటీసీ నీల కంఠం, స్పైసి శ్రీను, అమరావతి రామారావు, కూడి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బివికె ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘోష్ పథ సంచలన్

**అరకులోయ, డిసెంబర్ 11, ప్రభాతవార్త**




అరకులోయ బి వి కె ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో ఘోష్ వాయిద్యాలతో పథ సంచలన్ జరిగింది. విద్యా భారతి స్వర్ణ జయంతిని ని పురస్కరించుకొని, వచ్చే ఏడాది ఢిల్లీలో 600 మందితో అతిపెద్ద అఖిల భారతీయ ఘోష్ శిబిరం జరగనుంది. ఈ సందర్బంగా అరకులోయ భారతీయ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘోష్ పథ సంచలన్ నిర్వహించారు. స్థానిక స్థానిక బి వి కె పాఠశాల నుండి ప్రధాన రహదారి మీదుగా ఘోష్ పథ సంచలన్ జరిగింది. ఈ కార్యక్రమం లో అరకు లోయ బి వి కె నుండి 50 మంది విద్యార్థులు, పాడేరు విజ్ఞానభారత పాఠశాల నుండి 60 మంది విద్యార్థులు, చింతపల్లి విజ్ఞాన భారత పాఠశాల నుండి 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా కార్యక్రమం లో పాల్గొన్న, భారతీయ విద్యా కేంద్రం డైరెక్టర్ పి వెంకటపతి రాజు, కార్య నిర్వహణ అధికారి ఏవీఎస్ ఆచార్యులు మాట్లాడుతూ బి వి కె స్వర్ణోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఘోష్ పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాగా బి వి కె 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఢిల్లీ లో వచ్చే ఏడాది నవంబర్ 12, 13, 14 తేదీల్లో అతి పెద్ద అఖిల భారతీయ ఘోష్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఘోష్ శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు పాఠ్యాంశాలు ముందుగానే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానాచార్యులు కే వెంకటరావు, మాజీ కరస్పాండెంట్ సిహెచ్ గోపీనాథ్ , పాడేరు ప్రధానాచార్యులు ఏ వై ఆచారి, అరకులోయ, పాడేరు చింతపల్లి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## 31మంది మినీ అంగన్వాడీలకు మెయిన్ అంగన్వాడీలుగా పదోన్నతుల

**ముంచంగిపుట్టు డిసెంబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో 31 మంది మినీ అంగన్వాడీలకు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా మండలం లో గల 237 మంది అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ఫోన్లను పంపిణీ చేశారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని యు. విమలకుమారి ఆధ్వర్యంలో గురువారం 31 మంది మినీ అంగన్వాడీలకు ప్రమోషన్ పత్రాలను అందజేశారు. అనంతరం మండల ఎంపీడీవో ధర్మారావు, ఎం ఈ ఓ కృష్ణమూర్తి ఇలా చేతులమీదుగా స్మార్ట్ ఫోన్ లను 237 మంది అంగన్వాడి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ యూ విమల కుమారి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు అందరూ విధుల పట్ల శ్రద్ధ చూపుతూ మొబైల్ యాప్ వర్కులు చేయాలని సూచించారు. ప్రమోషన్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి తమ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో, ఎంఈఓలు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తల విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రభుత్వం తమపై పెట్టిన బాధ్యతలను స్వీకరించి సకాలంలో మొబైల్ యాప్ వర్కులు పూర్తి చేయాలని సూచించారు. సమ్మెలో భాగంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కొన్ని సమస్యలు నెరవేరినప్పటికీ మరికొన్ని సమస్యలను పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి సమాన పనికి సమాన వేతనాలు పెంచాలని, స్కీమ్ వర్కర్ల నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా కన్వర్ట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఎస్ కొండమ్మ, ఎస్ రాజేశ్వరి, సిహెచ్ వరహాలమ్మ, స్వర్ణ, ఏపీఎం సిహెచ్ కళావతి, మండల వైస్ ఎంపీపీ1 సత్యనారాయణ, లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్, సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు, గిరిజ సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, అంగన్వాడి టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 3 నెలలుగా వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులు

**ముంచంగి పుట్టు డిసెంబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో పారిశుధ్య కార్మికులకు గడిచిన మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కించాయి పుట్టు పంచాయితీ మండల కేంద్రం పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న అల్లంగి. లైకోన్, అల్లంగి. ఇడ్డిక, కిల్లో నింది, గొల్లూరి.సుభాష్, కిముడు జగన్నాథంలు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులగా పనిచేస్తున్నమని సకాలంలో జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబ పోషణకు కష్టతరం అవుతుందని అంతేకాకుండా ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయల వేతనం కుటుంబ పోషణకు సరిపోవటం లేదని, ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయే అని కానీ తమ వేతనాలు మాత్రం పెరగలేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గడచిన మూడు నెలలుగా తమకు వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబంతో సహా అంతా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పనికి తగ్గ వేతనాలు అందించి తమను తమ కుటుంబాన్ని ఆదుకోవాలని, బకాయి పడ్డ వేతనాలతో పాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకొని తమను ఆర్థికంగా ఆదుకోవాలని పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం: సర్పంచ్ పాంగి

**ముంచంగిపుట్టు డిసెంబర్ 11 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీ కొడపుట్ బిటి రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి గురువారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గత పాలనలో అభివృద్ధి శూన్యమని ప్రతి గ్రామానికి తారు రోడ్డు వేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని పంచాయతీలో అన్ని గ్రామాల్లో పక్క బీటీ రోడ్లు వేసి తీరుతామని సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి అన్నారు. కూటమి ప్రభుత్వంలోనే ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని గత పాలనలో అభివృద్ధి శూన్యమని ప్రతి గ్రామానికి తారురోడ్డు వేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని, పంచాయతీలో అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు, తారు రోడ్లు సదుపాయం కల్పిస్తామని పెదపాడు నుండి కోడపుట్ కు వేస్తున్న తారు రోడ్డును ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడంలో కూటమి ప్రభుత్వం శక్తి వంచన లేకున్నా కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమానికి పీస కమిటీ ఉపాధ్యక్షులు మురళి, ఉపసర్పంచ్ మధు, నాయకులు గోపాలం చిరంజీవి కోడా దున్న తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా డిఇఓగా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

**పాడేరు,డిసెంబర్11, ప్రభాతవార్త:**



అల్లూరిసితారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారిగా కే.రామకృష్ణారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయనరం జిల్లా డైట్ నుంచి అల్లూరి జిల్లా డీఈఓగా బదిలీపై వచ్చారు. అల్లూరి జిల్లా డీఈఓగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన పీ.బ్రహ్మాజీరావును పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ పై వెళ్ళారు.